

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam


20-8-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 202 పేజీలు: 10+4 వెల: 6.50



ఎన్‌సీసీ క్యాంప్ పేరిట 13 మంది బాలికలపై లైంగిక దాడి 3

కర్ణాటక ముఖ్యమంత్రికి హైకోర్టులో ఊరట 5


## మంకీపాక్స్‌పై దేశమంతా హై అలర్ట్



ఎయిర్‌పోర్టులు, ఓడరేవులు, సరిహద్దుల్లో మరింత నిఘా

ప్రత్యేక వార్డులు ఏర్పాటు: మంత్రి దామోదర

**న్యూఢిల్లీ, హైదరాబాద్, ఆగస్టు 19:** ప్రపంచ వ్యాప్తంగా ప్రమాదకరంగా మారుతున్న ఎంపాక్స్ వైరస్‌పై కేంద్రం అప్రమత్తం అయింది. ఎయిర్ పోర్టులు, ఓడరేవులు, సరిహద్దుల్లో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. బంగ్లాదేశ్, పాకిస్తాన్ సరిహద్దులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఎంపాక్స్ లక్షణాలతో ఉన్నవారిని వెంటనే గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. ప్రభుత్వరంగంలోని ఆసుపత్రులన్నింటిలోనూ ఎంపాక్స్ చికిత్సకు అనువైన వసతులు ఏర్పాటు చేయాలని, క్వారంటైన్ కేంద్రాలకుగాను ఢిల్లీలోని ఆసుపత్రులను మరింతగా అలర్ట్‌చేసింది. రామ్‌మనోహర్‌లోహియా, సఫ్దర్‌జంగ్, లేడి హార్డింగే ఆసుపత్రులను నోడల్ కేంద్రాలుగా ప్రకటించింది. అన్ని రాష్ట్రాలు కూడా ఎంపాక్స్ కేసుల చికిత్సకు అనువైనవిగా మార్చుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రధాని ప్రత్యేక కార్యదర్శి పికె మిశ్రా దేశంలోని రాష్ట్రాల సన్నద్ధతపై సమీక్షను కూడా నిర్వహించారు. ఇప్పటివరకూ దేశంలో ఎక్కడా ఎంపాక్స్ కేసులు నమోదుకాలేదని, వ్యాప్తికూడా

>>2



న్యూఢిల్లీలో సోమవారం ప్రధాని మోడీకి రాఖీ కడుతున్న విద్యార్థులు

హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌కు రాఖీ కడుతున్న మంత్రి సీతక్క



సోమవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ గురుకుల పాఠశాలల ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్న డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి పొన్నం ప్రభాకర్

## రూ. 5వేల కోట్లతో 120 గురుకులాలు

పాఠశాలల స్థల సేకరణ, డిజైన్‌లు త్వరగా పూర్తి

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ స్కూల్ భవనాల నిర్మాణాల కోసం ఆయా నియోజకవర్గాల్లో కావలసిన స్థలాన్ని సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. గురుకులాల నిర్మాణాలకోసం సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని స్థలాలనుసేకరించి, డిజైన్స వేయించాలని ఆదేశించారు. ఈ వార్షిక సంవత్సరం రూ.5వేలకోట్లతో 30 కాంప్లెక్స్‌లో 120 గురుకుల పాఠశాల భవనాలనిర్మాణం చేపట్టడానికి కావలసిన అన్ని చర్యలను

>>2

## క్రీడా కేంద్రంగా తెలంగాణ

వచ్చే ఒలింపిక్స్‌లో పతకాలే లక్ష్యం

యంగ్ ఇండియా బ్రాండ్‌గా రాష్ట్రం

స్పోర్ట్స్ వర్సిటీ పరిధిలోకి అన్ని క్రీడా విభాగాలు, శిక్షణ సంస్థలు

అధికారులతో చర్చలు జరిపిన సిఎం రేవంత్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు19:** దేశ క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ యూనివర్సిటీపై ఆయన వారితో చర్చించారు. ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏ విధంగా ఉండాలనే దానిపై పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో ప్రతి క్రీడకు శిక్షణ సంస్థలను ఒకే గొడుగు కిందకు తేవడమే స్పోర్ట్స్ యూనివర్సిటీ లక్ష్యమన్నారు. మన దేశంతో పాటు తెలంగాణలోని భౌగోళిక పరిస్థితులు,మన శరీర నిర్మాణ తీరకు అనువైన క్రీడలు ఏవో గుర్తించి వారిని ఆయా క్రీడల్లో ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దశాబ్దాల క్రితమే ఆఫ్రో-ఏషియన్ గేమ్స్‌కు అతిథ్యమిచ్చిన హైదరాబాద్‌ను భవిష్యత్తులో ఒలింపిక్స్‌కు వేదికగా మార్చాలని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించడమే కాకుండా ప్రతి క్రీడలో మన క్రీడాకారులు పతకాలు దక్కేలా వారిని తీర్చిదిద్దాలని,అందులో మన స్పోర్ట్స్ యూనివర్సిటీ క్రీడాకారులు కచ్చితంగా ఉండాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం వారికి నిపుణులైన శిక్షకులతో శిక్షణ

>>2



సోమవారం అసెంబ్లీలో రాజ్యసభ ఎంపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న అభిషేక్ సింఘ్వీ. చిత్రంలో సీఎం రేవంత్, డి.సిఎం భట్టి, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్

## సింఘ్వీ నామినేషన్

హాజరైన సిఎం రేవంత్, పలువురు మంత్రులు

రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం

అవసరమైతే సెప్టెంబరు 3న పోలింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు19:** తెలంగాణ రాజ్యసభ అభ్యర్థిగా కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ అసెంబ్లీలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. అలాగే మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపీలు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ హాజరయ్యారు. అభిషేక్ సింఘ్వీది స్వాతంత్ర సమరయోధుల

>>2

## దేశానికి ఆదర్శంగా కొత్త రెవెన్యూ చట్టం

ధరణి సమస్యలకు త్వరలో చరమగీతం: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ధరణి పోర్టల్‌తో తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్న కష్టాలు, బాధలకు త్వరలోనే చరమగీతం పాడబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రైతులకు ఏ భూమి చిక్కులు లేకుండా చేసే ఆదర్శవంతమైన నూతన రెవెన్యూ చట్టం 2024ను తీసుకువస్తున్నామని ప్రకటించారు. నూతన రెవెన్యూ చట్టం ముసాయిదాపై సోమవారం టూరిజం ప్లాజాలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన చర్చా వేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలు సరిగా పనిచేయకపోతే వాటి ఫలితాలు ఎలా ఉంటాయో గత ప్రభుత్వం తీసుకువచ్చిన 2020 రెవెన్యూ చట్టమే ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. గతంలో మాదిరిగా జరగకుండా ఉండటానికి ఒక రోజు ఆలస్యం అయినా కూడా ఉన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు భవిష్యత్తు తరాలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేలా చట్టాన్ని రూపొందిస్తున్నామని చెప్పారు.సామాన్యుని నుంచి మేధావి వరకు అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకోవడానికి ముసాయిదా చట్టాన్ని పబ్లిక్ డొమైన్‌లో

>>2

## గొంతు పిసికి.. గాయపరచి

కోల్‌కతా డాక్టర్ అతిదారుణంగా హత్య

పోస్టుమార్టం రిపోర్టులో నివ్వెరపోయే నిజాలు



కోల్‌కతాలో సోమవారం నిందితుల ఇళ్లలో సోదాలు చేస్తున్న సిబిఐ

**కోల్‌కత్తా, ఆగస్టు 19:** నగరంలోని ఆర్జీకర్ వైద్యవిద్యకళాశాల ఆసుపత్రిలో హత్యాచారానికి గురియన ట్రైనీ డాక్టర్ పోస్టుమార్టం నివేదిక వివరాలు వెల్లడి అయ్యాయి. 31 ఏళ్ల యువతిని ఊపిరాడకుండా, పీకనొక్కడం వంటివి చేయడంవల్లనే చనిపోయినట్లు తేల్చారు. 150 మిల్లీగ్రాముల సెమెన్ ఆమెశరీరంలో ఉందన్న వాదనలను నివేదికలో పోస్టుమార్టంచేసిన వైద్యులు కొట్టివేసారు. అంతేకాకుండా ట్రైనీడాక్టర్ తల్లితండ్రులు కూడాకోల్‌కత్తాహైకోర్టులో ఇదే అంశంపై పిటిషన్ వేసారు. అయితే ఆమె శరీరంలో తెల్లటి చిక్కటి ద్రవం కనిపించిందని అదేమిటన్నది మాత్రం వైద్యులు ధృవీకరించలేదు. అలాగే మృతురాలి జననాంగం బరువు 151 గ్రాములుగా ఉంటుందని నిర్దేశిత ప్రామాణికాలప్రకారమే అంచనావేసినట్లు తెలిపారు. అయితే ఎముకలు విరిగినట్లు ఎక్కడా నివేదికలోపొందుపరచలేదు. శరీరంపై అనేక భాగాల్లో గాయాలున్నట్లు చెప్పారు.తల, బుగ్గలు, పెదాలు, ముక్కు, ఎడమభుజం, కంఠం, గడ్డం, ఎడమ మోచేయి, ఎడమ భుజం, ఎడమ మోకాలు, చీలమడ, జననేంద్రియాల లోపల భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయని ఊపిరితిత్తుల్లో రక్తస్రావం, రక్తం గడ్డకట్టి ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఇదిలా ఉండగా సోమవారం కూడా నిరసన ప్రదర్శనలు కొనసాగాయి. ఆర్జీకార్ వైద్యకళాశాల ఆసుపత్రి పరిసరాల్లో గట్టిభద్రత ఏర్పాట్లుచేసినా డాక్టర్లు, నర్సింగ్ విద్యార్థినులు తమ నిరసనను కొనసాగించారు. అలాగే పలువురు వైద్యులు నగర వీధుల్లో నిరసనప్రదర్శనలు ర్యాలీలునిర్వహించారు. ర్యాలీల్లో పాల్గొన్న డాక్టర్లు పోలీసులకు రాఖీలు కట్టడంతో పోలీసులు కూడా డాక్టర్లకు బహుమతులు ఇచ్చారు.

**సంజయ్‌రాయ్‌కి పాలిగ్రాఫ్ పరీక్ష**

ఆర్జీకార్ వైద్యవిద్యకళాశాలలో రెండోసంవత్సరం చదువుతున్న పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థినిపై జరిగిన హత్యాచారం కేసులో నిందితుడు సంజయ్‌రాయ్‌కి లైడిటెక్టర్ పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహించేందుకు సిబిఐ అధికారులు కసరత్తులుచేస్తున్నారు. ఇందుకోసం హైకోర్టులో దాఖలుచేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి అంగీకరించి ఈనెల 29వ తేదీకి కేసు వాయిదావేసారు. దీనితో రానున్న రెండురోజుల్లోనే లైడిటెక్టర్, పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహిస్తారని తెలుస్తోంది. ఈకేసులో సిబిఐ కళాశాలప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌ను విచారిస్తోంది. శుక్ర,శని వారాల్లోనే కాకుండ ఆసోమవారం కూడా ప్రిన్సిపాల్‌పై ప్రశ్నల వర్షం కురిపించింది. కాగాప్రిన్సిపాల్‌ను ప్రశ్నల

>>2


ఆమె డైరీలో చిరిగిన పేజీ 3 కోల్‌కతా హత్యాచార ఘటనలో కొత్త కోణం


## 'ఆధార్' లోపం వల్లే 'మాఫీ'లో సమస్యలు

అన్ని మండలాల్లో ఫిర్యాదు కేంద్రాలు ఏర్పాటు చేశాం

అత్యధిక వ్యవసాయ రుణాలున్నా రెండులక్షలు అందరికీ మాఫీ

నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్



జలాశయాల్లో పూడికతీత అంశంపై కేబినెట్ సబ్ కమిటీ భేటీలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్ కుమార్. చిత్రంలో మంత్రి జూపల్లి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 19,ప్రభాతవార్త:** వ్యవసాయ రుణాలు రెండు లక్షల రూపాయలవరకు రైతుకు మాఫీ చేయడం స్వతంత్రభారతావనిలోనే ఒక చారిత్రాత్మక ఘట్టమని అత్యంత అధిక మొత్తం రుణం మాఫీ చేసి రైతుసంక్షేమం కోసం కాంగ్రెస్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని బలమైన సందేశం జాతీయ స్థాయిలోనే పంపామని నీటిపారుదలశాఖ, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం జలసౌధలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో జలాశయాలలో పూడిక తీత అంశంపై కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం జరుగగా అందులో మంత్రులు తుమ్మల నాగేశ్వరావు,జూపల్లి కృష్ణారావు, విప్ ఆదిశ్రీనివాస్, ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. బిజెపి,బిఆర్ఎస్ ఈ రెండు ప్రతిపక్షాలు దురుద్దేశ్యంతో రైతులను తికమకపెడుతున్నాయని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ఏనాడు రైతులగురించి పట్టించుకోలేదని ఆయన దుయ్యబట్టారు.ఏ కారణం చేత రుణమాఫీ జరగపోయినా వారికి త్వరలోనే రుణమాఫీ చేస్తామని తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో ప్రకృతి వైపరిత్యాలకు పంట నష్టం జరిగితే ఏనాడు సహాయం చేయలేదని ఆయన

>>2

## నగరమా.. సాగరమా?



భారీ వర్షంతో హైదరాబాద్ షేక్‌పేట్‌లో చెరువును తలపిస్తున్న రహదారి

వరదనీటికి దారిలేక హైదరాబాద్ అస్తవ్యస్తం

ఎక్కడికక్కడ స్తంభించిన ట్రాఫిక్

ద్వీపాలుగా మారుతున్న కాలనీలు

**హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రహదారులు నదులను తలపిస్తున్నాయి. ఈ నెల 15వ తేదీ నుంచి వరుసగా ఉదయం నుంచి రాత్రి వరకు ఒక్కో సమయంలో ఒక్కోచోట పడుతున్న వర్షం వల్ల జనజీవనం స్తంభించి పోతోంది.ఇక సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పలుచోట్ల కురిసిన భారీ వర్షాలకు రహదారులన్నీ జలమయం కాగా ఆయా ప్రాంతాలలో ట్రాఫిక్ ఒక్కసారిగా స్తంభించి పోవడంతో పరిస్థితిని చక్కదిద్దేందుకు పోలీసులతో పాటు వాలింటర్లు రంగంలో దిగారు. అత్తాపూర్ వద్ద నాలుగు రోజులుగా వర్షం వల్ల మూసీ బ్రిడ్జిపై చేరుతున్న వరద నీటి వల్ల వాహనదారులు కేవలం అర కిలోమీటరు దూరం ప్రయాణం చేసేందుకు అరగంట పాటు ఆగాల్సి వస్తోంది. జంట నగరాలలో నాలుగేళ్లుగా వరుసగా రోజుల తరబడి కుంభవృష్టి కురుస్తుండడం, ఈ సందర్భంగా వందలాది కాలనీలు నీట మునుగుతుండడం పరిపాటిగా మారింది. ఇదే సమయంలో అనేకచోట్ల రహదారులు నదులను తలపిస్తుండడం సాధారణ అంశంగా మారింది. కాలనీలు నీట మునగడం వెనుక అనేక కారణాలు వున్నా రహదారులు నదులను తలపించడం నిజంగా విచిత్రమైన విషయంగా చెప్పాలి. రహదారులపై ఎప్పుడో ఒకప్పుడు వరదనీరు రావడం, కొన్నిసార్లు ఇబ్బందులు తలెత్తడం మామూలే అయినా ఓ మోస్తరు వర్షాలకు సైతం రోడ్లు నీట మునగడం ఎందుకనేది అధికారులకే తెలియాలి. నగరంలోని అనేక మార్గాలలో ఈ పరిస్థితులు నిత్య ప్రక్రి యగా మారడం వాహనదారులకు శాపంగా మారింది. నల్లగొండ చౌరస్తా వద్ద గల మలక్‌పేట్ రైల్వే బ్రిడ్జి, తెలుగుతల్లి చౌరస్తా, లక్‌డికాపూల్, అసెంబ్లీ, ఖైరతాబాద్ చౌ రస్తా, రాజ్‌భవన్ మార్గం, అత్తాపూర్ వద్ద మూసీనదిపై వున్న బ్రిడ్జి, మదీనా పుంచి అఫ్జల్‌గంజ్ వెళ్లే మార్గం సహా పలు మార్గాలలో భారీ వర్షం కురిసిన ప్రతీసారి వ రదనీరు భారీగా చేరుతూ ట్రాఫిక్‌ను కుదేలు చేస్తోంది. ఈ సమస్య పరిష్కారానికి సమీపంలోనే వున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజిలో వరద నీరు వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని నిపుణులు సూచించినా ఇది ఆచరణలో అమలు

>>2

## రాజీవ్ విగ్రహమా!

అధికారంలోకి వచ్చాక తొలగిస్తాం: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు19:** తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే... తాము అధికారంలోకి వచ్చాక దానిని తొలగించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆసిక్తకర వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్ తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటేలా సచివాలయాన్ని కడితే కాంగ్రెస్ ప్రభుత్వం దాని ఎదుట రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడమేమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సోమవారం ఆయన తెలంగాణ భవన్‌లో రాఖీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహాన్ని

>>2



సోమవారం రాష్ట్రపతి ముర్ముకు రాఖీలు కడుతున్న విద్యార్థులు

## రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీకి రాఖీ కట్టిన చిన్నారులు

**న్యూఢిల్లీ, ఆగస్టు19:** దేశవ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ రక్షా బంధన్ వేడుకలను చిన్నారులతో కలిసి చేసుకున్నారు. ఢిల్లీ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు సోమవారం ఉదయం రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి రాష్ట్రపతి ముర్ముకు రాఖీ కట్టారు. అలాగే పలువురు విద్యార్థులు ప్రధాని నివాసానికి వెళ్లి ఆయనకు రాఖీ కట్టారు. అనంతరం మోడీ వారితో కొంతసేపు సరదాగా ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. గతేడాది కూడా ప్రధాని ఇలాగే స్కూల్ విద్యార్థినులతో రాఖీ కట్టించుకున్న సంగతి తెలిసిందే. ఇక, అంతకుముందు రాఖీ పండుగను పురస్కరించుకుని దేశ ప్రజలకు మోడీ శుభాకాంక్షలు తెలియజేశారు. సోదర సోదరీమణుల మధ్య అపరిమిత ప్రేమకు ప్రతీక ఈ రక్షా బంధన్. ఈ పండుగ మీ బంధాలను మరింత తీపికరంగా చేయాలని, ఆప్యాయత, సామరస్య భావాలను బలోపేతం చేయాలని, ప్రజలంతా ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా అంటూ పోస్టు చేశారు.

# క్రీడాకేంద్రంగా తెలంగాణ

>> ఇప్పించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లోని క్రీడా విభాగాలు,ప్రభుత్వ ఆధ్వర్యంలోని క్రీడా పాఠశాలలు,అకాడమీలు,క్రీడా శిక్షన సంస్థలు అన్నింటిని స్పోర్ట్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీలో మన దేశ క్రీడాకారులు ఒలింపిక్స్‌లో రాణించే షూటింగ్,రెజ్లింగ్,బాక్సింగ్,ఆర్చరీ,జావెలిన్‌త్రో,హాకీకి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, ఈ తర్వాత శిక్షణ ద్వారా పతాకాలు సాధించే అవకాశాలు ఉన్న క్రీడల్లో శిక్షణ ఒప్పించాలని సూచించారు. యూనివర్సిటీలో ఆయా క్రీడల్లో శిక్షణకు అవసరమైన వసతులు,ఆహారంతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. చిన్నతనంలోనే విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలు,వారికి ఏ క్రీడలపై మక్కువ ఉందో ఉపాధ్యాయులు గుర్తించాలని ముఖ్యమంత్రి సూచించారు. అటువంటి విద్యార్థులందరికీ ఆయా క్రీడల్లో శిక్షణ ఇచ్చేలా ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఒక స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. ఆ పాఠశాలల్లో విద్యా బోధనతో ఉంటుందని అయితే, క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని, విద్యార్థులకు అక్కడ వారికి నచ్చిన క్రీడల్లో శిక్షణ ఇచ్చి, ప్రతిభ ఆధారంగా వారికి స్పోర్ట్స్ యూనివర్సిటీలో వసతి కల్పించి మరింత పదును తేలేలా శిక్షణ ఇప్పించాలన్నారు. హైదరాబాద్‌లోని స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశా క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా ఉండాలని, అందుకోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.ఇటీవల ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన దేశాలు,క్రీడాకారుల వివరాలను సేకరించి, ఆయా క్రీడాకారులు పతకాల సాధన శ్రమించిన తీరు,ఆయా దేశాలు వారిని ప్రోత్సహించిన తీరు,వారికి ఇచ్చిన శిక్షణ,ప్రోత్సాహం తదితరాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.ఇప్పటికే స్కిల్ యూనివర్సిటీకి యంగ్ ఇండియా పేరు పెట్టామని, స్పోర్ట్స్ యూనివర్సిటీకి యంగ్ ఇండియా పేరు ఖరారు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు యంగ్ ఇండియా పేరు పెడతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ యంగ్ ఇండియాకు బ్రాండ్‌గా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. క్రీడా నైపుణ్యాల్లో తెలంగాణ ఒక శక్తివంతమైన రాష్ట్రంగా గుర్తింపు పొందడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

19,23 తేదీల్లో ప్రధాని మోడీ

## పోలండ్, ఉక్రెయిన్ పర్యటన

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 21వ తేదీ పోలండ్‌లో పర్యటించనున్నారు. 23వ తేదీ యుద్ధం జరుగుతున్న ఉక్రెయిన్‌లో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగశాఖ కార్యదర్శి తన్మయలాల్ సోమవారం ప్రధాని పర్యటన వివరాలను ప్రకటించారు. భారతప్రధాని పోలండ్‌లో పర్యటించడం గడచిన 45 ఏళ్లలో ఇదే తొలిసారి. ఇరుదేశాలమధ్య దౌత్య సంబంధాలపై నేతలు చర్చించనున్నారు. మరోవైపు రష్యాతో వివాదం తర్వాత ఉక్రెయిన్‌లోపర్యటిస్తున్న మోడీ తొలి పర్యటన ఇదే. గత 30 ఏళ్లలో కూడాప్రధాని ఉక్రెయిన్‌లోపర్యటించడం ఇదే తొలిసారి. మాస్కోలో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయిన నెలరోజుల తర్వాత మోడీ ఉక్రెయిన్‌లో పర్యటించనున్నారు. 2022లో ఉక్రెయిన్‌పై దాడిచేసిన తర్వాత పాశ్చాత్య రాజధానులు మాస్కోపై ఆంక్షలు విధించారు. అయితే భారత దేశం మాత్రం స్నేహపూర్వకదేశాలు దానితో వాణిజ్యాన్ని కొనసాగిస్తున్నాయి. అలాగే మోడీ తన పర్యటనలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీతో కూడా భేటీ అవుతారు. యుద్ధం ఆపేలా రష్యాను ఒప్పించాలని ఉక్రెయిన్ భారతప్రధానిని కోరిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఇరువురునేతలు భేటీ కావడం ప్రాధాననయతను సంతరించుకుంది.

## కొత్త రెవెన్యూ చట్టం

>> పెట్టడంతో పాటు ఇటువంటి చర్చా వేదికలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మార్పు కావాలని తెలంగాణ ప్రజానీకం కోరుకున్నారో ఆ మార్పుకు ధరణి నాంది పలికిందనీ, మనం భౌతికంగా ఉన్నా లేకున్నా అధికారంలో ఉన్నా లేకున్నా మనం తీసుకొచ్చిన చట్టాలు పదిమందికి ఉపయోగపడేలా శాశ్వతంగా ఉండేలా రూపొందించాలనీ, ఆ దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతోందని పేర్కొన్నారు. రెవెన్యూ వ్యవస్థను కాపాడే విషయంలో ప్రభుత్వానికి స్పష్టత ఉందనీ, గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను తీసుకుని వస్తామనీ, అలాగే, రెవెన్యూ ఉద్యోగుల సమస్యల విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తామని వెల్లడించారు. రెవెన్యూ కోర్టులను కూడా ఏర్పాటు చేస్తామనీ, రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు త్వరలోనే రెవెన్యూ, ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.

# గొంతు పిసికి.. గాయపరచి

>> వర్తంతో సతమతం చేసారు. కళాశాలలో జరిగిన హత్యను హడావిడిగా ఆత్మహత్య అని ఎందుకు ప్రకటించారు. మీరుకూడా ఒక డాక్టర్. క్రైమ్‌సీన్‌లో సాక్ష్యాలు తారుమారుకాకుండాను, ధ్వంసం కాకుండా భద్రంగా ఉంచాలని మీకు తెలియదా అలా ఎందుకు చేయలేదు. ఎవరి సలహాతో ఆమెకుటుంబానికి మీరు తప్పుడు సమాచారం ఇచ్చారు. వాస్తవాలను ఎందుకు మరుగున పెట్టారు, క్రైమ్‌సీన్‌లో సాక్ష్యాలు ధ్వంసం అవుతాయని కూడా మీకు తెలుసు. అయినా కూడా మీరు సెమినార్ హాల్‌ను సురక్షితంగా ఎందుకు ఉంచలేదు. దర్యాప్తు పూర్తయ్యేంతవరకూ భద్రంగా ఎందుకు ఉంచలేకపోయారు. డాక్టరు కుటుంబసభ్యులకు సమాచారం అందించడంలో ఎందుకు విపరీత జాప్యం చేసారు. ఆమె తల్లిదండ్రులకు ఆమె మృతదేహాన్ని చూపించకుండా ఎందుకు జాప్యంచేసారని ప్రశ్నలువేసారు. ఆసుపత్రిలో ఉన్న భద్రతా ఏర్పాట్లు వివరాలేమిటి, ఈ సంఘటన వెంటనే మీరు ఎందుకు రాజీనామాచేసారు. దానివెనుక కారణం ఏమిటి అని ప్రశ్నించారు. అయితే విచారణలోప్రిన్సిపాల్ సంతృప్తికరమైన సమాధానాలివ్వలేదని తెలిసింది.

**పద్మ అవార్డుగ్రహీతల లేఖ..** ఇదిలా ఉంటే బెంగాల్ ఆర్జీకార్‌ఆసుపత్రిలో జరిగినహత్యాచారంకేసుకు సంబంధించి 70 మంది పద్మ అవార్డుగ్రహీతలు కూడా ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి ప్రధాన మంత్రికి లేఖరాసారు. హెల్త్‌కేర్ సిబ్బంది, మహిళా అధికారుల భద్రతకోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని వారంతా కోరారు. మహిళా వైద్యులు, సిబ్బందిపనిచేసే ప్రాంతాల్లో అదనపు భద్రత ఏర్పాటుచేయాలనికోరారు. సమగ్ర చట్టం తెస్తే తప్ప ఇలాంటి దాడులు, అకృత్యాలు ఆగవని పద్మ అవార్డు గ్రహీతలు అభిప్రాయపడ్డారు.

# 'ఆధార్' లోపం వల్లే 'మాఫీ'లో సమస్యలు

>> ఆరోపించారు. రుణమాఫి కూడా సరిగా చేయలేని చేతగాని బిఆర్ఎస్ పార్టీ గత ప్రభుత్వపాలకులు ఇప్పుడు మా ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యస్పదం అని ఉత్తమ్ అన్నారు. ఇంత వేగంగా రుణమాఫిచేసిన చరిత్ర మాదే .రెండుసార్లు రుణమాఫి ప్రకటించిన బిఆర్ఎస్ మొదటిసారి కేవలం వడ్డీకి మాత్రమే సరిపోయిందని రెండోసారి అసలు వడ్డీకి కూడా సరిపోలేదని నల్లమడ ఉత్తమ్ ఎకసెక్కాలు చేశారు. లక్షా20వేల ఖాతాల ఆధార్ నెంబర్ సరిగాలేకపోవడంతో రుణమాఫి ఆగిందని అన్నారు. లక్షా 61 వేల అకౌంట్‌లలో ఆధార్ పాస్‌బుక్‌కు పేరు మిస్‌మ్యాచ్ అవుతోందని అన్నారు. లక్షా 50వేల అకౌంట్లలో బ్యాంకు తప్పిదాలు ఉన్నాయి. 4లక్షల 83వేల అకౌంట్లకు రేషన్‌కార్డులేని ఖతాలు వెరిఫికేషన్ చేయాల్సి ఉంది. ఎనిమిది లక్షల అకౌంట్‌లకు రెండులక్షల కంటే రుణాలు ఎక్కువ ఉన్నాయి. రెండులక్షలకు పైగా అప్పులు ఉన్న రైతులు ఆపై మొత్తం కడితే మిగితా రెండు లక్షలు వెంటనే వారి ఖాతాలోవేస్తామని వెంటనే వాటని చెల్లించాలని సూచించారు. అన్ని మండల కేంద్రాలలో రుణమాఫి ఫిర్యాదు కేంద్రాలు ఏర్పాటు చేసాం అని అన్నారు. ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు రుణమాఫిపై కెటిఆర్ లేఖ రాయడం ప్రచార కండూతితో చేసే జిమ్మిక్కుఅని అన్నారు. దేవాదాయశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎనిమిది లక్షల కోట్లు గత ప్రభుత్వం అప్పలు చేసినా మేము రుణమాఫి చేసినం అని అన్నారు. డ్యూప్లికేట్ లోనే అకౌంట్స్ కూడా ఉన్నవి అని ఆయన అన్నారు. గతప్రభుత్వం రుణమాఫిలో చాలా తప్పులు ఉన్నాయని ఆయన తెలిపారు. బావబామ్మర్థులు సవాల్ విసిరి తప్పించుకోవడానికి ఇద్దరు ప్రయత్నిస్తున్నారు. బిఆర్ఎస్ గోబెల్‌లా ప్రభుత్వంపై దుష్ప్రాచారం చేస్తున్నదని ఆయన ఆవేదన చెందారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి బిఆర్ఎస్ రుణమాఫిని జీర్ణించుకోవడంలేదని ఆవేదన చెందారు. దేశంలో ఏరాష్ట్రంలో రుణమాఫి జరుగలేదు ఒక్క కాంగ్రెస్ పార్టీ తెలంగాణలోనే రుణమాఫి చేసిందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రస్తుతం దేశానికి ఆదర్శం అని ఆయన చెప్పారు.

# మంకీపాక్స్‌పై దేశమంతా హై అలర్ట్

>> మందగమనంతోనే ఉన్నదని, దేశంలో ఎక్కడా లేవని ఆరోగ్యశాఖ నివేదిక ఇచ్చింది. ఎంపాక్స్ ఉధృతం కావడంతోప్రపంచ ఆరోగ్యసంస్థ ఆరోగ్య అత్యవసర స్థితిని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈసారి వస్తున్న వైరస్ మరింత తీవ్రమైనదని, వెంటనే అంటువ్యాధిగా మారిపోతున్నదని వైద్యులు గుర్తించారు. కేసును గుర్తించేందుకు అనువైన ల్యాబొరేటరీలను కూడా ఏర్పాటుచేసుకోవాలని, ప్రస్తుతం 32 ప్రయోగశాలలు ఎంపాక్స్ పరీక్షలు చేసే సామర్థ్యంతో ఉన్నాయని తేలింది. మొత్తం 99,176 కేసులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నాయని, 208 మంది చనిపోయారని తేలింది. 2022నుంచి ప్రపంచంలోని 116 దేశాల్లో ఎంపాక్స్ విస్తరించడంతో భారత్‌లోను మరింత అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆరోగ్యశాఖ, పిఎం కార్యాలయాలు రాష్ట్రాలకు ఆదేశాలు జారీచేసాయి. పరీక్షలపరంగా ఆర్టీపిసిఆర్, నాజిల్ స్వాబ్‌పరీక్షలుచేసి నిర్ధారిస్తున్నారు.

**మంకీ పాక్స్‌పై అప్రమత్తంగా ఉండండి**

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మంకీ పాక్స్ వైరస్ నివారణకు మందులు, అవసరమైన కిట్స్ అందుబాటులో ఉంచాలని వైద్య, ఆరోగ్య మంత్రి దామోదర ఆ శాఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని గాంధీ, ఫీవర్ ఆసుపత్రులలో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేసేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సోమవారం తెలంగాణ సచివాలయంలోని తన కార్యాలయంలో మంకీ పాక్స్‌పై ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేశంలో ఢిల్లీ, కేరళ రాష్ట్రాల్లో చెరో 15 కేసులు నమోదయ్యాయనీ అధికారులు మంత్రికి తెలిపారు. తెలంగాణలో ఇప్పటి వరకు ఎలాంటి కేసులు నమోదు కాలేదని తెలిపారు. మంకీ పాక్స్‌కు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అభిప్రాయం వ్యక్తం చేసిన మంత్రి దామోదర భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.




కోల్‌కతా డాక్టర్ రేప్‌కు వ్యతిరేకంగా ముంబయిలో సోమవారం ఆందోళన చేస్తున్న దృశ్యం

# సింఘ్వీ నామినేషన్

>> కుటుంబమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అభిషేక్ మను సింఘ్వీ వల్ల రాష్ట్రానికి అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని అన్నా రు. అభిషేక్ సింఘ్వీ ఎన్నిక ఏకగ్రీవం కావాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. అలాగే అక్కా చెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల అభివృద్ధికి అనేక పథకాలు తీసుకువచ్చామని చెప్పారు. మహిళల రక్షణకు తమ ప్రభు త్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. కేశవ రావు రాజీనామాతో ఏర్పడిన ఈ ఖాళీ భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నిక నిర్వహణకు నోటిఫికేషన్ ఇచ్చింది. ఈనెల 21వ తేదీ వరకు నామినేషన్ వేసేందుకు గడువు ఉంది. 22న నామినేషన్ల స్క్రూట్నీ ఉంటుంది. ఎవరైనా ఇండిపెండెంట్లు నామినేషన్లు వేస్తే వారికి ఎమ్మెల్యేల మద్దతు లేని కారణంగా నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంది. కాంగ్రెస్ తరఫున ఒకే నామినేషన్ వచ్చినట్లయితే ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిస్తారు. 27వ తేదీన సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుంది. కాంగ్రెస్ పక్షాన అభిషేక్ సింఘ్వీ నామినేషన్ ఒకటే ఉంటే, ఆయన ఎన్నికనట్లుగా అదే రోజు సాయంత్రం డిక్లరేషన్ చేసి సర్టిఫికేట్ అందజేస్తారు. లేదంటే వచ్చే నెల 3వ తేదీన ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా, అభిషేక్ సింఘ్వీ నాలుగు నామినేసన్ల సెట్లు దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి. నర్సింహాచార్యులు పర్యవేక్షణలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్‌రెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సుధాకర్ నామినేషన్ పత్రాలను స్వీకరించారు. ముందు రోజు సాయంత్రం జరిగిన సిఎల్పీ సమావేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం అమలులో అనేక రాజ్యాంగ,న్యాయపరమైన చిక్కులు,అవాంతరాలు ఉత్పన్నమైనందున ఈ క్రమంలో చట్టసభలలో, సుప్రీంకోర్టులో బలంగా వాదన వినపించేందుకు న్యాయకోవిదుడు అభిషేక్ మనుసింఘ్వీని తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపాలని తీర్మానించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.అ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఆయనను సిఎం పరిచయం చేశారు.

# నగరమా.. సాగరమా?

>> కాలేదు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షం వల్ల లంగర్‌హౌజ్ నుంచి రాజేంద్రనగర్ వైపు వెళ్లేందుకు మూసీ నదిపై అత్తాపూర్ వద్ద వున్న బ్రిడ్జిపై వరదనీరు గంటల తరబడి నిలిచిపోవడం వల్ల అర కిలోమీటర్ దూరం ప్రయాణం కోసం వాహనదారులు అరగంట వేచి చూడాల్సిన ప రిస్థితులు నెలకొన్నాయి. ఈ బ్రిడ్జి రెండు వైపులా రహదారి ఎత్తులో వుండగా బ్రిడ్జి మార్గం మాత్రం కొంత దిగువన వుంది. ఈ కారణంగా చిన్నపాటి వర్షం కురిసినా బ్రిడ్జి మార్గంపై భారీగా వరదనీరు నిలిచిపోతూ వాహనదారులు వెళ్లేందుకు వీల్లేకుండా వుంటోంది. బ్రిడ్జిపై వరద నీరు కింది భాగంలో గల మూసీ నదిలో నేరుగా వెళ్లేందుకు ఇరువైపులా ఏదైనా ప్రత్యేక వ్యవస్థ వుండివుంటే ఇక్కడ వర్షం నీరు నిలిచి వుండేందుకు ఆస్కారం వుండేది కాదు. కానీ ఇక్కడ అటువంటి వ్యవస్థ లేక పోవడ ంతో వాన పడ్డ ప్రతీసారి ఇబ్బందులు తప్పడం లేదు.

నాలుగు రోజులుగా వాహనదారులు నరకం చవిచూస్తున్నారు. దీంతో పాటు విజయవాడ, బెంగళూరు జాతీయ రహదారులపైనా భారీ వర్షం కురిసిన సమయాలలో అనేకచోట్ల వరదనీరు నిలిచిపోతూ ట్రాఫిక్ సమస్యలకు తావిస్తోంది. ఇక సోమవారం నాడు కురిసిన భారీ వర్షం వల్ల మెహదీపట్నం నుంచి గచ్చిబౌలి మార్గంలో టోలిచౌకి, షేక్‌పేట్ వద్ద వరద నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తం భించింది. ఉస్సుల్. రామాంతపూర్, ఎల్బీ నగర్, అంబర్‌పేట్, కోఠి, అబిడ్స్ రాజేంద్రనగర్, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాలలో భారీ వర్షం కురిసింది.

## వారం - వర్జ్యం

తేది : 20-08-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
పాడ్యమి రా.8.33,
శతభిష రా.3.09,
వర్జ్యం మ.12.10-1.35,
దు.ఉ.8.32-9.23, 2) రా.11.43-12.34,
శుభసమయం : ఉ.11.15-12.05,
సా.5.10-5.40
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** సంతానం నూతన సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. వాహన యోగం.

**వృషభం :** ఆర్థిక లావాదేవీలు కొంత నిరుత్సాహానికి గురి చేస్తాయి. ఇంటా బయటా అనుకూలం.

**మిథునం:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి ప్రోత్సాహకరంగా వుంటుంది.

**కర్కాటకం :** అనుకోని అవకాశాలు పొందుతారు. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**సింహం:** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కన్య :** ఆర్థిక పరిస్థితి కాస్త మెరుగు పడుతుంది. వివాదాలకు దూరంగా ఉండండి.

**తుల :** మిత్రుల నుండి ఒత్తిడులు ఎదురైనా అధిగమిస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** అదనపు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. పనులు నెమ్మదిగా పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** ఆకస్మిక బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. పనులు నెమ్మదిగా పూర్తి చేస్తారు.

**మకరం:** వృత్తి వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. తండ్రి నుండి ఆస్తి లాభం పొందుతారు.

**కుంభం:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి ఆకస్మిక విదేశీ పర్యటనలు వుంటాయి.

**మీనం :**కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. చర్చా గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రాజీవ్ విగ్రహమా!

>> ఏర్పాటు చేయడమేమిటని నిలదీశారు. రాజకీయాల్లో అధికారం,పదవులు శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు, రాజీవ్‌కు ఏం సంబంధం ఉందో చెప్పాలని నిలదీశారు. వందల మంది ప్రాణాలు తీసిన నాయకుడి విగ్రహం పెడతారా? అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ విగ్రహం ఏర్పాటు దారుణమన్నారు. రాష్ట్రంలో రాజీవ్ పేరుతో ఉన్న రింగ్ రోడ్డు, హైదరాబాద్ విమానాశ్రయం సహా ఇతర సంస్థల పేర్లను సైతం మారుస్తామని హెచ్చరించారు.

## 120 గురుకులాలు

>> తీసుకోవాలన్నారు. సోమవారం సచివాలయంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలల ఉన్నతాధికారులతో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో చదువుతున్న విద్యార్థులను తెలంగాణ మరియు దేశ సంపదగా భావిస్తుందని చెప్పారు. మానవ వనరులను అభివృద్ధి చేసుకోవడం కోసం ఈ బడ్జెట్‌లో విద్యకు పెద్దపీట వేశామని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో 15 నుంచి 25 ఎకరాలు.. పట్టణ ప్రాంతాల్లో 10 నుంచి 15 ఎకరాలు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు కోసం స్థల సేకరణ చేయాలన్నారు. 8 నెలల్లో ఈ భవనాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం 100 శాతం అడ్మిషన్లు పూర్తి చేయాలన్నారు.

ప్రభుత్వ హాస్టల్స్‌తోపాటు గురుకుల పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి మంచంపైనే పడుకోవాలని తాము నిర్ణయం తీసుకున్నట్టు భట్టి తెలిపారు. రాష్ట్రంలోని 1029 గురుకులాల్లోని విద్యార్థులకి ఇప్పటి వరకు మంచాలు, బెడ్స్, బెడ్ షీట్స్ ఎన్ని ఉన్నాయి? ఇంకా ఎంత మందికి కావాలని అనే జాబితాను త్వరగా తయారు చేసి తనకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. విదేశాల్లో చదు వుతున్న విద్యార్థులకి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన విజ్ఞప్తికి డిప్యూటీ సీఎం భట్టి సానుకూలంగా స్పందించారు. పెండింగ్‌లో ఉన్న ఓవర్సీస్ స్కాలర్‌షిప్ బకాయిల జాబితాను అందజేయాలని అధికారులను భట్టి ఆదేశించారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 19/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 012153
2nd Prize Rs.7000/- 76332
3rd Prize Rs.3500/-
07877 17550 26171 45437 57429
60553 71674 81504 84971 91845
4th Prize Rs.200/-
0030 0270 1256 1381 2116
2322 3095 3830 8911 9142
5th Prize Rs.100/-
1545 2830 3118 4001 5429
7752 8269 8421 9110 9237
6th Prize Rs.50/-
0085 1276 3027 5053 6753 8493
0164 1345 3057 5205 6786 8494
0217 1384 3193 5235 6930 8607
0301 1486 3235 5467 7053 8743
0485 1572 3259 5517 7091 8749
0516 1865 3284 5804 7307 8884
0595 1923 3322 5854 7329 9101
0600 1932 3662 6059 7525 9125
0687 1960 3780 6074 7577 9265
0688 2004 3791 6117 7607 9330
0702 2300 3865 6275 7753 9466
0720 2363 4059 6319 7916 9526
0887 2427 4209 6377 7946 9766
0901 2590 4225 6382 7984 9802
1052 2680 4367 6468 8083 9875
1088 2748 4758 6643 8148
1136 2973 4760 6665 8213

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 542538
2nd Prize Rs.7000/- 03405
3rd Prize Rs.3500/-
42575 46851 66955 71214 77150
78304 79657 86023 94489 99082
4th Prize Rs.200/-
3043 3566 3981 4005 4869
5794 7862 8916 9316 9821
5th Prize Rs.100/-
0198 0343 1708 3172 4010
5120 5879 7613 8190 8577
6th Prize Rs.50/-
0065 1899 3360 5596 7643 8662
0223 1912 3409 5806 7650 8693
0377 1919 3628 5831 7736 8723
0404 2243 3691 6204 7752 8786
0661 2489 3739 6248 7757 8854
0667 2494 3953 6263 7782 9021
0678 2637 4431 6390 7854 9024
0693 2759 4668 6478 7861 9076
0902 2761 4670 6704 7913 9503
0981 2802 4825 6834 7941 9608
1218 2926 4872 6917 8031 9677
1240 2966 4909 7184 8047 9727
1307 3070 5282 7215 8103 9804
1417 3175 5374 7316 8163 9843
1592 3254 5410 7436 8369 9937
1849 3272 5586 7621 8435
1879 3307 5590 7624 8648

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 052227
2nd Prize Rs.7000/- 56976
3rd Prize Rs.3500/-
06275 17502 19340 28648 37010
46233 48272 50032 61979 71280
4th Prize Rs.200/-
0449 2998 3422 4633 5431
6487 7692 7713 7943 8706
5th Prize Rs.100/-
0152 0296 2540 2706 4356
4914 5225 5494 5545 6068
6th Prize Rs.50/-
0083 2110 4081 5577 6973 8495
0193 2439 4083 5686 7056 8527
0383 2730 4110 5963 7111 8559
0718 2854 4309 5965 7331 8586
0814 2883 4323 6048 7802 8656
1135 2889 4333 6125 7810 8688
1342 2932 4374 6265 7864 8741
1478 3086 4383 6348 7892 8807
1499 3169 4458 6424 7945 8982
1586 3202 4660 6498 8021 8985
1601 3206 4727 6595 8058 9391
1636 3385 4774 6679 8111 9723
1639 3429 4846 6752 8179 9808
1709 3495 5070 6770 8215 9850
1761 3688 5308 6901 8257 9934
1797 3753 5310 6917 8389
1997 4054 5517 6943 8427

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 334830
2nd Prize Rs.7000/- 22421
3rd Prize Rs.3500/-
07468 19044 22088 43514 59023
72729 78908 79217 82326 89997
4th Prize Rs.200/-
0296 2772 3481 3500 3802
4817 7588 7766 7828 8938
5th Prize Rs.100/-
0539 1730 3170 3755 3884
5135 7669 8444 8709 9601
6th Prize Rs.50/-
0142 1846 3820 5152 6972 8742
0145 2094 4170 5175 7122 8784
0216 2097 4186 5187 7270 8948
0242 2231 4195 5370 7290 9062
0411 2248 4203 5432 7402 9072
0512 2283 4256 5491 7561 9183
0593 2392 4301 5839 7681 9230
0781 2443 4357 6046 7778 9307
0987 2705 4433 6123 7780 9365
1283 2784 4649 6155 7804 9469
1301 2819 4840 6307 7952 9491
1333 2842 4841 6417 8275 9507
1450 2854 4896 6430 8385 9627
1553 3272 5064 6481 8392 9631
1719 3527 5100 6488 8399 9976
1782 3560 5120 6765 8419
1810 3562 5142 6836 8565

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 978475
2nd Prize Rs.7000/- 45584
3rd Prize Rs.3500/-
03286 07181 29948 52231 69110
75642 83380 86186 89077 95328
4th Prize Rs.200/-
0266 0712 1057 1325 3829
3939 4017 4424 6257 6816
5th Prize Rs.100/-
2777 2976 5018 5070 6266
6338 6703 8046 8932 9459
6th Prize Rs.50/-
0045 1635 3062 4821 6222 7833
0259 1953 3203 5049 6247 8017
0279 2030 3254 5170 6342 8031
0311 2137 3285 5273 6469 8077
0351 2151 3305 5339 6499 8330
0769 2183 3388 5347 6590 8663
0861 2312 3463 5416 6606 8717
1002 2660 3556 5598 6609 8864
1044 2722 3591 5674 6979 9018
1096 2741 3862 5737 7177 9261
1161 2747 3983 5892 7268 9399
1192 2805 4040 5945 7327 9517
1289 2883 4276 5960 7378 9530
1348 2917 4309 5975 7454 9575
1361 2969 4352 5977 7507 9987
1377 2980 4556 5982 7555
1511 2997 4773 6032 7815

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 171330
2nd Prize Rs.7000/- 35176
3rd Prize Rs.3500/-
10773 13015 16617 28255 38824
43572 66864 68803 71443 96269
4th Prize Rs.200/-
0590 0624 2156 3067 3128
3524 3745 4593 6283 6426
5th Prize Rs.100/-
0268 1418 1825 3243 3619
3645 4011 4024 4882 8117
6th Prize Rs.50/-
0175 1624 3694 5334 7499 8780
0285 1913 4043 5354 7623 8839
0376 1926 4056 5356 7633 8903
0519 1931 4094 5436 7796 8904
0536 2280 4254 5556 7912 9114
0780 2281 4288 5694 7936 9192
0783 2324 4367 5844 7961 9219
0832 2539 4568 6237 8037 9418
0833 2556 4611 6239 8223 9554
0911 2558 4728 6697 8233 9574
0959 2586 4974 6741 8310 9646
0986 2932 5170 6852 8378 9722
1233 3235 5194 6932 8453 9876
1337 3455 5262 7141 8625 9944
1393 3561 5271 7285 8647 9947
1555 3610 5321 7294 8690
1570 3638 5326 7425 8713

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 726443
2nd Prize Rs.7000/- 53312
3rd Prize Rs.3500/-
00396 10813 25803 47423 54128
66110 69468 84841 87743 92411
4th Prize Rs.200/-
1297 1864 3089 3156 4517
5008 5124 7056 9184 9790
5th Prize Rs.100/-
1374 5050 6362 6844 6949
7093 7159 9236 9273 9889
6th Prize Rs.50/-
0036 1178 2833 4979 6576 8326
0107 1232 2850 5032 6629 8387
0236 1238 3014 5236 6873 8394
0241 1286 3161 5244 7052 8422
0250 1457 3189 5441 7356 8725
0387 1537 3202 5626 7424 8835
0402 1539 3291 5675 7439 8951
0421 1682 3369 5683 7457 9126
0428 1710 3441 5809 7626 9167
0466 1817 3663 5860 7706 9313
0608 2065 3949 6034 7722 9442
0627 2345 4162 6072 7733 9579
0628 2391 4216 6172 7761 9630
0659 2405 4503 6326 7907 9691
0716 2653 4742 6360 7963 9846
0918 2661 4817 6432 8206
1083 2767 4975 6456 8252

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 636222
2nd Prize Rs.7000/- 22033
3rd Prize Rs.3500/-
06186 17866 21990 24579 30586
33926 60223 61540 84664 97997
4th Prize Rs.200/-
0242 1507 3452 4136 6908
7093 7453 9147 9422 9835
5th Prize Rs.100/-
3512 3721 5193 5564 6715
8386 8492 8664 8827 8950
6th Prize Rs.50/-
0031 1861 3144 5028 6963 8543
0052 1956 3513 5039 6968 8567
0166 2026 3576 5067 7059 8732
0234 2036 3582 5382 7126 8745
0246 2100 3584 5544 7162 8810
0694 2124 3638 5655 7231 9084
0734 2237 3706 5669 7247 9087
0887 2351 3876 5749 7430 9177
0977 2413 4050 6009 7856 9180
1013 2457 4278 6147 7976 9373
1030 2517 4606 6307 8120 9547
1068 2739 4677 6362 8162 9574
1190 2831 4721 6396 8171 9633
1390 2850 4773 6466 8307 9713
1546 2991 4818 6564 8407 9972
1581 2993 4953 6641 8408
1795 3114 5017 6691 8451

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 455218
2nd Prize Rs.7000/- 51699
3rd Prize Rs.3500/-
16801 25006 25865 32341 36282
52946 54444 76929 81931 83534
4th Prize Rs.200/-
0708 1876 2339 3660 4058
6015 7517 7716 8280 8356
5th Prize Rs.100/-
0626 1675 3042 3147 3802
4269 5582 5843 8907 9773
6th Prize Rs.50/-
0024 1294 3397 4844 6351 7720
0164 1721 3469 4906 6357 7985
0185 1750 3555 4951 6421 8538
0252 1933 3574 5059 6508 8637
0317 1950 3643 5231 6605 8700
0451 2008 3649 5241 6766 8713
0460 2181 3668 5250 6840 8757
0611 2219 3736 5287 6849 8770
0764 2350 3806 5583 6960 8845
0773 2667 3896 5710 7015 8968
0830 2904 3961 5790 7115 8971
0953 3095 4029 5991 7125 9074
1031 3203 4062 6010 7283 9200
1190 3322 4306 6027 7298 9484
1191 3346 4465 6088 7329 9832
1193 3364 4689 6231 7490
1198 3393 4755 6319 7551

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 883141
2nd Prize Rs.7000/- 28266
3rd Prize Rs.3500/-
00442 10269 57245 61263 76496
78127 88724 89728 94769 99654
4th Prize Rs.200/-
1367 1933 2522 3418 3580
4088 4378 4772 7398 9416
5th Prize Rs.100/-
1406 2621 3321 3939 5094
5267 5331 7698 8654 9686
6th Prize Rs.50/-
0063 2668 4030 5074 6514 7906
0263 2755 4056 5122 6555 7912
0413 2789 4061 5218 6581 8115
0567 2890 4247 5285 6651 8179
0600 2923 4253 5342 6865 8289
0661 2947 4290 5381 6891 8703
0944 3183 4545 5464 6895 8874
0999 3293 4578 5701 6972 8945
1290 3495 4641 5704 6973 9381
1439 3549 4667 5800 7055 9423
1652 3642 4738 5842 7238 9510
1658 3733 4760 5960 7295 9674
1788 3746 4784 6036 7338 9680
1790 3767 4844 6074 7502 9721
1824 3811 4951 6165 7572 9841
2303 3874 4966 6363 7770
2520 3922 4982 6469 7878

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 153509
2nd Prize Rs.7000/- 75866
3rd Prize Rs.3500/-
18525 29476 42229 42953 53176
64213 75225 86432 97158 97724
4th Prize Rs.200/-
0179 0348 0439 1948 2638
4168 6568 8805 9076 9629
5th Prize Rs.100/-
3031 3217 3596 3793 4415
6135 6570 8243 8951 9259
6th Prize Rs.50/-
0041 2073 3276 5201 7945 9078
0177 2143 3376 5309 7955 9123
0293 2213 3455 5430 8048 9127
0420 2242 3569 5517 8063 9182
0588 2266 3698 5602 8237 9273
0660 2309 3894 6264 8240 9275
0795 2311 3918 6355 8398 9277
0842 2465 4132 6396 8435 9280
1033 2552 4212 6737 8436 9356
1135 2850 4256 6994 8476 9433
1293 2896 4335 7054 8484 9615
1334 2935 4399 7066 8551 9791
1438 3071 4516 7312 8731 9917
1548 3077 4601 7492 8841 9932
1689 3173 5025 7565 8978 9956
1907 3201 5113 7686 9004
1927 3260 5167 7896 9075

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 139226
2nd Prize Rs.7000/- 74831
3rd Prize Rs.3500/-
17287 17683 28523 39652 41962
52489 52968 63951 85427 96552
4th Prize Rs.200/-
1287 1356 2091 4437 4977
5078 5942 8664 9375 9500
5th Prize Rs.100/-
1430 1710 2509 2821 3348
3433 7863 8136 8914 9921
6th Prize Rs.50/-
0259 1379 2663 4714 6445 7977
0293 1578 2867 4824 6648 8036
0550 1699 2952 4901 6726 8182
0591 1735 3063 4978 6788 8369
0604 1910 3099 5016 6821 8588
0678 1953 3110 5089 6838 8700
0890 2034 3151 5096 6897 8867
0973 2127 3452 5357 7011 8972
1003 2295 3574 5377 7047 9012
1043 2312 3711 5511 7065 9042
1080 2444 3791 5513 7157 9093
1135 2500 4100 5683 7541 9243
1144 2564 4184 5940 7582 9402
1171 2578 4191 6049 7623 9415
1222 2610 4455 6061 7726 9648
1312 2636 4568 6192 7879
1315 2637 4600 6381 7924

# విజిలెన్స్ విచారణ మధ్యంతర నివేదిక వివరించిన డైరెక్టర్ జనరల్

## రేపు జస్టిస్ పిసి ఘోష్ బహిరంగ విచారణ

### అదేరోజు మాజీ ఇఎన్‌సి మురళీధర్‌ను మరోమారు ప్రశ్నిస్తారు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై విజిలెన్స్ రూపొందించిన మధ్యంతర నివేదికను విజిలెన్స్ డిజి సివి ఆనంద్ సోమవారం జస్టిస్ పిసి ఘోష్ కమీషన్ ముందు హాజరై వివరించారు. మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటు, అన్నారం బ్యారేజి బుంగలు, సుందిళ్ల లీకేజి, పంపుహౌజ్‌ల మునక వంటి వైఫల్యాలపై విజిలెన్స్ డిజి రాజీవ్‌రతన్ నాయకత్వంలో విచారణ జరిపి మధ్యంతర నివేదికను అసెంబ్లీకి ఇచ్చారు. ఏప్రిల్9న ఆయన గుండెపోటుతో మృతిచెందడంలో విజిలెన్స్ తుది నివేదిక వెలుగుచూడలేదు. రాజీవ్ రతన్ శాసనసభలో సమర్పించిన మధ్యంతర నివేదికతోపాటు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వివిధ మేడిగడ్డ అన్నారం నుంచి మొదలు కొని హైదరాబాద్ ఇఎన్‌సి ఆఫీస్ వరకు సోదాలు జరిపి స్వాధీనం చేసుకొన్న ఫైళ్ళు ఇవ్వాలని జూన్ నెల నుంచి పిసిఘోష్ కమీషన్ కోరుతున్నది. విజిలెన్స్ విభాగం మధ్యంతర నివేదిక కోసం జ్యుడిషియల్ కమీషన్ చేసిన అభ్యర్థనలపై నీటిపారుదలశాఖ స్పందించకపోవడంతో కమీషన్ వాటి కోసం ప్రభుత్వంకు లేఖ రాసింది. దీనితో ప్రభుత్వం ఆదేశాలమేరకు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పై సమగ్ర విచారన జరిపిన పలు అంశాలను వివిధ ఆఫీసుల నుంచి స్వాధీనం చేసుకున్న ఫైళ్ళ ఫోటోకాపీలను మాత్రమే జస్టిస్ పిసిఘోష్ ముందుకు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజి సివి ఆనంద్ తీసుకొచ్చారు. రాజీవ్ రతన్ మరణించడంతో అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్ సివి ఆనంద్‌కు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌గా అదనపు బాధ్యతలు ఇవ్వడం జరిగింది. అదనపు బాధ్యతలు కలిగిన హోదాతో ఆనంద్ విచారణకు సంబంధించిన అంశాలను పిసిఘోష్‌కు వివరించారు. మధ్యంతరనివేదిక కూడా జస్టిస్‌కు అందజేశారు. మరింత అదనపు సమాచారం కోసం ఆనంద్‌ను జస్టిస్ అడిగారు. పిసిఘోష్ కమీషన్ బుధవారం బహిరంగ విచారణతోపాటు, మాజీ ఇఎన్‌సి మురళీధర్‌ను మరోమారు ప్రశ్నించే అవకాశం ఉంది. జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ రాష్ట్రప్రభుత్వంకు మే 1న మధ్యంతర నివేదిక అందజేసింది. నీటిపారుదలశాఖ బ్యారేజిల మరమ్మతులు ఇరత నిర్వహణ ప్రక్రియలనలు నీటిపారుదలశాఖ అధికారులకు సూచించారు. అయితే జస్టిస్ పిసిఘోష్ కమిటీ నిపుణులుగా వ్యవహరించిన సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రిసెర్చ్‌స్టేషన్ బృందం సూచనలు పాటిస్తూ మేడిగడ్డ అన్నారం సుందిళ్ళ ఇరత పంపింగ్ స్టేషన్‌లో మర్మమత్తులు చేపట్టడంతో సిడబ్ల్యుసి, ఎన్‌డిఎస్‌ఏ అధికారులు రాష్ట్రప్రభుత్వ వైఖరీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రనీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ముందే సిడబ్ల్యుసి, ఎన్‌డిఎస్‌ఏ అధికారులు ,నిపుణుల కమిటీ నాయకులు చంద్రశేఖర్ అయ్యార్ తీవ్రంగా రాష్ట్ర అధికారులకు క్లాస్ తీసుకున్నారు. దీనితో ఎన్‌డిఎస్‌ఏ అధికారులు కూడా తుది నివేదిక ఇవ్వడానికి పెద్దగా ఆసక్తి చూపడంలేదు.



## కజకిస్థాన్-తెలంగాణ మధ్య ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి కృషి

### కజకిస్థాన్ కాన్సుల్ నవాబ్ మీర్‌నాసిర్ అలీఖాన్ కీలక సమావేశం

**హైదరాబాద్ (పంజాగుట్ట), ఆగస్టు 19, ప్రభాతవార్త:** కజకిస్తాన్, తెలంగాణ మధ్య ఆర్థిక సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కజకిస్తాన్ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్‌నాసిర్ అలీఖాన్ సోమవారం జూబ్లీహిల్స్‌లో కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ మహేశ్వరంలోని బీటీఆర్ గ్రీన్స్...మ్యాక్ ప్రాజెక్ట్‌లో కజకిస్తాన్‌కు చెందిన ఆస్తానా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ బోర్డ్ చైర్మన్ యూసుఫ్‌అల్లాదర్‌తో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూసుఫ్ అల్లాదర్ ఆస్తానా అంతర్జాతీయ విమానాశ్రయం వివిధ దేశాల్లో 12 విమా నాశ్రయాలు నిర్వహిస్తున్న టెర్మినల్ హోల్డింగ్స్ యుఎఇ కార్యాలయాలపై సంక్షిప్తంగా వివరించారు. జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రదీప్ పనికర్, ఏరా అండ్ కార్గో చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ అశోక్‌కుమార్ దేశాదేశాల్లో తమ కార్యకలాపాలు తెలిపారు. హైదరాబాద్ ఇండియా కజకిస్తాన్‌లోని ఆస్తానా మధ్య నేరుగా విమానాలు నడిపే అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ ఓవెన్, యుఎఇ కాన్సుల్ జనరల్ ఆరిఫ్, మధ్యప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ మొయినుద్దీన్, కెనడా ట్రేడ్ కమిషనర్ విక్రమ్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.


## శంషాబాద్ విమానాశ్రయంలో కుండపోత

### పది నిమిషాల్లో 17 మి.మీ. వర్షపాతం నమోదు

**శంషాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** హైదరాబాద్ విమానాశ్రయంలో సోమవారం మధ్యాహ్నం కుండపోత వర్షం కురిసింది. మధ్యాహ్నం ఒంటి గంట 10 నిమిషాలకు ప్రారంభమై దాదాపు 50 నిమిషాలపాటు కురిసింది. ఈ వ్యవధిలో శంషాబాద్ విమానాశ్రయం పరిధిలో దాదాపు 35.2 మి.మీ వర్షపాతం నమోదు కాగా అందులో 17మి.మీ వర్షపాతం కేవలం 10 నిమిషాల్లోనే కురిసింది. టెర్మినల్‌లో ఒక ప్రదేశంలోకి నీరు ప్రవేశించగా ఎయిర్‌పోర్ట్ అధికారులు అప్రమత్తమై వెంటనే పైకప్పును తనిఖీ చేసి పైకప్పులో ఎటువంటి లీకేజీ లేదా నిర్మాణపరమైన సమస్యలు లేకుండా తగినచర్యలు తీసుకున్నారు. టెర్మినల్‌లోకి ఈ స్ప్లేజ్ మళ్లీ జరగకుండా చూసుకోవడానికి సంబంధిత బృందం సాంకేతిక నిపుణులతో చర్యలు చేపట్టింది. కేవలం పది నిమిషాల వ్యవధిలో 17మి.మీ వర్షపాతం నమోదు కావడం ఒక రికార్డుగా మారింది.


# ఆమె డైరీలో చిరిగిన పేజీ..

## వైద్యురాలిపై హత్యాచార ఘటనలో కొత్త కోణం





**కోల్‌కతా, ఆగస్టు 19:** పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జి కార్ మెడికల్ కాలేజీలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన యావత్ దేశాన్ని ఉలికిపాటుకు గురిచేసింది. పనిచేస్తున్న చోటే అత్యంత పాశవికంగా ఆమెపై అఘాయిత్యం జరిగిన తీరు ప్రతి హృదయాన్ని మెలిపెడుతోంది. ఈ ఘటనకు సంబంధించి తాజా మరో విషయం వెలుగులోకి వచ్చింది. తమ కుమార్తె డైరీలో ఓ పేజీ చిరిగి ఉందని బాధితురాలి తండ్రి చెబుతున్నారు. 'మా అమ్మాయి బ్యాగులో ఎప్పుడూ పర్సనల్ డైరీ ఉంటుంది. దాన్ని మేం ఎప్పుడూ చదవలేదు. హాస్పిటల్‌కి వచ్చాక తను రోజూ మాతో అన్ని విషయాలు పంచుకుంటుంది. ఘటన తర్వాత తన డైరీని చూస్తే అందులో ఓ పేజీ కొంత చిరిగి ఉంది. ఇందుకు సంబంధించిన ఫొటో నా వద్ద ఉంది' అని బాధితురాలి తండ్రి ఓ జాతీయ మీడియాకు వెల్లడించారు. అయితే అందులో ఏముందనే విషయాన్ని బయటపెట్టేందుకు ఆయన నిరాకరించారు. ఆ విషయాలను బహిరంగంగా చర్చించవద్దని సిబిఐ తమకు సూచించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా వైద్యురాలి పోస్ట్‌మార్టంనివేదిక గురించిన మరిన్ని వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. ఆమె శరీరంపై 14 చోట్ల గాయాలున్నాయని శవపరీక్షలో గుర్తించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. బలవంతంగా లైంగిక చర్య జరిగిన ఆనవాళ్లు ఉన్నాయని, దీని కారణంగా ఆమె వ్యక్తిగత అవయవాల వద్ద లోతైన గాయం జరిగినట్లు ఆ నివేదికలో ఉంది. ఊపిరితిత్తుల్లో అధిక మొత్తంలో రక్తస్రావం జరిగినట్లు పోస్ట్‌మార్టంలో గుర్తించారు. ఘటన సమయంలో ఆమె నిందితుడితో శక్తిమేరకు పోరాడి ఉంటుందని వైద్యులు పోస్ట్‌మార్టం నివేదికలో పేర్కొన్నారు. నిందితుడు సంజయ్‌రాయ్‌కి వైద్యపరీక్షలు నిర్వహించినపుడు అతడి శరీరంపై గోళ్లతో రక్కిన గుర్తులు కనిపించాయట. బాధితురాలి మృతదేహాన్ని పరిశీలించగా ఆమె గోళ్లలోని చర్మం, రక్త నమూనాలు నిందితుడి నమూనాలతో సరిపోలినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారిక వర్గాలు వెల్లడించినట్లు సదరు మీడియా కథనాలు పేర్కొన్నాయి. బాధితురాలు గాఢ నిద్రలో ఉన్న సమయంలో నిందితుడు ఈ దాడికి పాల్పడి ఉంటాడని ఆ నివేదికలో వెల్లడించినట్లు తెలుస్తోంది. మరోవైపు, వైద్యురాలి మృతదేహాన్ని తొలిసారి చూసిన ఓ సాక్షి మీడియాతో మాట్లాడారు. సెమినార్ హాల్‌లోని పోడియం వద్ద ఆమె విగతజీవిగా కనిపించింది. ఒంటిపై కుర్తా చిందరవందరగా చిరిగిపోయింది. ట్రౌజర్స్ కనిపించలేదు. మెడ నుంచి మోకాలి వరకు నీలం రంగు బెడ్‌షీట్ కప్పి ఉంది. ఆమె ల్యాప్‌టాప్, నోట్‌బుక్, సెల్‌ఫోన్, వాటర్‌బాటిల్ పక్కనే ఉన్నాయి అని ఆ సాక్షి ఓ జాతీయ మీడియాకు వివరించారు. సెమినార్ హాల్‌లో విశ్రాంతి తీసుకునేందుకు వచ్చిన ఆమె ఒంటరిగా ఉందని గ్రహించి నిందితుడు ఈ దారుణానికి పాల్పడి ఉంటాడనే అనుమానాలు వ్యక్తమవతున్నాయి.



## వయనాడ్ బాధితులకు బొండాడ ఇంజినీరింగ్ లిమిటెడ్

# రూ. 25 లక్షలు ఆర్థికసాయం

### కేరళ సిఎంకు అందజేసిన చైర్మన్ రాఘవేంద్రరావు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలోని బాధితులను ఆదుకోవడానికి బొండాడ ఇంజనీరింగ్ లిటిమెటెడ్ సంస్థ భూరీ విరాళం ప్రకటించింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కి సీఎంఆర్‌ఎఫ్ కింద రూ. 25లక్షలను విరాళంగా ప్రకటించింది. మౌలిక సదుపాయాల రంగంలో విశేష కృషి చేస్తున్న బొండాడ ఇంజనీరింగ్ లిమిటెడ్ 2012లో బొండాడ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఏర్పాటైన సంస్థ.. ఆ తరువాత బొండాడ ఇంజనీరింగ్ లిమిటెడ్ పేరుతో తన కార్యకలాపాలను కొనసాగిస్తోంది. సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ (సీఎస్ఆర్)లో భాగంగా వాయనాడ్ బాధితులను ఆదుకోవడం కోసం రూ. 25 లక్షలను కేరళ సీఎంఆర్‌ఎఫ్‌కి అందజేసినట్టు సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ రాఘవేంద్ర రావు బొండాడ తెలిపారు. కేరళ రాష్ట్రంలోని వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన దుర్ఘటనతో బాధితుల బాధలు మాటల్లో చెప్పలేనివన్నారు. ఈ ప్రమాదంలో అనేక మంది మరణించారని చాలా మంది గాయపడ్డారని తెలిపారు. ఈ దుర్ఘటనలో నష్టపోయిన వారికి తీరని నష్టం జరిగిందన్నారు. ప్రజలు ఇప్పుడు పడుతున్న బాధలను తాను ఊహించగలనని.. చాలా బాధేస్తుందన్నారు. ఈ ప్రమాదంతో తమకి ఇష్టమైన వారిని కోల్పోయిన వారికి తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలుపుతున్నట్టు చెప్పారు. ప్రమాదంలోని బాధితులకి జీవితాలను, జీవనోపాధి పునర్‌నిర్మించడానికి తమ వంతుగా రూ. 25 లక్షల ఆర్థికసాయం చేస్తున్నట్టు తెలిపారు.

# ఆర్టీసీ బస్సులో మహిళ ప్రసవం



బస్సులో ప్రసవం అయిన మహిళ

**వనపర్తి రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** గద్వాల నుండి వనపర్తికి వెళ్లే పల్లె వెలుగు బస్సులో ఓ గర్భిణి ప్రసవించింది. నంబర్ 2543 కండక్టర్ జి భారతి ఈ 153073 వనపర్తికి 15 కిలో మీటర్ల దూరంలోని నాసహళ్లి గ్రామం వద్ద నిండు గర్భిణి సంధ్యకు సడన్‌గా పురిటి నొప్పులు రాగా కండక్టర్ వెంటనే ఈ విషయాన్ని డిపో మేనేజర్‌కి తెలిపింది. మేనేజర్ సూచనల ప్రకారం బస్సు ఆపించి బస్సులో ఎవరైనా ట్రీట్‌మెంట్ తెలిసిన వారు ఉన్నారా అని కనుక్కొని అని అడిగింది. ఒక సిస్టర్ ఉందని తెలుసుకొని ఆమె సహాయంతో మగవారిని బస్సు నుండి దించేసి బస్సులోనే ఆ గర్భిణికి డెలివరీ చేయగా ఒక ఆడశిశువు పుట్టింది. తల్లి కూతుర్లు ఇద్దరు ఆరోగ్యంగా ఉన్నారు. వెంటనే కండక్టర్ 108 కి ఫోన్ చేయగా అంబులెన్స్ సిబ్బంది వచ్చి వారిని వనపర్తి ఆస్పత్రికి తరలించారు. గర్భిణీకి చేసిన సాయంపై ప్రయాణికులు, ఊరి ప్రజలు ఆర్టీసి సిబ్బందిని కండక్టర్‌ని ప్రత్యేకంగా అభినందించారు.

# దుర్గకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాసట

## బాలికకు అన్ని విధాలా అండగా నిలవాలని కలెక్టర్‌కు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 19:** తల్లి ఆత్మహత్యతో ఒంటరిగా మిగిలిపోయిన బాలిక దుర్గకు అన్ని విధాలా అండగా నిలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. నిర్మల్ జిల్లా తానూర్ మండ లం బేల్‌తరోడా గ్రామానికి చెందిన ఒంటరి మహిళ మేర గంగామణి(36) శనివారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఆమె ఏకైక కుమార్తె దుర్గ(11) అనాథగా మిగిలింది. తల్లి అంత్యక్రియలకు డబ్బులేక పోవడంతో దుర్గ భిక్షాటన చేసింది. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించారు. బాలికకు విద్యా,వైద్య ఇతర అవసరాలకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్‌ను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశం మేరకు బాలికకు ఉచిత విద్య అందించేందుకు గురుకుల పాఠశాలలో చేర్చుతామని కలెక్టర్ వెల్లడించారు. వైద్య,ఇతర సమస్యలేమైనా ఉంటే వాటిని వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.

**అనాథకు అండగా నిలిచిన మంత్రి కోమటిరెడ్డి, రూ.లక్ష ఆర్థిక సాయం**

అనాథగా మారిన చిన్నారి దుర్గకు తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆండగా నిలిచారు. నిర్మల్ జిల్లాలోని తానూర్ మండలం బెల్ తారోడాకు చెందిన దుర్గ తల్లిదండ్రులను కోల్పోయింది. దుర్గకు తమ ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా రూ.లక్ష సాయం చేశారు. ఈ నగదును స్తానిక అధికారుల చేత దుర్గకు అందజేశారు. దుర్గ చదువు పూర్తయ్యేంత వరకు ఆమెకు అండగా ఉంటానని కోమిరెడ్డి హామీ ఇచ్చారు. చిన్నారికి ఇల్లు కూడా సమకూరుస్తానని చెప్పారు. ఖర్చులకు ప్రతి నెల డబ్బులు పంపుతానని తెలిపారు. త్వరలోనే కలుస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బాలికకు వీడియో కాల్ చేసి ధైర్యం చెప్పారు.

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్

2008 HMDA చట్టం యొక్క 15(3) సెక్షన్ క్రింద బహిరంగ ప్రకటన
(ప్రభుత్వ మెమో నం.14513/Plg.I(1)/2023, తేది: 07.10.2023)

G.O.Ms.No.288, MA & UD, తేది: 03.04.2008 ప్రకారం, ప్రభుత్వంచే ఆమోదింపబడి, సంబంధిత మాస్టర్ ప్రణాళికలో చేర్చబడటానికి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఉండటానికి మరియు సర్క్యులేషన్ నెట్‌వర్క్ అభివృద్ధికి HMDA ప్రాంతంలో (1) కొత్త రోడ్ (మిస్సింగ్ లింక్) HMDA మెట్రోపాలిటన్ కమిషనర్‌కు ఈ క్రింది డ్రాఫ్ట్ మార్పు చేయుడానికి HMDA చట్టం 2008 (2008 యొక్క చట్టం నం.8) యొక్క సెక్షన్ 15 యొక్క సబ్-సెక్షన్ (1)చే సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ప్రతిపాదించడమైనది.
G.O.Ms.No.288, MA & UD, తేది: 03.04.2008 ప్రకారం ఆమోదింపబడిన రంగారెడ్డి జిల్లా, గండిపేట (మం), పుప్పాలగూడ (గ్రా) యొక్క సర్వే నం.లు 454/1, 197, 198, 440, 441, 392, 394, 395, 391, 413, 414, 415, 416, 447, 429, 439, 443, 444, 437, 445, 360, 362, 363 & 364 (ప్రస్తుతం ఉన్న 9m వెడల్పు బురద రోడ్ మరియు బల్కాపూర్ నాలా) ద్వారా వెళుతున్న (కారిడార్ నం.39B కారిడార్ నం.39Cతో) ORR సర్వీస్ రోడ్‌కు కనెక్టింగ్ "ది వ్యూ రెసిడెన్సెస్ హిల్స్, పుప్పాలగూడ టు అపర్ణాస్ ఎలిగ్గిర్ రోడ్" నుండి 0.95 కిమీ. యొక్క పొడవుతో (మిస్సింగ్ లింక్) ఒక కొత్త 30.0 మీటర్ల రోడ్ చేర్చడానికి ప్రతిపాదన.
పై సంబంధిత వివరాలు, వెబ్‌సైట్‌లు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// అందుబాటులో ఉన్నాయి. ఏ వ్యక్తి లేదా సంస్థ నుండైనా సదరు ప్రతిపాదనలకు అభ్యంతరాలు/సూచనలు పరిగణింపబడతాయి. వారు వారి అభ్యంతరాలు/సూచనలను రాతపూర్వకంగా MC, HMDA వారికి గానీ లేదా ప్రిన్సిపల్ సెక్రటరీ, MA & UD డిపార్టుమెంట్, తెలంగాణ సెక్రటేరియట్, హైదరాబాద్ వారికి గానీ ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి (15) పదిహేను రోజులలోపుగా దాఖలు చేయవచ్చును.
సం/- మెట్రోపాలిటన్ కమిషనర్, డైరెక్టర్ ప్లానింగ్-II, HMDA తరపున
DIPR.No.3022-PP/CL/Advt/1/2024-25, తేది: 19.08.2024

# తమ్ముళ్లకు రాఖీలు కట్టి తనువు చాలించింది

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువతి మృతి

**నర్సింహులపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త:** పురుగుల మందు తాగి మృత్యువుతో పోరాడుతున్న ఓ యువతి ఆఖరి సారిగా తన తమ్ముళ్లకు రాఖీలు కట్టి తనువు చాలించిన విషాద ఘటన మహబూబాబాద్ జిల్లాలో జరిగింది. రాఖీ పౌర్ణమి రోజు తమ్ముడికి రాఖీ కట్టాలనే కోరిక తీరకుండానే తాను చనిపోతానేమో అనుకున్న ఆ యువతి తన తోడబుట్టిన తమ్ముడితో పాటు వరసకు తమ్ముడైన పెదనాన కొడుకుకు కూడా రాఖీపౌర్ణమికి రెండు రోజుల ముందే రాఖీలు కట్టింది. ఆ తెల్లవారే ఆదివారం రోజు ఆ యువతి తుదిశ్వాస విడిచింది. ఈ విషాద ఘటన పలువురిని కంటతడి పెట్టించింది. వివరాలిలా ఉన్నాయి. ఆకాతాయిల వేధింపులతో పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహబూ బాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలం లాలితండాకు చెందిన ఓ యువతి (17) కోదాడలో పాలిటెక్నిక్ చదువుతోంది. ఖమ్మంకు చెందిన ఓ యువకుడు తనను ప్రేమిస్తున్నానని వేధింపులకు గురిచేస్తుండడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక కుమిలిపోయిన ఆ యువతి చివరకు పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.

ఈ సమాచారం అందుకున్న ఆమె కుటుంబ సభ్యులు వెంటనే యువతిని ఆసుపత్రిలో చేర్పించారు. తన పరిస్థితి సీరియస్‌గా ఉందని అర్థం చేసుకున్న ఆ యువతి ఆ పరిస్థితిలో కూడా రాఖీ పౌర్ణమి గురించి ఆలోచించింది. తన తమ్ము డికి రాఖీ కట్టకుండానే కన్ను మూ స్తానేమో అనుకుంది. తమ్ముడికి రాఖీ కట్టాలన్న తన కోరికను తన వాళ్లకు చెప్పుకుంది. అక్కను చూసేందుకు ఆసుపత్రికి వచ్చిన తన తమ్ముడితో పాటు తన పెదనాన కుమారుడికి కూడా శనివారం రాఖీలు కట్టింది, తమ్ముడిని దగ్గరకు తీసుకొని ముద్దాడింది. మృత్యువుతో పోరాడుతూ అలసిపోయిన ఆ యువతి ఆ తెల్లవారే కన్ను మూసింది.

# అదనపు ఎస్పీ భుజంగరావుకు 15 రోజుల మధ్యంతర బెయిల్

## చంచల్‌గూడ జైలు నుంచి విడుదల



### ఫోన్ ట్యాపింగ్ కేసు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి ఐదు నెలలుగా చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్న అదన పు ఎస్పీ భుజంగరావుకు నాంపల్లి కోర్టు సోమవారం 15 రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్యంతో బాధపడుతున్న తాను వైద్య పరీక్షలతో పాటు వైద్య సేవలు పొందేందుకు వీలుగా 15 రోజుల మధ్యంతర బెయిల్ ఇవ్వా లని భుజంగరావు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన నాంపల్లి కోర్టు దీనికి సాను కూలంగా స్పందించింది. మధ్యంతర బెయిల్ సమయంలో హైదరాబాద్ విడిచి వెళ్లరాదని కోర్టు ఆదేశించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు కీలక నిందితుడు గా వున్నారు. ఈ ఏడాది మార్చి 23వ తేదీన ఆయన అరెస్టయ్యారు. ఈ కేసులో అరెస్టయిన మిగతా నిందితులు దుగ్యాల ప్రణీత్ రావు, అదనపు ఎస్పీ తిరుపతన్న, టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావులు కూడా చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్నారు. కాగా కోర్టు ఆదేశాల మేరకు చంచల్‌గూడ జైలు అధికారులు భుజంగ రావును సోమవారం సాయంత్రం జైలు నుంచి విడుదల చేశారు.

# జూనియర్ ఆర్టిస్ట్ అనురాధ హత్య

## పరారీలో భర్త శివరామయ్య

### హత్య కేసు నమోదు చేసిన పోలీసులు

**షాద్‌నగర్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** చిత్ర పరిశ్రమలో జూనియర్ ఆర్టిస్టుగా పనిచేసిన 36 సంవత్సరాల మహిళను అతని భర్త గొంతునులిమి చంపాడు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని మల్లికార్జున కాలనీకి చెందిన మద్దూరి అనురాధ (36) హత్యకు గురైనట్లు పట్టణ సీఐ విజయ్‌కుమార్ మీడియాకు తెలిపారు. మల్లికార్జున కాలనీలో నివాసం ఉంటున్న మద్దూరి అనురాధ, శివరామయ్య, దంపతులు తరచుగా గొడవ పడే వారని వివరించారు. చిత్రపరిశ్రమలో జూనియర్ ఆర్టిస్టుగా పనిచేసిన అనురాధపై భర్త శివరామయ్య అనేక అనుమానాలు వ్యక్తం చేసేవాడని ఈ విషయంలో అనేక గొడవలు జరిగేవని కూతురు నందిని ఇచ్చిన దరఖాస్తులో పేర్కొన్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటల సమయంలో కూతురు నందినికి ఫోన్ వెళ్లిందని తల్లి అనురాధ ఆత్మహ్య ఏసుకన్నట్టు తండ్రి ఫోన్ చేశాడని, బంధువుల అందరూ వచ్చి చూసే వరకు తన తండ్రి శివరామయ్య లేదని పేర్కొన్నారు. ఫ్యాన్‌కు చీర కట్టి ఉందని శవం మాత్రం బెడ్ రూంలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అయితే అనుమానం వచ్చిన కుటుంబ సభ్యు లు ఆమె మృతదేహాన్ని పరిశీలించగా గొంతు నిలిమి చంపిన ఆనవాళ్లు కనిపించాయని పేర్కొన్నారు. ఈనికి తన తండ్రి శివరామయ్య కారణమని తల్లిని హత్య చేసినట్టు కూతురు నందిని పోలీసులకు ఫిర్యాదు చేయగా, హత్య కేసు నమోదుచేసి దర్యాప్తు జరుగుతున్నట్లు సిఐ తెలిపారు.

**SALE PROCLAMATION - CUM - E-Auction**

**GOVERNMENT OF INDIA, MINISTRY OF FINANCE, DEPARTMENT OF FINANCIAL SERVICES**
**DEBTS RECOVERY TRIBUNAL-2 AT HYDERABAD**
**1st Floor, Triveni Complex, Abids, HYDERABAD-500001. Ph:040-24756467**

RP No.2488/2017 Date: 13.08.2024

**Proclamation Of Sale Under Rules 38, 52(2) of Second schedule to the income tax act, 1961 read with the recovery of debts due to banks and financial institutions act, 1993.**

(CH 1) **Canara Bank (Syndicate Bank),** S.D.Road Branch, Secunderabad. **Certificate Holder**
(CD 1) **Sri Polepalli Surendranath, S/o. Sri Subba Rao,** Occ: Business, H.No.12-13-201, Flat No.102, Madhuri Apartments, Street No.1, Tarnaka, Secunderabad-17.
(CD 2) **Smt. Polepalli Rajeshwari, W/o. Sri Surendranath,** Occ: Housewife, H.No.12-13-201, Flat No.102, Madhuri Apartments, Street No.1, Tarnaka, Secunderabad-17.
(CD 3) **Shri Polepalli Ravindranath, S/o. Sri Subba Rao,** Occ: Business, H.No.12-13-201, Flat No.102, Madhuri Apartments, Street No.1, Tarnaka, Secunderabad-17. **Certificate Debtors**

Whereas a Recovery Certificate bearing **RP No.2488/2017 dated 14.09.2017** was issued by the **Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal-II, Hyderabad,** under Sec. 19(22) of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993.

Whereas the undersigned initiated recovery proceedings in **RP No.2488 of 2017** for recovery of **Rs.31,21,256/- (Rupees Thirty One Lakhs Twenty One Thousand Two Hundred Fifty Six Only)** with interest, costs, etc. specified in the Recovery Certificate aforesaid and the Second and Third Schedules to the Income tax Act, 1961, from the Certificate Debtors.

And whereas the undersigned has ordered the sale of the mortgaged/ attached property mentioned in the schedule annexed hereto in satisfaction of Recovery Certificate.

And whereas on the **04.10.2024** (the date fixed for sale), there will be due there under a sum of **Rs.31,21,256/- (Rupees Thirty One Lakhs Twenty One Thousand Two Hundred Fifty Six Only)** [Decree Amount] plus interest and cost payable as per Recovery Certificate issued by **Hon'ble Presiding Officer, DRT** (less amount already recovered, if any) from **Sri Polepalli Surendranath & Another.**

Notice is hereby given that in the absence of any order of postponement, the said property shall be **sold on 04.10.2024** by e-auction and the bidding shall take place through **"Online Electronic Bidding"** through the website **https://www.bankeautionwizard.com** by the Service Provider **"M/s. Antares Systems Limited", Bangalore-560079, Contact Person: Mr. B.M. Sushmitha & Contact No.: 8951944383, Mail id: sushmitha.b@antaressystems.com.**

For more details contact **V. Sandeep Kumar (Chief Manager), Canara Bank, ARM Branch, Circle Office Building, MCH No.10-3-136 & 10-3-163/A, SD Road, Marredpally, Secunderabad-500026, Mobile No.9885660606, Mail Id: cb2752@canarabank.com** for query, Inspection of Schedule Property, perusal of copies of the title deeds and latest Encumbrance Certificate to exercise due diligence and satisfy themselves about title of the property under Auction Sale.

**TERMS AND CONDITIONS**

1. The sale will be of the immovable property as mentioned in the schedule.
2. The reserve price below which the properties shall not be sold is **Rs.32,80,000/-**
3. The properties will be put for **auction on 04.10.2024 from 11:00 AM to 11:30 AM**
4. No Officer or other person, having any duty to perform in connection with this sale shall however, either directly or indirectly bid for, acquire or attempt to acquire any interest in the property sold. The sale shall be subject to the conditions prescribed in the Second Schedule to the Income Tax Act, 1961, and the income tax certificate proceedings Rules 1962, the rules made there under.
5. Bidders are advised to go through the website https://www.bankeautionwizard.com for detailed terms and conditions of auction sale, procedure and application form etc... before submitting their Bids for taking part in the e-auction sale proceedings.
6. The particulars specified in the annexed schedule have been stated to the best of the information of the undersigned but the undersigned shall not be answerable for nay error, mis-statement or omission in this proclamation
7. The highest bidder shall be declared to be the purchaser of the property provided always that he is legally qualified to bid and provided further that the amount bid by him is not less than the reserve price. It shall be in the discretion of the undersigned to decline acceptance of the highest bid when the price offered appears so clearly inadequate so as to make it inadvisable to do so.
8. The EMD to the extent of 10% reserve price shall be deposite by the bidder by **01.10.2024** either by **RTGS/ NEFT/ Funds Transfer to credit of Account No.209272434, Name of the Account: Canara bank and IFSC Code: CNRB0002752 or by Demand Draft/ Pay Order in favour of "Registrar, DRT-2, Hyderabad".**
9. The successful bidder shall have to pay 25% of the purchase consideration after adjustment of 10% EMD on being knocked down by next day i.e. by 3.00 PM in the said account as per details mentioned in Para 8 above. If the next day is Holiday or Sunday, then on next working day. Balance 75% of the purchase consideration is to be remitted within 15 days from the date of auction.
10. In addition to the above, the purchaser shall also deposit poundage fee with Registrar, DRT-2 Hyderabad @ 2% up to Rs.1000/- and @ 1% of the excess of the said amount of Rs.1000/- through DD in favour of **"Registrar DRT-2 Hyderabad".**
11. In case of default of payment within the prescribed period, the deposit, after defraying the expenses of the sale, may, if the undersigned thinks fit, shall be forfeited to the Government and the defaulting purchaser shall forfeit all claims to the property or to any part of the sum for which it may subsequently be sold. The property shall be resold, after the issue of fresh proclamation of sale.
12. Purchaser bidding for the property shall ensure to abide by the prevailing applicable laws. The property is being sold on **"As is where is"** and **"As is what is"** condition. The bidders should make their own enquiries regarding ownership, encumbrances, charges or statutory dues such as taxes etc. with respect to the property. It shall be deemed that the bidders have done their own due diligence before submitting the bids.
13. The property is being sold on **"As is where is & As is what is basis".**
14. The undersigned reserves the right to accept or reject any or all bids if found unreasonable or postpone the auction at any time without assigning any reason.

**DESCRIPTION OF IMMOVABLE PROPERTIES PUT FOR SALE**

All that Ground Floor in respect of House constructed on bearing Plot No.5 in Survey No.126 and 121/A admeasuring undivided share of land 70 sq.yards out of 155 sq.yds with a plinth area 1000 sft situated at Thokatta Village, Secunderabad Cantonment and **Bounded on: North:** Neighbours Land, **South:** 30' wide Road, **East:** Plot No.4, **West:** Neighbhours Land.

**DETAILS OF AUCTION**

| Date of Auction | Last of Bid Submission | Time of Auction | Reserve Price | 10% EMD Amout | Bid Increment Amount |
|---|---|---|---|---|---|
| 04.10.2024 | 01.10.2024 | 11:00 AM to 11:30 AM | Rs.32,80,000/- | Rs.3,28,000/- | Rs.50,000/- |

**Given under my hand & seal of this Tribunal at on this 13th day of August 2024.**

**Sd/- (Prasant Kankrania) Recovery Officer**
**Debt Recovery Tribunal-2, Hyderabad-500001.**

# ఎన్సీసీ క్యాంప్ పేరిట 13 మంది బాలికలపై లైంగిక దాడి

## చెన్నై కృష్ణగిరిలో పోలీసుల అదుపులో నిందితుడు



**చెన్నై, ఆగస్టు 19:** పశ్చిమబెంగాల్‌లో వైద్యురాలి హత్యాచారం ఘటన దేశం మొత్తం కుదిపేస్తుంటే అలాంటి సంఘటనే తమిళనాడులో చోటుచేసుకుంది. ఎన్సీసీ క్యాంప్ అంటూ నమ్మించి 13 మంది బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడారు. ఆగస్టు మొదటివారంలో చోటుచేసుకున్న ఈ ఉదంతం ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది. నాన్ తమిళర్‌కట్చి అనే రాజకీయ పార్టీకి చెందిన శివరామన్ ఇటీవల కృష్ణగిరి జిల్లాలోని ఒకప్రైవేటు స్కూలుకు వెళ్లాడు. ఆ పాఠశాలలో ఎన్సీసీ యూనిట్‌లేనప్పటికీ అక్కడ క్యాంప్ నిర్వహిస్తామని చెప్పాడు. అలా చేస్తే ఎన్సీసీ యూనిట్‌కు స్కూల్ అర్హత సాధిస్తుందని తెలిపాడు. ఎలాంటి పరిశీలన లేకుండానే ఆస్కూలు మేనేజ్‌మెంట్ క్యాంప్ పెట్టేందుకు అంగీకరించింది. ఆగస్టు ఐదునుంచి 9వ తేదీవరకూ నిర్వహించిన ఈ క్యాంప్‌నకు 41 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 17 మంది బాలికలున్నారు. అమ్మాయిలకు మొదటి అంతస్తులోని స్కూలు ఆడిటోరియం, అబ్బాయిలకు గ్రౌండ్ ఫ్లోర్‌లోను వసతి కల్పించారు. పర్యవేక్షణకు టీచర్లు లేకపోవడంతో ఇదే అదునుగా శివరామన్ 8వ తరగతి చదువుతున్న ఒక 13 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆమెతోపాటు మరో 12 మందిని లైంగికంగా వేధించాడు. బాధిత అమ్మాయిలు ఆగస్టు 9న ఈ విషయం మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకురాగా స్కూలు పరువుపోతుందనిప్రిన్సిపల్‌పోలీసులకు పిర్యాదుచేయలేదు. దీనితో బాధిత విద్యార్థినులు తల్లితండ్రులకు చెప్పడంతో వారుపోలీసులకు ఫిర్యాదుచేసారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు శివరామన్, స్కూలుప్రిన్సిపాల్ టీచర్లుసహా మొత్తం 11 మందిపై పోక్సో కేసు నమోదుచేసారు. నిందితుడు గంతలో ఇతర స్కూళ్లలోను ఇలాంటి నకిలీ క్యాంపులు పెట్టాడా లేదా అన్న కోణంలో దర్యాప్తుచేస్తున్నారు. బాధిత అమ్మాయిలకు వైద్యపరీక్షలునిర్వహించినట్లు తెలిపారు.

పొగడ్త స్నేహితులను తీసుకొస్తుంది.
నిజం చెప్పడం అంటే శత్రువులను తెచ్చుకున్నట్టే.

-జార్జి హెర్బర్ట్

# మాటలుకాదు చేతలు కావాలి

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం. మానవ జాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలనేది పాలకులతోసహా అందరికి తెలిసిందే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారి తీస్తున్నదని దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతో కాలంగా పాలకులు పదే పదే చెబుతున్నారు. దీనిని ఎలా నిరోధించాలో కూడా తెలియందిఏమీ కాదు. కానీ ఆ రక్కసిని పారద్రోలలేకపోతున్నారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసిపై పోరులో చతికిలపడిపోతున్నాడు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు. ప్రపంచవ్యాప్తంగా ఈ మత్తు సామ్రాజ్యం విస్తరించిపోతున్నది. ముఖ్యంగా గత పదేళ్లుగా పరిశీలిస్తే వేలాది కోట్ల రూపాయల విలువైన మత్తుమందులు పట్టుబడుతూనే ఉన్నాయి. ఈ మత్తు వ్యాపారం ఇప్పటికప్పుడు ప్రారంభమైంది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అంతకంతకు పెరిగిపోతున్నది. అంతర్జాతీయ హెరాయిన్ వాడకం దాదాపు రెండువేల టన్నులకు మించిందంటే పరిస్థితి ఏ స్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటి ఎనభై లక్షల మంది మైనర్లు మత్తు పదార్థాలకు అలవాటుపడినట్లు ఇటీవల కేంద్ర అధ్యయనంలో బయటపడింది. కోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించినట్లు దాదాపు 16కోట్ల మందికిపైగా మద్యానికి అలవాటుపడ్డారని, మూడుకోట్ల పది లక్షల మందివరకు గంజాయి తాగుతున్నారని, మరో రెండుకోట్ల అరవై లక్షల మందికిపైగా డ్రగ్స్‌కు అలవాటు పడ్డారని కేంద్రం నివేదికలో వెల్లడించింది. అనధికార లెక్కలు అయితే అంతకు రెట్టింపుస్థాయిలో ఉన్నట్లు చెపుతున్నారు. మారుతున్న జీవన విధానం, అధిక మొత్తంలో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంలో నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు, ఇంకొన్ని రెస్టారెంట్లు మొదలు విద్యాలయాలు, ప్రయాణ ప్రాంగణాలు, నగరాలశివార్లలోని పారిశ్రామికవాడల దాకా వ్యాపించిన ఈ దుస్సంసంస్కృతి జాతి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నది. దీనిని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. పట్టుబడిన కేసుల్లో అధికశాతం న్యాయస్థానాల్లోనే వీగిపోతున్నాయి. ఇటీవల హైదరాబాద్‌కు సంబంధించి వివిధ అబ్కారీ పోలీసు స్టేషన్లలో నమోదైన ఆరుకేసులను న్యాయస్థానం కొట్టివేసింది. వాస్తవంగా ఈ కేసుల పూర్వాపరాలు పరిశీలిస్తే అప్పట్లో తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. డ్రగ్స్ సరఫరాలో కీలక సూత్రదారి, ఎంత కాలంగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకొంటున్న కెల్విన్‌ను వ్యూహాత్మకంగా వలపన్ని పట్టుకొన్నారు. అతడిసెల్‌ఫోన్,బ్యాంకుఖాతాలు,ఆధారంగా దాదాపు అరవైమందిని విచారంచారు. ముప్పయిమందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణ సందర్భంగా కొందరు ప్రముఖులను విచారణ చేసే సందర్భంగా చేసిన హడాహుడి అంతాఇంతాకాదు. ఈ కేసులు దర్యాప్తుకు సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేకబృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు. మాదకద్రవ్యాల వ్యాపారంలోకానీ వినియోగంలో కానీ ఎంతటి వారు ఉన్నా విడిచిపెట్టే ప్రసక్తేలేదని పెద్దపెద్ద ప్రకటనలిచ్చారు. అప్పటి నుండి విచారణ జరుగుతూనే ఉంది. అందులో కొన్ని కేసులు గతంలోనే న్యాయస్థానం కొట్టివేయగా మరో ఆరు కేసులు మొన్న సరైన రుజువులు లేని కారణంగానే వీగిపోయాయి. సాక్ష్యాలు లేకపోవడమే కాదు, పాటించాల్సిన విధానాన్ని కూడ పాటించలేదని దర్యాప్తు అధికారులపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. కేసులను సమర్థవంతగా దర్యాప్తు చేసి తిరుగులేని, సాక్ష్యాలు, రికార్డులతో న్యాయస్థానాల ముందు దర్యాప్తు అధికారులు రుజువు చేయలేక పోయారనేది మరోకసారి బయటపడింది. ఇక్కడే కాదు దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల సరఫరా, వినియోగంకు చెందినకేసుల్లో అధికశాతం న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. అందుకే నేరస్తుల్లో చట్టాలన్నా అధికారులన్నా భయభక్తులు తగ్గిపోతున్నాయి. కేంద్రరాష్ట్ర పాలకులు ఆ కోణంలో ఆలోచించాలి. చట్టాలకు మరింత పదను పెట్టాలి. నేరం రుజువు అయితే జీవితకాలం జైళ్లలోనే మగ్గిపోవాల్సి వస్తుందనే భయం కల్పించాలి. ఈ మహమ్మారి పారద్రోలేందుకు నార్కోటిక్ విభాగమే కాదు స్థానిక పోలీసుల సహకారం కూడా ఎంతో అవసరం. వారి సహాయసహకారాలు లేకుండా వీటిని నిరోధించడం సాధ్యం కాదు. అందుకే స్థానిక పోలీసులను కూడా ఈ పోరులో భాగస్వామ్యం చేయాలి. వారి పరిధిలో మాదకద్రవ్యాలు పెద్దఎత్తున పట్టుబడితే వారిని కూడా బాధ్యులను చేసేవిధంగా చర్యలు ఉండాలి. ఏదిఏమైనా మానవజీవనంతో ఆటలాడుకుంటున్న ఈ మారక ద్రవ్యాలను మనం నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణల్లో చూపాల్సిన తరుణం ఇది. అంతేకాదు వీటిని నిర్మూలించే విషయంలో బాధ్యత అంతా పాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛంధసంస్థలు, ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన సమయమిది.

కోపం ఒక ఘనత అనుకొని, లాభం అనుకుని దానికి లొంగిపోయిన వారికి, అందువల్ల కలిగే కీడు అనుభవించక తప్పదు.



తిరుక్కురళ్

డబ్బులేని వారిని చట్టం శాసిస్తుంది. చట్టాన్ని ధనవంతులు శాసిస్తారు.



గోల్డ్‌స్మిత్

# ప్రజావాక్కు



## యువతకు ఉపాధి కల్పించాలి

**యువతకు** ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే దేశం ఎదుర్కొనే అతిపెద్ద సవాల్ అని ఇటీవలి రాయిటర్స్ సంస్థ అధ్యయనం తెలియచేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పెరగకపోవడం,ఆరుశాతం మంది పెరుగుతున్న ద్రవ్యోల్బణం,నాలుగు శాతంమంది పేదరికాన్ని ప్రధాన సమస్యలుగా సదరు అధ్యయనం పేర్కొంది. 2023 అక్టోబర్ నుంచి డిసెంబర్ త్రైమాసికంలో 20-24యేళ్ల మధ్య యువతలో నిరుద్యోగం 44.49 శాతానికి పెరిగిందని, మార్చి 2021 నాటి దేశవ్యాప్తంగా 9.79 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేంద్రప్రభుత్వం నివేదిక తెలియచేస్తోంది. ఇందులో ఒక్క రైల్వేలోనే 2.93 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది.ఇవికాక వివిధ రాష్ట్రాల్లో భర్తీ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలూ లక్షల సంఖ్యలోనే ఉన్నాయి. ప్రైవేట్ రంగం సృష్టించే ఉద్యోగ, ఉపాధి అవకాశాలూ తక్కువేం కాదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## అధికంగా బస్సులు నడపాలి

**విజయవాడ** నుంచి రాయాచూర్‌కు అధికంగా బస్సులు నడపాలి. ప్రస్తుతం తక్కువ సంఖ్యలో బస్సులున్నాయి. కర్ణాటక ప్రాంతమైన రాయచూర్‌లో విజయవాడ ప్రాంతం వారు స్థిరపడి ఉన్నారు. రాత్రి విజయవాడలో బయలు దేరితే, ఉదయంకల్లా రాయాచూర్‌కు చేరే అవకాశం ఉంది. ఆర్టీసి వారు ఈప్రాంతం ప్రాధాన్యతను గుర్తించి విజయవాడ నుంచి రాయాచూర్‌కు అధికంగా బస్సులు నడపాలి.

-స్నేహిత, శాంతినగర్

## జీవితాలను శాసిస్తున్న ఫోన్లు

**అన్ని పనులు** సాధ్యమైనంతవరకు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి.ఇందుకు స్మార్ట్‌ఫోన్ కారణమని చెప్పుకోవచ్చు. రోజురోజుకి సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులకనుగుణంగా సెల్‌ఫోన్ స్మార్ట్‌ఫోన్‌గా రూపాంతరం చెంది ప్రస్తుత పేద, ధనిక, పట్టణం, పల్లె అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల ప్రజలు స్మార్ట్‌ఫోన్‌ను విరివిగా వినియోగిస్తూ ఇంటి నుండే అన్ని సేవలు ఆన్‌లైన్‌లో పొందుతూ లబ్ధిపొందుతున్నారు.స్మార్ట్‌ఫోన్ వల్లగడియారాలు, టార్చి లైట్లు, రేడియో, పోస్ట్‌కార్డు వినియోగం, స్టూడియోలో ఫొటో తీయించుకోవడం వంటివి తగ్గిపోయాయి.

-సి.ఎన్.మూర్తి, అంబాజీపేట

## కూరగాయల ధరలు తగ్గించాలి

**రాష్ట్రంలో** కూరగాయాల ధరలకు రెక్కలొచ్చాయి. ఎండాకాలం ముగిసినా కూడా ధరలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. దీనివల్ల పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో భారం అవుతుంది. ఒకపక్క నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వలన జనం జేబులకు చిల్లిపడింది. ఇక కూరగాయల ధరలు కూడా పెరగడంవలన జనం తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు. ఏమి కొనాలో ఏమి తినాలో అని జంకుతున్నారు. కావునా ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై తీవ్రంగా స్పందించాలి. ధరల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలి.

-ఎస్. శేషగిరి, సికింద్రాబాద్

## పిల్లలను బడిబాట పట్టించాలి

**రాష్ట్రంలో** ఇటీవల ప్రారంభమైన బడులలో బడిఈడు వచ్చినా పాఠశాలలో చేరని విద్యార్థులను గుర్తించి అందరి సహకారంతో వారిని చేర్పించే కార్యక్రమం చాలా అవసరం. కాస్త ఆర్థిక పరిస్థితి బాగున్న కుటుంబాల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలోకూడా పరిస్థితులను మెలవించుకొని స్వయం కృషి పట్టుదలతో ఉన్నత ఫలితాలు పొందడం సాధ్యమే. ఉపాధ్యాయుల కొరత లేకుండా బోధనేతర విధులు తగ్గించి విద్యార్థులను తృప్తిచేసే విధంగా బోధన జరగాలి. తరగతిలో క్రమశిక్షణ అధిగమిస్తూ ఏకాగ్రతను భంగపరిచే వారిపై ప్రధానోపాధ్యాయులు చర్య అనివార్యం. ఈవిధంగా కృషి చేస్తే ప్రభుత్వ పాఠశాలలో ఖచ్చితంగాప్రవేశాలుపెరుగుతాయి. ఆదిశలో విద్యాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు సహకరిస్తే ఈ లక్ష్యం సాధ్యమే.

-బి.మాణిక్‌రావు, విశాఖపట్నం


## వృక్షాలను కాపాడుకోవాలి

**మనిషి** ప్రకృతి వనరులను అడ్డూఅదుపు లేకుండా కొల్లగొడుతున్న వైనంబాధాకరం. మితిమీరిన అభివృద్ధి పర్యావరణ కాలుష్యానికి కారణమవుతోంది. ఈ కాలుష్యం వల్ల భూమి వేడెక్కుతోంది.భూసారం క్షయమవడం,అడవులు క్షీణించడం, వందలాదిగా జంతు, వృక్ష జాతులు నశించిపోవడంతో పర్యావరణం హానికరంగా మారుతోంది. తాజాగా 2018 నుంచి 2022 వరకు ఈ మూడేళ్లలో దాదాపు 60 లక్షల చెట్లు వ్యవసాయ భూముల నుంచి అదృశ్యమయ్యాయని శాటిలైట్ మ్యాపింగ్ అధ్యయనం తెలిపింది. అభివృద్ధి పేరుతో సాగిస్తున్న జీవనయానం మనిషిని పతనపుటంచులలో నిలబెట్టింది. ప్రకృతి వనరులు క్రమేణా అంతరించిపోతున్నాయన్నది వాస్తవం.

-కె.రామనాథమ్, హైదరాబాద్

# ప్రజాసమస్యలకు పటిష్ట పరిష్కార వేదికలవసరం

***ప్రజాఫిర్యాదులపై లేక సమ స్యలపై అధికారుల నుండి అందిన సమాధానం ఫిర్యాదు రెండూ పరిశీలిస్తే సందేహ నివృత్తి చేసుకుని అవసరమైతే ఇరువురిని పిలిపించి విచారణ జరిపి తగు ఆదేశాలు జారీ చేస్తే కొంతవరకు బాధితులకు న్యాయం జరుగుతుంది. కాని అంత తీరిక, ఓపిక వారికి ఉండొద్దు. అది సాధ్యం కూడా కాదు. ఏదైనా ఒక సమస్యపై ఏ పౌరుడు అయినా మంత్రి దాకా వెళ్లారు అంటే అధికారి తప్పు ఉంటే శాఖా పరమైన చర్యలో లేక తీవ్రతని బట్టి ప్రాసిక్యూషన్ చర్యలు సైతం ఉండాలి. ఆ పరిస్థితి ఏర్పడితే ఏ జిల్లా అధికారి వద్ద లేక మంత్రి వద్ద క్యూలైను కాదుకదా ఏ ఒక్కరు సంప్రదించరు. అది సుపరిపాలనకి అర్థం.***



డి.వి.లక్ష్మీనారాయణ

సామాన్య ప్రజానీకం సాధారణంగా తరచుగా ఎదుర్కొంటున్న ఉమ్మడి, వ్యక్తిగత సమస్య పరిష్కారానికి పటిష్టమైన శాశ్వత పరిష్కార వేదికలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యమంత్రి దగ్గర నుంచి దిగువస్థాయి కార్పొరేటర్ లేక కౌన్సిలర్ వరకు సామాన్య ప్రజానీకం తమ సమస్యలు ఏకరువు పెడుతూ చాంతాడంత క్యూలైన్లలో నిల్చుని ఆశనిరాశల నడుం ఊగిసలాడుతున్నారు. కొత్త ప్రభుత్వం ఏదో చేస్తుందనే కొండంత ఆశ ఒకవైపు ఎవరొచ్చినా అధికారులలో బాధ్యత జవాబుదారీ లేకపోతే మన బతుకులు ఇంతేనని నిరాశ మరోవైపు బాధితులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ముఖ్యమంత్రి లేక మంత్రులు ఎన్ని సమస్యలు వ్యక్తిగతం కానివి పరిష్కారం చేయగలుగుతారు? ఏదో ఒక సమాధానం పంపి చేతులు దులుపుకుంటే చర్యలు తీసుకుంటారనే భయం ఉంటే అధికారులు కొంతవరకు జాగ్రత్తగా పరిష్కారం చేస్తారు. అది ఎంతవరకు సాధ్యం. ఇక ప్రజలు తమ సమస్యలు, సలహాలు పంపితే తప్పక నెరవేరుస్తామని తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతాపార్టీ, జనసేన పార్టీ ఈ మూడు పార్టీల ఉమ్మడి మేనిఫెస్టోలో ప్రకటించారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు ప్రాముఖ్య అంశాలను అమలు చేస్తామని కూటమి నాయకులు ప్రజలకు హామీ ఇచ్చారు. అభివృద్ధి సంక్షేమ ఫలాలు రెండు అర్హులకు చేరాలన్నా, అనర్హులకు చేరి దుర్వినియోగం కాకుండా ఉండాలన్నా పబ్లిక్ సర్వెంట్లలో బాధ్యత, జవాబుదారీ అవసరం. అందుకు కట్టుదిట్టమైన తగుచర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే ప్రజల సాధారణ సమస్యల పరిష్కారం సైతం ఎంతో ప్రాముఖ్యత కలిగిన అంశాలలో ఒకటిగా నిలిచింది. ప్రతి చిన్నసమస్య పరిష్కారం లేక న్యాయం కోసం ఎంతో వ్యయ ప్రయాసలకి ఓర్చి న్యాయస్థానాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. ఈ దుస్థితి తొలగించడానికి మండల జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతి ప్రభుత్వశాఖలో సమస్యల పరిష్కార వేదికలు ఏర్పడి అవి మొక్కుబడి కాకుండా బాధ్యత, జవాబుదారీతో క్రియాశీలకంగా పనిచేయాలి. అప్పుడు ఎన్డీయే చేయబోయే సంక్షేమం, అభివృద్ధి అనే మహాయజ్ఞ ఫలితం అర్హులకు చేరుతుంది.అలాకాకుండా సామాన్యులకు ఎంతగా ఆర్థిక సహాయం చేసినా గాని ప్రతిచిన్న సమస్యకి వేలకు వేలు ఖర్చుచేసి న్యాయస్థానాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉంటే మీరు ఇచ్చే ఆర్థిక సహాయం కోర్టుల చుట్టూ తిరగడానికి చాలదు. అధికార యంత్రాంగంలో జవాబుదారీ ఉండాలి. ఏ ఒక్క బాధితులు న్యాయం కోసం లేక సమస్య పరిష్కారం కోసం కోర్టుని ఆశ్రయిస్తే అందుకు సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలి. ప్రభుత్వమే పెద్ద పేచికోరుగా ఉండకూడదు. పబ్లిక్ సర్వెంట్లు కనిపించే దైవాలుగా, ఆపద్బాంధవులుగా ఉండాలి. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోకాయుక్త, ఉపలోకాయుక్త,విద్యుత్ వినియోగదారుల వివాదాల పరిష్కార ఫోరాలు, విద్యుత్ అంబుడ్స్‌మన్, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, రాష్ట్ర విజిలెన్స్ కమిషన్, రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంట్, సమాచార హక్కు చట్టం,చట్ట కమిషన్‌లు,వినియోగదారుల చట్టం కింద ఏర్పడిన వివాదాల పరిష్కార కమిషన్‌లు, ఇంకా ఇతరత్రా ఇలాంటి అర్ధ న్యాయస్థానాలు బాధ్యతాయుతంగా, జవాబుదారీతో, క్రియాశీలకంగా పనిచేయాలి. విగ్రహపుష్టి నైవేద్య నష్టి అన్న చందంగా ఉండకూడదు. అంతేకాక అవి పదవి విరమణ చేసి అధికారిక పదవులకోసం పాకులాడుతూ చట్టాలకు కొరివిపెట్టే వారికి కేవలం పునరావాస కేంద్రాలుగా ఉండకూడదు. వాటి పెద్దలు అధికార దుర్వినియోగానికి, చట్టాల నిర్వీర్యానికి పాల్పడినట్లు కనీస ఆధారాలుంటే బాధితులు ఎవరైనా నేరుగా క్రిమినల్ కేసు దాఖలు చేయడానికి వీలుగా ఆయా చట్టాలలో తగు సవరణలు చేయాల్సి ఉంది.




ఏ ప్రభుత్వ శాఖల్లోనూ ఏ స్థాయిలోనూ ఏ అంశంలోనూ చిన్నా పెద్ద తేడాలేకుండా ఎవరి విషయంలో అయినా గాని పబ్లిక్ సర్వెంట్లు అధికార దుర్వినియోగం, నిబంధనలకు వక్రభాష్యం, చట్టాల నిర్వీర్యం చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సి ఉంది. ఈ విషయంలో సంపన్నులు కోర్టులను ఆశ్రయించి న్యాయం పొందుతారు. మరి సామాన్యుల పరిస్థితి ఏమిటి? వారికోసం జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం తరపున ఉచిత న్యాయసలహా, న్యాయ సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఇప్పుడు న్యాయ విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతున్న లోక్ అదాలత్‌లు మాదిరి కాకుండా అధికార దుర్వినియోగం, చట్టాల నిర్వీర్యం అంశాలలో న్యాయ పోరాటానికి అయ్యేఖర్చు మొత్తం ప్రభుత్వం లేక కారకుడైన సంబంధిత పబ్లిక్ సర్వెంట్ భరించేలా అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉందని వినియోగదారుల సంఘాలు,అసంఘటిత కార్మికులు విన్నవించారు.ఆ మేరకు వారి విన్నపాలు కూటమి నాయకులు ఏమేరకు పరిశీలించారో తెలియాల్సి ఉంది. కాగా ప్రజా సమస్యలు ఏవైనా అవి ఉమ్మడి సమస్యలుగాని లేక వ్యక్తిగత సమస్యలు కాని పెద్ద మొత్తం డబ్బుకి సంబంధించిన అంశాలైతే సహజంగా కాలయాపన జరుగుతుంది. అది ఏ ఒక్క అధికారో తీసుకునే నిర్ణయం కాదు. ఇక ప్రభుత్వ వాణిజ్యపరమైన సేవలతో గాని, లేక పరిపాలన పరమైన కార్యక్రమాలతోగాని అదీకాక పౌరులకు ఇరుగు పొరుగుతో ఎదురయ్యే సమస్యలు గాని పరిష్కారానికి అధికార, అనధికారులతో లోగడ20 సంవత్సరాల క్రితం మండల,జిల్లా,రాష్ట్రస్థాయిలో సలహాసంఘాలు, మానిటరింగు కమిటీలుండేవి. అవి ఎంతో క్రియాశీలకంగా పనిచేస్తూ ఎక్కడికక్కడ నెలకొక పర్యాయం సమావేశమై సమస్యల పరిష్కారానికి కృషి చేసేవి. దాంతో చిన్న చిన్న సమస్యలకి అక్కడ పరిష్కారం లభించేవి. ఆ కమిటీలలో స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, రాజకీయపార్టీల ప్రతినిధులు సభ్యులుగా ఉండేవారు. అప్పుడు ఆయా రంగాలలో మంచి ప్రావీణ్యం ఉన్నవారికి అనధికార సభ్యులుగా ప్రాధాన్యం ఇచ్చేవారు. అందువలన అప్పట్లో సలహా కమిటీలు సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి ఎలాంటి ఖర్చు లేని మంచి వేదికలుగా కొనసాగాయి.ఇప్పటికి అనేకప్రభుత్వ శాఖలలో, వార్డు, గ్రామ సచివాలయాలలో ప్రతిసోమవారం ఫిర్యాదుల స్వీకరణ జరుగుతున్నాగాని అవి మొక్కుబడి తంతుగానే కొనసాగుతున్నాయి.బాధితులు అందచేసినఫిర్యాదులు అధికారులకు పంపటం వారు వంకర ఆలోచనలతో ఇచ్చిన టక్కరి సమాధానం బాధితులకు అందచేయడం జరుగుతోంది. ఒకరకంగా పోస్టల్ డిపార్ట్‌మెంట్ చేసేపని వీళ్లు చేస్తున్నారు. ఈ మాత్రం సంబరానికి గంటల తరబడి క్యూలో నుంచొని కీళ్లవాతం రోగం కొనితెచ్చుకునే బదులు వినతి పత్రం పోస్టులో పంపడం మంచిది. ఆఖరికి ప్రస్తుత ముఖ్యమంత్రి ఫిర్యాదుల విభాగానికి పంపిన ఫిర్యాదులకు ఆరితేరిన కొందరు అధికారులు ఏదోఒక సమాధానం పంపి చేతులు దులుపుకుంటున్నారు. ప్రజాఫిర్యాదులపై లేక సమస్యలపై అధికారుల నుండి అందిన సమాధానం ఫిర్యాదు రెండూ పరిశీలిస్తే సందేహ నివృత్తి చేసుకుని అవసరమైతే ఇరువురిని పిలిపించి విచారణ జరిపి తగు ఆదేశాలు జారీ చేస్తే కొంతవరకు బాధితులకు న్యాయం జరుగుతుంది. కాని అంత తీరిక, ఓపిక వారికి ఉండొద్దు. అది సాధ్యం కూడా కాదు. ఏదైనా ఒక సమస్యపై ఏ పౌరుడు అయినా మంత్రి దాకా వెళ్లారు అంటే అధికారి తప్పు ఉంటే శాఖా పరమైన చర్యలో లేక తీవ్రతని బట్టి ప్రాసిక్యూషన్ చర్యలు సైతం ఉండాలి. ఆ పరిస్థితి ఏర్పడితే ఏ జిల్లా అధికారి వద్ద లేక మంత్రి వద్ద క్యూలైను కాదుకదా ఏ ఒక్కరు సంప్రదించరు. అది సుపరిపాలనకి అర్థం. మంత్రుల వద్ద గుంపులుగా బాధితులు బారులు తీరుతున్నారంటే పరిపాలనాపరంగా ఏదో పెద్దలోపం జరుగుతోందని, అనర్థకరమైన దుస్థితి దాపురించిందని అర్థం. వెంటనే ఈ లోపాన్ని సరిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# రిజర్వేషన్లు, వర్గీకరణలకు కారణం నిరుద్యోగమే!

జోస్యుల వేణుగోపాల్

ఒకనాడు అస్పృశ్యత, వెనుకబడిన తనానికి గురికాబడ్డ కొన్ని నిమ్నజాతులు, మైనారిటీలు కూడా మన వ్యవస్థల్లో భాగం కావాలనే నాటి పాలకుల ఆలోచనలకు అనుగుణంగా రూపొందించబడిన రాజ్యాంగం కూడా వారికి కొంత కాలం రిజర్వేషన్ అమలు చేస్తే సరిపోతుందని నిర్దేశించింది. కానీ స్వాతంత్ర్యం తర్వాత కూడా కార్యాచరణ సరిగా లేక ఆర్థిక పరిపుష్టితో నిలదొక్కుకోలేని భారతదేశంలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం, విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికి ఆ కంపెనీల గొంతెమ్మ కోరికలకు అనుగుణంగా అనేక వసతుల కల్పనతోపాటు, ఉద్యోగాలు కూడా ప్రైవేట్‌పరమై క్రమేణా ప్రభుత్వ భాగస్వామ్యం కోల్పోతున్నందువల్ల నిరుద్యోగ సమస్య రెండింతలై రిజర్వేషన్ల కోసం ఎగబాటు ఎక్కువై రిజర్వేషన్లు పొందే కులాలు, ఉపకులాల మధ్యే పర్సెంటేజీల వివాదంతో ఎక్కువ తక్కువలంటూ విభేదాలు వచ్చి కోర్టుల దాకా వెళ్లి కాలయాపన జరగడం చందమామ పుస్తకంలో బేతాళుని కథే. నాడు ఆ కులాల మధ్య వర్గీకరణ అవసరం లేదని చెప్పిన సుప్రీం కోర్టు నేడు వర్గీకరణ పది శాతం పెంచుకుని రాష్ట్రాలు చేసుకోవచ్చుని తీర్పుచెప్పే నాటికి ఆనాటి యువకులైన నిరుద్యోగులు నేడు వృద్ధాప్య పింఛను కోసం ఎదురు చూస్తున్న దయనీయమైన స్థితి. నేడు ఈ తీర్పును కూడా చాలా మంది వ్యతిరేకిస్తున్నారు. విద్య, వైద్యం,పరిశ్రమలు ఉద్యోగ కల్పన మీద ప్రభుత్వాలు దృష్టి పెట్టనంతకాలం ఈ రావణ రగులుతూనే ఉంటుంది. మనదేశంలో టెక్నాలజీని అందిపుచ్చుకుని, వర్షపాతం, ప్రాజెక్టులు, పంటలు, పరిశ్రమలు, డబుల్ ఇంజన్ల సర్కారుల వల్ల కొన్ని రాష్ట్రాల ఉద్యోగ కల్పనలో ఉన్న తేడాలవల్ల ఈ సమస్య రాష్ట్రానికొక రకంగా, ప్రాంతానికొక రకంగా ఉంది. తెలుగుతో పాటు ఇంగ్లీషు మీడియం బాగా అమలైన చోట విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మెరిట్ కోటాలో ఉద్యోగాలు పొందుతూ కుల పరమైన రిజర్వేషన్ల ప్రక్రియను అధిగమిస్తున్నారు. కుంభ కోణాలకు అవకాశం లేని స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్‌తో ఈ పరిస్థితి దేశమంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో తీసుకురాగలిగితే ఏ కులం వారైనా రిజర్వేషన్లకోసం ఎగబడరు. నిరక్షరాస్యత, నిరుద్యోగం కవలపిల్లల్లా పెరిగి విస్తరించి స్వాతంత్ర్య సమర యోధుల కోటాలు కూడా తగ్గించాలని పట్టుబడి ప్రజలు ప్రభుత్వాన్నే కూల్చివేసిన బంగ్లాదేశ్ ఉదంతం, స్వయాన ఆ దేశ ప్రధానికే మనదేశం ఆశ్రయమివ్వాల్సి రావడం మన కళ్లముందు కదలాడుతున్నవిషయం. విభజించబడ్డ రాష్ట్రాల్లో ఉద్యోగులను రిలీవ్‌చేయడానికి, విభజన ఆస్తులను పంచుకోవడానికి అధికారమే పరమావదిగా రాజకీయ ఎజెండాల ప్రకారమే సంవత్సరాల కాలం నెట్టుకువస్తున్న ప్రభుత్వాలు సమర్థత లేక సమస్యల కాలయాపన కోసం కోర్టుల కెక్కిస్తున్నట్లుగా ప్రజలు భావిస్తు న్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్, తెలంగాణ సింగరేణి బొగ్గుగనులు లాంటివాటినిప్రైవేట్‌పరం చేసే ఆలోచన వస్తేరిజర్వేషన్ కోటా వాళ్లు కూడా ఎంతో మంది ఉద్యోగాలు కోల్పోయి సమస్య మరింత జటిలమవుతుంది. ఈ పరిస్థితి తో బీసిలు, ఎస్సిలు, ఎస్టీలు వాటి ఉపకులాలే వర్గీకరణలు, రిజర్వేషన్లచుట్టూ పరిభ్రమిస్తుంటే ఏ రిజర్వేషన్లలోనూ అవకాశంలేక ఆర్థికంగా బాగా వెనుకబడిఉన్నా కేవలం మెరిట్ ఆధారంగానే ఉద్యోగాలు సంపాదించుకోవాల్సిన కొన్ని ఉన్నత కులాలను పట్టించుకునే పరిస్థితే లేదు. ఇక ఈ సమస్యల మధ్యలో మతపరమైన రిజర్వేషన్లు,వాటిపై విభేదాలు కోకొల్లలు. ఈ దేశ పౌరుడైన ప్రతివ్యక్తి శక్తి సామర్థ్యాలను,ప్రాథమిక ఆకాంక్షలను, తనను తాను ఉన్నతంగా ఆవిష్కరించుకోవాలనే ఆశయాన్ని ఆర్థికంగా ఎదగాలనే పరిస్థితిని,ఏకులంతోనో, మతంతోనే రిజర్వేషన్లతోనో పరిష్క రించలేమనేది నిర్వివాదమైన అంశం. అధికారంలో ఉన్ననాయకులు ప్రజలనిశాసించకుండా ప్రజల శ్వాసలో భాగ మైతే సమస్యలుండవు.ఉపాధికల్పన మరచి అధికారం కోసం ప్రలోభాల పర్వంతో ఉచిత పంపకాలపై దృష్టిపెట్టనంతకాలం ఈ రిజర్వేషన్ల ప్రక్రియకు అంతముండదు. కులాల మధ్య అగ్గి రాజేసి శాశ్వతంగా అధికారంలో ఉండాలనుకునే దానికంటే పూర్తిస్థాయిలో ప్రతిక్షణం ప్రజా సమస్యలపైనస్పందించే గుణముంటే కొంతకాలానికి మాకివి కావాలని అడిగే ప్రజలుండరు. ఉద్యమాలుండవు. ●

# ఉచిత విద్య, వైద్యంతోనే దేశాభివృద్ధి



మేకిరి దామెదర్

మనదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్నాం. ప్రజాస్వామ్య పాలనలో నేడు అభివృద్ధి జరిగిందనే మాట ఏ మేరకు నిజమో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదనేది కూడా అంతే వాస్తవం.మన తరువాత స్వాతంత్ర్యం తెచ్చుకున్న చిన్న దేశాలు అభివృద్ధిలో మనకంటే వేగంగా దూసుకుపోతున్నాయి. మనదేశ ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రధాన అంగాలైన చట్టసభలు, కార్య నిర్వాహక వర్గం, న్యాయశాఖ, మీడియా స్వేచ్ఛ ఇవి నిరంతరం ప్రజా శ్రేయస్సునే కాంక్షించాల్సి ఉంది. అంతేకాదు రాజ్యాంగ బద్ధమైన పాలన అందించాల్సి ఉంది. ఆ మేరకు జరుగుతుందా అంటే లేదనేది మేధావుల,నిపుణుల భావన. మనదేశంలో బహుళ పార్టీల పాలనా విధానంలో అధికారం చేజిక్కించుకోవడం కోసం రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోకుండా శక్తికిమించిన,ఆచరణ యోగ్యంకాని హామీల వల విసురుతున్నాయి. అధికారంలోకి వచ్చాక వాటిలో కొన్నింటిని కూడా అమలు చేయలేకపోతున్నారు. దీనివలన ప్రభుత్వాలపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుంది. మన దేశంలో అధికారం చేపట్టిన ప్రభుత్వాలు చేసే వ్యయంపై విశ్వసనీయత చాలా తక్కువగా ఉంటుంది. పౌరుల అభివృద్ధిలో భాగంగా అమలు చేసే పథకాలు క్షేత్రస్థాయిలో నిజమైన లబ్ధిదారులకు చేరని కారణంగా జాతి సంపద పక్కదారి పట్టడంతో ఇటు లబ్దిదారులకు, అటు జాతి సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. దేశ సంపద కొద్దిమంది సంపన్నుల వద్ద కేంద్రీకృతమవుతుంది. మనదేశ ఆర్థిక కార్యకలాపాలలో పరిపాలనలో పారదర్శకత, మానవీయతలేమి, హామీల అమలులో వైఫల్యాలు, విద్య,వైద్యరంగాలను నిర్లక్ష్యం చేయడం, అవినీతి, బంధుప్రీతి పెరిగిపోతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అదే విధంగా కొన్ని విషయాల్లో మెరుగ్గానే ఉందనేది కూడా కాదనలేని నిజం. కానీ చేసింది పిసరంత చేయాల్సింది కొండంత అన్నట్టుగా ఉంది. మనదేశ ఫెడరల్ వ్యవస్థలో అధికార వికేంద్రీకరణ చాలా ముఖ్యం. దీనికి భంగం కలిగితే దేశంలో ప్రాంతీయ ఉద్యమాలకు దారితీస్తుంది. పౌర సేవలన్నీ స్థానిక ప్రభుత్వాలకు అప్పగించడం వల్ల ఫెడరల్ వ్యవస్థ పటిష్టంగా తయారవుతుంది. ఉద్యోగుల్లోకూడా జవాబుదారీతనం పెరుగుతుంది. ప్రపంచంలో అధికారాలను ఎక్కువగా కేంద్రీకృతం చేసిన దేశాల్లో ఇండియాఒకటి. ప్రభుత్వాలు సమర్థంగా పనిచేస్తే దానివల్ల భారతీయులందరూ ప్రయోజనం పొందుతారు.



పౌర సేవలో ప్రభుత్వాలు బలహీనంగా ఉండటం దేశ అభివృద్ధికి అడ్డంకిగా మారింది.అలాగే భారతదేశం ఒకవైపు వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్తున్నా, ఇంకో వైపు నిరుద్యోగం, అవినీతి, ఆర్థిక అసమానతల సమస్య తీవ్రంగా వెంటాడుతుంది. ఆర్థికంగా అభివృద్ధి చెందిన జనాభా మెరుగైన జీవనం గడుపుతున్నారు.మరో50 శాతం ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాల్లోని స్లమ్ ఏరియాల్లో నివసించే వారికి ప్రభుత్వాలసాయం అవసరం అవుతుంది. ఈకారణం చూపుతూ దేశ రాజకీయాలు సంక్షేమ కార్యక్రమాల చుట్టూ తిరుగుతున్నాయి. ఏపార్టీ ఎన్ని ఎక్కువ సంక్షేమ పథకాలు ప్రకటిస్తుందా! అనిచూసే పరిస్థితి నెలకొనిఉంది. ఇది ఓటు బ్యాంకుగా మారడమే దురదృష్టకరం. ఇది రాజకీయ పార్టీలకు ఆయుధంగా మారింది. సరళీకరణ తర్వాత పెట్టుబడి సామర్థ్యం, విద్య ఉన్నవారిలో అభివృద్ధి పెరిగింది. అయితే వృద్ధిలో భాగస్వాములు కాలేకపోతున్న వారికి సరైన జీవితం ఇవ్వాలి. ఇది వారి పురోగతికి దేశ పురోగతికి ఉపయోగపడుతుంది. ఇది జరగాలంటే మంచి విద్య, ఆరోగ్యం లాంటి ప్రాథమిక సేవలు సక్రమంగా అందేలా చూడవలసి ఉంది. మరోవైపు సంక్షేమ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం నాణ్యమైన ఉద్యోగాలు కల్పించలేకపోవడం జరుగుతుంది. విద్య,వైద్యం, పౌష్టికాహార లోపం, ప్రజాభద్రత, న్యాయం,సామాజిక రక్షణ,ఉద్యోగుల నైపుణ్యం లాంటి అనేకసమస్యలు ఎదుర్కొంటుంది. మనదేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ప్రధానమైన విద్య, వైద్యం, ప్రజాభద్రత సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. విద్యకు యేటా జిడిపిలో సుమారు మూడుశాతం వరకుఖర్చు చేస్తున్నాయి. ప్రథమ్‌సర్వే లాంటివి రెండు దశాబ్దాలుగా చెప్తున్నది ఏమిటంటే గ్రామీణ ప్రాంతాల్లో ఐదోతరగతి పూర్తిచేసిన వారిలో సగంమంది పిల్లలు రెండవ తరగతి పాఠ్యపుస్తకాలు చదవలేకపోతున్నారు. దీన్ని అధిగమించేలా ప్రాథమిక విద్య నుండి విశ్వవిద్యాలయ, వృత్తివిద్యల వరకు అన్నిస్థాయిల్లోనాణ్యత, నైపుణ్యాలను, సృజనాత్మకతను పెంచాల్సి ఉంది. ఉపాధ్యాయుల జీతాలు పెంచడం వల్ల విద్యార్థుల్లో లెర్నింగ్ స్కిల్ మెరుగుపడదు. టీచర్ల పనితీరు ఆధారంగా మూడు నుంచి ఐదు శాతం అదనపు చెల్లింపుల వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. ఎలాంటి షరతులు లేకుండా జీతాలు పెంచడం కంటే. ఇలాచేయడం చాలామంచిది. అలాగే బాల్యం నుండే పౌష్టికాహార లోపంతో ఉండే పిల్లల సంఖ్య మరే దేశంతో పోల్చినా భారతదేశంలో ఎక్కువగానేఉంది. మరోపక్కప్రభుత్వ ఆస్పత్రిలో తగినంతమంది సిబ్బందిలేరు. సిబ్బంది తరుచు గైర్హాజరుతో 70శాతంప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. దీంతో వారి అత్తెసరు సంపద ఆవిరైపో తుంది. నాణ్యమైన సౌకర్యాలతో విద్య,వైద్యం ప్రభుత్వాలే ఉచితంగా అందరికీ అందించాలి.ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే ఆర్థిక పురోభివృద్ధిలో పాలు పంచుకుంటారు. ప్రభుత్వ నిర్వహణ పరంగా పారదర్శకత,విశ్వసనీయత ప్రజాప్రయోజనాలేసత్య నిష్టగా అన్నిస్థాయిలోనూ మార్పుజరగాలి. రాష్ట్రాలు కేంద్రం ఈ విషయంలో ఉమ్మడి నిర్ణయాలతో ముందుకుసాగాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కర్ణాటక సిఎంకు హైకోర్టులో ఊరట

## 29వ తేదీ వరకూ ఎలాంటి చర్యలు వద్దని ఆదేశం



**బెంగళూరు, ఆగస్టు 19:** ముడా కుంభకోణం జరిగిందన్న ఫిర్యాదులపైముఖ్యమంత్రి సిద్ధ రామయ్యను ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతించిన అంశంలో దిగువకోర్టు తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంతవరకూ ఎలాంటి తక్షణ చర్యలు తీసుకోవద్దని కర్ణాటక హైకోర్టు ఆదేశించింది. గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోత్ కాంగ్రెస్ సీనియర్ నేత ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతివ్వడంతో కర్ణాటక కాంగ్రెస్‌లో ప్రకంపనలు రేగాయి. ఈ తాత్కాలిక ఉపశమనం ఈనెల 29వ తేదీవరకూ అమలులో ఉంటుందని, కోర్టు ఈ కేసును ఆ తర్వాతనే విచారణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. గవర్నర్ చర్యలు అక్రమమని, చట్టవ్యతిరేకమని, ఎలాంటి నిర్దిష్టమైన చట్ట నిబంధనలు లేకుండా అనుమతించారని వాదించారు. దీనివల్ల తన ప్రతిష్టకు భంగం వాటిల్లిందని, సుపరిపాలనను భగ్నంచేసే లక్ష్యంతోనే ఇలా అనుమతులిచ్చారని, రాజకీయంగా నిస్తేజపరిచే లక్ష్యంతోనే ఈపనికి పాల్పడినట్లు తన వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత హైకోర్టు జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులతో ఇపుడు సీఎం సిద్ధరామయ్యకు ఎంతో ఊరట నిచ్చినట్లయింది. దీనిపై ఆయన స్పందిస్తూ తన 40యేళ్ల రాజకీయ జీవితంలో తానెప్పుడూ ఒక చిన్న తప్పు కూడా చేయలేదని, న్యాయవ్యవస్థపై తనకు ఎంతో నమ్మకం ఉందని పేర్కొన్నారు. మంత్రిగాను, ముఖ్యమంత్రిగా కూడా తన కెరీర్‌లో ఏనాడూ అధికార దుర్వినియోగానికి పాల్పడలేదని, వ్యక్తిగత లబ్ధికోసం పాకులాడలేదన్నారు. బిజెపి చేస్తున్న నిరసనలు కూడా ఆయన కొట్టిపారేశారు. రాజకీయాల్లో ఇది సహజమేనని పార్టీలు నిరసన తెలుపుతాయని, వారిని చేసుకోనియండి నేను మాత్రం స్వచ్ఛంగానే ఉన్నాను. ఉంటాను అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా)పరిధిలో సిద్ధరామయ్య భార్య పార్వతికి ప్లాట్ల కేటాయింపులు జరిగాయని, అలాగే అందుకు సంబంధించిన పరిహారం చెల్లింపుల్లో కూడా అక్రమాలు అవినీతి చోటుచేసుకుందని బిజెపి నేతలు ఆరోపించారు. ఆమెకు కేటాయించిన భూమి సుమారుగా నాలుగువేలనుంచి ఐదువేల కోట్ల విలువ చేస్తుందని ఎంతో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపించారు. హక్కుల కార్యకర్త టిజె అబ్రహాం ఈ ఫిర్యాదును దాఖలు చేసారు. ముఖ్యమంత్రి, ఆయన భార్య, కుమారుడు సీనియర్ ముడా అధికారులు ఇందులో భాగస్వాములని ఆరోపించారు. మొత్తం 14 ప్రత్యామ్నాయ స్థలాలను మైసూరు పరిసరాల్లో కేటాయించారని, దీనివల్ల రాష్ట్ర ఖజానాకు 45 కోట్ల నష్టం వాటిల్లిందని చెప్పారు. అయితే సిద్ధరామయ్య వాదన మరోలా ఉంది. ఈ భూమిని తన సోదరుడు తన భార్యకు 1998లోనే బహుమతిగా ఇచ్చారని వాదించారు. అయితే మరో హక్కుల కార్యకర్త స్నేహమయి కృష్ణ తన వాదనలో సీఎం సోదరుడు ఈ భూమిని అక్రమంగా కొనుగోలుచేసి రిజిస్టరు చేయించుకున్నారని, బోగస్ పత్రాలను సాధించి ప్రభుత్వ అధికారుల వత్తాసుతో అక్రమాలకు పాల్పడ్డారని, అందువల్లనే ఈభూమిని 1998లో కొనుగోలు చేసినట్లు చూపించారని ఆరోపించారు. ఈ భూమికి సంబంధించి సిద్ధ రామయ్య భార్య పార్వతి 2014లో తనకు పరిహారం రావాలని కోరడం కూడా వివాదాలకు తావిచ్చింది.



## చెట్టుకు రాఖీ కట్టిన బీహార్ సిఎం నితీష్‌కుమార్

**పాట్నా, ఆగస్టు 19:** అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేళ బీహార్ సిఎం నితీష్‌కుమార్ ఓ చెట్టుకు రాఖీ కట్టారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎంలు సామ్రాట్ చౌధరి, విజయ్ కుమార్‌శర్మతో కలిసి రాజధాని వాటికలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బీహార్‌లో పచ్చదనం, పర్యావరణాన్ని కాపాడేందుకు రాష్ట్రప్రభుత్వం 2012 నుంచి రక్షాబంధన్‌ను బీహార్ వృక్ష సురక్షా దివస్‌గా పాటిస్తోందని సిఎంవో ఒక ప్రకటనలో తెలిపింది. మొక్కలు నాటడంతో పాటు వాటిని కాపాడి పర్యావరణాన్ని సంరక్షిస్తాం. రాష్ట్ర ప్రభు త్వం జల్‌జీవన్ హరియాలి మిషన్ కింద మొక్కలు నాటడంపై దృష్టి పెట్టింది. రాష్ట్రంలో ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తోంది అని సిఎంవో పేర్కొంది. సోదరభావాన్ని ప్రతిబింబించే రాఖీపండుగ రోజున మన అన్నదమ్ములకు, ఇతర కుటుంబ సభ్యులకే కాదు, పచ్చని ప్రకృతికీ రక్షకట్టే సంప్రదాయం ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లాలో ఉంది. మన ఆరోగ్యాన్ని సంరక్షించే ఈపచ్చని తల్లిని సురక్షితంగా ఉంచుకోవడం మన కనీస ధర్మం. ఈ ఆలోచనతోనే అక్కడి ప్రజలు రాఖీ పౌర్ణమి రోజున దగ్గరలోని అడవి వద్ద పెద్దఎత్తున గూమిగూడా, చెట్లు, మహావృక్షాల కొమ్మలు, కాండాలకు రక్ష కడుతుంటారు. దీన్ని జంగిల్ రక్షాబంధన్‌గా పిలుస్తారు. ఈ ఆచారం 2004 నుంచే ప్రారంభమైందని, పర్యావరణపరిరక్షణను పాటించడంతోపాటు దీనిప్రాముఖ్యాన్ని ఇతర రాష్ట్రాలు, దేశాలకు చాటి చెప్పాలన్న ముఖ్యఉద్దేశంతో ఈ పండుగను ఏటా జరుపుకొంటున్నట్లు అక్కడి ప్రజలు చెబుతారు.

# రాజ్యసభ ఎంపితో చంపయికి గురిపెట్టిన బిజెపి

## 11 స్థానాల్లో బిజెపికే ఛాన్స్, చంపయిని బుజ్జగించేందుకు పావులు కదుపుతున్న హేమంత్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** తొమ్మిది రాష్ట్రాల పరిధిలోని 12 రాజ్యసభ స్థానాల ఎంపికకకు నోటిఫికేషన్ జారీచేసిన ఎన్నికల సంఘం నామినేషన్లను కూడా స్వీకరిస్తోంది. ఈనెల 21వ తేదీ వరకూ నామినేషన్లకు చివరి గడువుగా ప్రకటించింది. అన్ని స్థానాలకు వచ్చేనెల 3వ తేదీ ఎన్నికలు జరుగుతాయి. కాంగ్రెస్ ఇప్పటికే తన లీగల్ మేధావి అభిషేక్ మను సింఘ్వీని తెలంగాణ నుంచి పోటీకి దించుతోంది. పార్టీ ఈ స్థానం నుంచి సింఘ్వీ సులువుగా గెలుస్తారని విశ్వసిస్తోంది. ఇక మిగిలిన 11 స్థానాలు కూడా సులువగానే బిజెపి దక్కించుకునే అవకాశం ఉంది. కాంగ్రెస్ మాజీ నాయకుడు రవ్‌నీత్‌సింగ్ బిట్టు ఇటీవలే కేంద్ర మంత్రివర్గంలో చోటు సంపాదించారు. బిజెపి టికెట్‌పై పోటీచేసి ఓటమి చవిచూసిన ఆయన ఇపుడు రాజ్యసభకు వస్తున్నాడు. ఇక మిగిలిన పది స్థానాల్లో కేంద్ర మాజీ మంత్రులు ప్రతిమా భౌమిక్ త్రిపురనుంచి ఉపేంద్ర కుష్వాహా బీహార్‌నుంచి పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ మాజీ నేత కిరణ్‌చౌదరి ఇటీవలే బిజెపిలో చేరారు. హర్యానా నుంచి ఆయన రాజ్యసభకు పోటీలో ఉన్నారు. రాష్ట్ర మాజీ మంత్రి రాజేన్ గోహైన్ అస్సాంలోని రెండు స్థానాల్లో ఒకదానిని అడుగుతున్నారు. ఇక బిజెపి మిత్రులు శివసేన షిండే వర్గం జనతాదళ్ యునైటెడ్ నితీష్‌కుమార్ పార్టీలు ఒక్కోస్థానం మహారాష్ట్ర, బీహార్‌లలో సాధిస్తున్నాయి. ఇపుడు అందరి దృష్టి జార్ఖండ్‌పై పడింది. సీఎం హేమంత్ సోరెన్‌పై ఆయన బంధువు, మాజీ సీఎం చంపై సోరెన్ తిరుగుబాటు చేసారు. బిజెపిలో చేరి ఆయన రాజ్యసభకు వెళుతున్నట్లు సమాచారం. ఆయనతోపాటు అరడజనుకు పైగా ఎమ్మెల్యేలు కూడా వెళ్లనున్నట్లు తెలుస్తోంది. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కూడా చంపయి టచ్‌లో ఉన్నారని, వారు కూడా రాష్ట్రప్రభుత్వ అధినేత తీరుతో సంతృప్తిగా లేరని చెపుతున్నారు. వచ్చే ఎన్నికల్లో వారికి టికెట్ ఛాన్స్ లేనందున వారుసైతం బిజెపిలోకి వచ్చేందుకు చూస్తున్నారు. చంపయి సోరెన్ తిరుగుబాటుతో ఇపుడు జార్ఖండ్‌లోని సోరెన్ ప్రభుత్వం చిక్కుల్లో





పడుతున్నది. సంకీర్ణ కూటమికి 46 మంది ఎమ్మెల్యేల మద్దతో ఉంది. ఎనిమిది మంది ఎక్కువ ఉండటంతో 81 మందిసభ్యులున్న జార్ఖండ్ అసెంబ్లీలో మెజార్టీ మార్కు 38ని దాటేసింది. ఇపుడు చంపయి డజనుమంది ఎమ్మెల్యేలను లాగేసుకుంటే ప్రభుత్వం మైనార్టీలో పడుతుంది. అసెంబ్లీలో ప్రస్తుత బలం 75గా ఉంది. చంపయి సోరెన్‌ను తమవైపు తిప్పుకుంటే రాష్ట్రంలో ఆటో మేటిక్‌గా రాష్ట్రపతి పాలన విధించి ఆతర్వాత అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లవచ్చన్నది బిజెపి ఎత్తుగడగా ఉంది. చంపయి సోరెన్ తిరుగుబాటు జార్ఖండ్‌లోని మూడు జిల్లా లపై ప్రభావం పడుతుంది. తూర్పు, పశ్చిమ సింఘ్‌భమ్‌లతోపాటు శేరైకేలా ఖార్స్‌వాన్ జిల్లాల్లో చంపయి అనుచరగణమే ఎక్కువ. జెఎంఎం, కాంగ్రెస్‌లో పేరున్న నాయకులందరికీ ఇపుడు బిజెపి వల వేస్తోంది. ఇపుడు చంపయి తిరుగుబాటుతో జార్ఖండ్‌లోని జెఎంఎంకు మైనార్టీ సంక్షోభం తప్పదని తెలుస్తోంది. సీఎం హేమంత్‌సోరెన్ తన ప్రభుత్వం రక్షించుకునేం దుకు తన ఎత్తుగడలు ప్రారంభిస్తున్నారు. చంపయితో టచ్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించి ఆయన్ను బుజ్జగిం చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరో రెండునెలల్లో ఎన్నికలు రానున్నందున జార్ఖండ్ రాజకీయాలే ఇపుడు అందరి నోటా వినిపిస్తున్నాయి.

## రోహతక్ వైద్యవిద్యాలయంలో పిజి విద్యార్థినిపై లైంగిక దాడి

### గంటల్లోనే నిందితుడిని పట్టుకున్న పోలీసులు



**రోహ్‌తక్, (హర్యానా), ఆగస్టు 19:** రోహ్‌తక్‌లో ఉన్న పిజిఐఎంఎస్ సంస్థలో ఒక దంత వైద్య విద్యార్థినిని కిడ్నాప్‌చేసి అదే సంస్థలోని రెసిడెంట్ వైద్యులు లైంగికదాడిచేసారని ఫిర్యాదు చేరడంతో పోలీసులు నిందితుడిని అరెస్టు చేసారు. ఈ సంఘటన ఈనెల 16వ తేదీ జరిగింది. వైద్యశాస్త్ర పోస్టుగ్రాడ్యుయేట్ సంస్థ (పిజిఐఎంఎస్)లోచదువుతున్న ఈ విద్యార్థినిని సంస్థలోని రెసిడెంట్ వైద్యుడే అత్యాచారం చేసినట్లు ఆమె కుటుంబసభ్యుల సమక్షంలో పోలీసులకు వాగ్మూలం ఇచ్చింది. పోలీసులు వెంటనే అప్రమత్తం అయి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. జిల్లాస్థాయి న్యాయసేవా సంస్థప్రతినిధులు, కుటుంబసభ్యుల సమక్షంలో బాధితురాలి సాక్ష్యం తీసుకున్నామని, కేసు నమోదుచేసి నిందితుడిని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలిని వైద్య పరీక్షలకు కూడా పంపించామని, జ్యుడిషియల్ మేజిస్ట్రేట్‌సమక్షంలో సాక్ష్యం కూడా తీసుకున్నామని, నిందితుడు అదే సంస్థలో పిజి విద్యార్థి అని బాధితురాలితో గత కొద్దినెలలుగా పరిచయం ఉన్నవాడేనని పోలీసులు తెలిపారు. అయితే బాధితురాలు తన ఫిర్యాదులో అత్యాచారం జరిగిందని చెప్పలేదని మేజిస్ట్రేట్‌ముందు కూడా అదే చెప్పిందన్నారు. నిందితుడు ప్రస్తుతం మా అదుపులోనే ఉన్నాడని, మరిన్ని ఆధారాల కోసం తమ బృందాలు గాలిస్తున్నట్లు తెలిపారు. తనపై భౌతిక దాడి జరిగిందని ఈ విద్యార్థిని చెప్పినట్లు పోలీసులు చెపుతున్నారు. సీనియర్ పోలీస్ అధికారులు కూడా పిజిఐఎంఎస్‌కు వెళ్లి మొత్తం విచారణ చేసారని, సంస్థ ఆవరణలో పరిస్థితులను కూడా ఆరా తీసినట్లు తెలిపారు.



### ఎన్సీఎల్ సిఎండి, సీవీవో ఇళ్లు, ఆఫీసులపై సిబిఐ దాడులు

## 25చోట్ల దాడుల్లో రూ.3.85 కోట్ల నగదు స్వాధీనం

**భోపాల్, ఆగస్టు 19:** రాష్ట్రంలోని సింగ్రౌలి జిల్లాలో ఉన్న నార్తరన్ కోల్‌ఫీల్డ్స్ సంస్థలో పని చేస్తున్న ఇద్దరు ఉద్యోగులపై దాడులు నిర్వహించిన కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ 3.85 కోట్ల నగదును స్వాధీనం చేసుకుంది. మొత్తం 25 ప్రాంతాల్లో సిబిఐ ఆకస్మిక దాడులుచేసి ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఈ దాడుల్లో ఎన్‌సిఎల్ సిఎండి చీఫ్ విజిలెన్స్ అధికారుల ఇళ్లు కార్యాలయాల్లోకూడా నిర్వహించారు. ఎన్సీఎల్ ఛైర్మన్ ఎండి సెక్రటరీగా ఉన్న సుబేదార్ ఓఝా ఇంటినుంచి భారీ మొత్తంలో నగదును స్వాధీనంచేసుకున్నారు. ఈ సొమ్ములు అనేక మంది కాంట్రాక్టర్లనుంచి అక్రమంగా వసూలుచేసారని, వారికి అనుచిత లబ్ధిని చేయడం ద్వారా ఈ మొత్తాలు పొందారని సిబిఐ తేల్చింది. అలాగే ఇందుకు సంబంధించి మధ్యవర్తిగా వ్యవహరించిన సింగ్రౌలిలోని సంగం ఇంజనీరింగ్ యజమాని రవిశంకర్‌సింగ్‌ను కూడా సిబిఐ అరెస్టుచేసింది. సింగ్రౌలిలోని ఎన్‌సిఎల్‌కు అనేకమంది కాంట్రాక్టర్లకు మధ్య సింగ్ దళారీగా వ్యవహరిస్తున్నాడు. కాంట్రాక్టర్లు, వ్యాపారులు, ఎన్‌సిఎల్ ధికారులకు సాయం చేస్తూ వారికి లంచాలు సేకరించి ఇస్తూ తన లాభం కూడా చూసుకుంటున్నట్లు సిబిఐ గుర్తించి ఆతడిని అరెస్టు చేసింది.

# గిగ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి ఇండియా కూటమి కృషి

## ఉబెర్ క్యాబ్‌డ్రైవర్ కుటుంబంతో రాహుల్ భోజనం

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ గిగ్ వర్కర్ల దుస్థితిని కళ్లకు కట్టినట్లు చూపించారు. ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించేందుకు కచ్చితమైన విధానాలను రూపొందిస్తున్నాయని వెల్లడించారు. అలాగే ఇండియా కూటమి దేశవ్యాప్తంగా గిగ్ వర్కర్ల సమస్య పరిష్కారానికి కృషిచేస్తుందన్నారు. రాహుల్‌గాంధీ ఇటీవల ఉబేర్ క్యాబ్‌లో ప్రయాణించారు. క్యాబ్‌డ్రైవర్‌తో మాట్లాడిన విడియోను కాంగ్రెస్ అగ్రనేత ఎక్స్‌వేదికగా పోస్టుచేసారు. తక్కువ ఆదాయం, ద్రవ్యోల్బణం లాంటి పరిస్థితులు వీరి జీవితాలను ఇక్కట్ల పాలుచేస్తోందని ఆందోళన వ్యక్తంచేసారు. భారత గిగ్‌వర్కర్ల దుస్థితి ఇలా ఉందని వెల్లడించారు. ఉబేర్‌లో ప్రయాణిస్తున్న సమయంలో తాను క్యాబ్‌డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయ్‌తోమాట్లాడానని తెలిపారు. ఆ తర్వాత ఆతని కుటుంబాన్ని కూడా కలిసానని, వారి పరిస్థితినిచూసాక డ్రైవర్లు, డెలివరీ ఏజెంట్లు వంటి గిగ్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు ఆందోళన కలిగించాయన్నారు. వారు కేవలం ప్రతిరోజు వచ్చే సంపాదనతోనే



బతుకును వెళ్లదీస్తున్నారన్నారు. పొదుపు చేయలేరు. కుటుంబభవిష్యత్తుకు ఎలాంటి భరోసా లేకుండాపోయిందన్నారు. ఇలాంటివారి సమస్యల పరిష్కారానికే కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కచ్చితమైన విధివిధానాలను రూపొందించి న్యాయంజరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విడియో11 నిమిషాలకుపైగా ఉంది. రాహుల్ గాంధీ ఉబేర్ యాప్ ద్వారా ట్యాక్సీని బుక్‌చేసుకున్న అనంతరం క్యాబ్‌లో ప్రయా ణించారు. క్యాబ్‌డ్రైవర్ యుపిలోని ఇట్టావాకు చెందిన వ్యక్తి. ఆతడు గ్రాడ్యుయేషన్, ఐటిఐ చేసినట్లుగా రాహుల్ గాంధీతో చెప్పాడు. తన ప్రయాణం ముగిసిన అనంతరం రాహుల్ గాంధీ క్యాబ్‌డ్రైవర్ పిల్లలకు ఒక గిఫ్ట్ ఇచ్చారు. మరుసటిరోజు ఢిల్లీలోని ఒక హోటల్‌లో క్యాబ్ డ్రైవర్ కుటుంబంతో కలిసి భోజనం చేసారు. దీనితో ఆ కుటుంబం ఆనందానికి అవధుల్లేకుండా పోయింది.

# ముగిసిన 43 రోజుల అమర్‌నాథ్ యాత్ర



**శ్రీనగర్, ఆగస్టు 19:** ప్రతి ఏటా అత్యంతభద్రత నడుమనిర్వహించే అమర్‌నాథ్‌యాత్ర సోమవారంతో ముగిసింది. జమ్ముకాశ్మీర్‌లోని అత్యంత పవిత్రమైన శివలింగ దర్శనం నేటితో ముగిసింది. సుమారు ఐదు లక్షలమందికిపైగా యాత్రీకులు దేశం నలుమూలలనుంచి ఈ యాత్రకు వచ్చి మహాశివుడి పవిత్ర శివలింగ దర్శనం చేసుకున్నారు. దక్షిణ కాశ్మీర్ హిమాలయాల్లో ఉనన అమర్‌నాథ్ గుహకు పవిత్రమైన ఛారిముబారక్‌ను తెచ్చారు. 43రోజుల పవిత్ర యాత్రకు సోమవారంతో తెరపడింది. 3880 మీటర్ల ఎత్తులో దక్షిణకాశ్మీర్‌లోని హిమాలయాల్లో కొలువైన ఈయాత్రకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే. గత జూన్ 29వ తేదీ ప్రారంభించిన ఈ యాత్ర సోమవారంతో ముగిసింది. పవిత్ర సాధువులబృందం ఆధ్వర్యంలో మహంత్ దీపేంద్రగిరి ఛారి ముబారక్‌ను తోడ్కొని వచ్చి పవిత్ర గుహకు చేర్చారు. ఒకరాత్రి మొత్తం పంచతరణిలో గడిపిన తర్వాత ఈ ఛారిముబారక్ శివలింగ గుహకు చేరింది. గతంలో జరిగిన యాత్రలన్నింటికంటే ఈసారి ఐదులక్షలమంది యాత్రీకులు వచ్చారు. సుదీర్ఘ నిడివి కలిగిన అనంతనాగ్‌లోని పహల్గాం ట్రాక్‌నుంచి కూడా ఎక్కువమంది పాల్గొన్నారు. తక్కువ దూరం ఉన్న గండేర్‌బాల్‌జిల్లాలోని బల్తాల్ ట్రాక్‌మీదుగా కూడా లక్షలమంది యాత్రీకులు చేరారు. మొత్తం 43రోజులపాటు ఈ యాత్ర కొనసాగింది. శ్రావణ పూర్ణిమ కూడా ఒకేసారి రావడం, రక్షాబంధన్ రెండు ఒకేరోజు కావడంతో ఛారి ముబారక్‌ను పవిత్ర అమర్‌నాథ్‌జి గుహకు సూర్యోదయానికి ముందే తీసుకువచ్చారు. సూర్యోదయం కాగానే పూజలు ప్రారంభించారు. పూజాధికాలు మొత్తం ముగించిన తర్వాత అమర్‌నాథ్ యాత్రముగిసినట్లు అధికారికంగా ప్రకటించారు.

# ఉద్దంపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్

### ఆర్మీ అధికారి మృతి



**శ్రీనగర్, ఆగస్టు 19:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదుల కదలికలు పెరిగిపోతున్నాయి. ఎన్నికలు నోటిఫికేషన్ వెలువడిన వేళ భద్రతా బలగాలు ఏరివేత కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసాయి. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో పారామిలిటరీ అధికారి ఒకరు చనిపోయారు. ఉద్ధంపూర్‌లోని దాదు ప్రాంతంలో ఉగ్రవాదులు ఒక్కసారిగా విరుచుకుపడటంతో సిఆర్‌పిఎఫ్ దళాలు అప్రమత్తం అయ్యాయి. స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ దళంపైనే ఉగ్రదాడి జరగడంతో జమ్ముకాశ్మీర్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కౌంటర్ టెర్రర్ ఆపరేషన్ ఆప్రాంతంలో ప్రారంభం అయింది. తాజా ఎన్‌కౌంటర్ జమ్ము ప్రాంతంలోజరిగింది. కాశ్మీర్‌తో పోలిస్తే కొంతకాలంగా జమ్ములో స్తబ్ధుగానే ఉంది. పీర్ పంజాల్ ప్రాంతంలో ఇటీవలి కాలంలో దక్షిణ ప్రాంతంవైపు దాడులు భారీగాపెరిగాయి. ఈ ప్రాంతం మొత్తం దట్టమైన అడవులు, ఎత్తయిన శిఖరాలు ఉండటంతో ఉగ్రవాదులకు స్థావరాలుగా మారుతున్నాయి. ఈనెల 14వ తేదీ ఆర్మీఅధికారి కెప్టెన్ దీపక్‌సింగ్ ఎన్ కౌంటర్‌లో చనిపోయారు. జమ్ముకాశ్మీర్‌లోని దోడా ప్రాంతంలో జరిగింది. ఒక పౌరుడు కూడా తీవ్రంగా గాయపడ్డాడు. మరోసారి గాలింపు చేస్తున్న సమయంలో శివ్‌ఘర్ అస్సార్ బెల్ట్ ప్రాంతంలో ఒక అధికారికి బుల్లెట్ గాయాలయ్యాయి. జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రదాడులు పెరుగుతుండటంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఎన్ఎస్ఎ చీఫ్ అజిత్‌దోవల్, ఆర్మీచీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదిలు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఇటీవలి కాలంలో నిఘా సంస్థల హెచ్చరికలు కూడా పెరిగాయి. హైవేలు, ఇతరకీలక రహదారులు టార్గెట్‌గా ఈ దాడులు జరుగుతున్నాయి. స్థానిక పోలీసులతో కలిసి కేంద్రం సిఆర్‌పిఎఫ్ దళాలను మరింతగా మొహరించింది.

# ఆక్స్‌ఫర్డ్ ఛాన్సలర్ ఎన్నికకు పాక్ మాజీ పిఎం ఇమ్రాన్‌ఖాన్ నామినేషన్



**ఇస్లామాబాద్, ఆగస్టు 19:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ పదవికి పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని ఆయన సహాయకుడు సయిద్ జుల్ఫీబుఖారీ వెల్లడించారు. 71 యేళ్ల ఇమ్రాన్ దరఖాస్తును బుఖారీ ఇప్పటికే దాఖలు చేశారు. ఈ ఎన్నికలు అక్టోబరులో జరగనున్నాయి. ఇమ్రాన్ నామినేషన్ విషయాన్ని పాక్ పత్రిక డాన్ ధ్రువీకరించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఛాన్సలర్ పదవి కోసం శతాబ్దాలుగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ చదివిన ఒకప్పటి విద్యార్థులు, ఉద్యోగులు దీనిలో పోటీ చేయడానికి అర్హులు. ఓటు వేయడానికి వచ్చే విద్యార్థులు కచ్చితంగా అకడమిక్ డ్రెస్‌లో ఉండాలి. కానీ, తాజాగా విశ్వవిద్యాలయం నిబంధనలు సడలించింది. ఇప్పుడు నామినేషన్, ఓటింగ్ ఆన్‌లైన్‌లో జరిగే వెసులుబాటు కల్పించారు. విశ్వవిద్యాలయంలో చాన్సలర్ అనేది గౌరవ హోదా. ఇమ్రాన్‌ఖాన్ 1970లో ఆక్స్‌ఫర్డ్‌లో ఎకనామిక్స్‌లో పట్టా అందుకొన్నారు. గతంలో ఆయన బ్రాడ్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయానికి ఎనిమిదేళ్లు ఛాన్సలర్‌గా పని చేశారు. ఇక ఆక్స్‌ఫర్డ్‌లో నామినేషన్‌ల దాఖలుకు ఆదివారంతో గడువు ముగిసింది. అక్టోబరులో అభ్యర్థుల తుది జాబితా విడుదల చేస్తామని విశ్వవిద్యాలయం వెల్లడించింది. అక్టోబరు 28న ఈ ఎన్నికలకు సంబంధించిన ఓటింగ్ ఆన్‌లైన్‌లో జరుగుతుంది. వాస్తవానికి ఛాన్సలర్ గౌరవ పదవే అయినప్పటికీ.. విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ నియామక కమిటీ అధ్యక్షత వహిస్తుంది. పర్యవేక్షణ, నిధుల సమీకరణ వంటి కీలక అంశాల్లో ముఖ్యపాత్ర పోషిస్తారు. బ్రిటన్‌లోని శక్తిమంతమైన రాజకీయ నాయకులు కూడా ఈ పదవికి పోటీపడిన వారిలో ఉన్నట్లు చరిత్ర చెబుతోంది. ఇమ్రాన్ ప్రస్తుతం రావల్పిండిలోని అడియా జైలులో ఉన్నారు. తోషఖానా, సైఫర్, ముస్లిం వ్యతిరేక వివాహం తదితర కేసులకు సంబంధించి దాదాపు యేడాదిగా అక్కడే శిక్ష అనుభవిస్తున్నారు. ఆయన భార్య బుర్షా బీబీ కూడా జైలుశిక్ష అనుభవిస్తున్నారు. ఇమ్రాన్‌పై దాదాపు 200కుపైగా కేసులు నమోదయ్యాయి.

# హత్యాచార ఘటనతో కలవరపడుతోన్న టిఎంసి

### అభిషేక్ బెనర్జీ చురుగ్గా లేకపోవడంపై చర్చ



**కోల్‌కతా, ఆగస్టు 19:** పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశాన్ని కుదిపేస్తోంది. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీదీ రాజీనామా చేయాలని రాజకీయ ప్రత్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సొంత పార్టీ నేత ఒకరు పలు అనుమానాలు వ్యక్తంచేయడం తృణమూల్ కాంగ్రెస్‌ను షాక్‌కు గురిచేసింది. అభిషేక్ బెనర్జీ మాత్రం చురుగ్గా కనిపించడం లేదు. దాంతో పార్టీలో అంతర్గతంగా లుకలుకలున్నాయని వార్తలు వస్తున్నాయి. అభిషేక్ ఎక్కడ? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. హత్యాచార ఘటన జరిగిన తర్వాత అభిషేక్ పరిమిత స్థాయిలో మాత్రమే సోషల్ మీడియాలో స్పందించారు. ఆగస్టు 14 అర్ధరాత్రి వేళ వైద్యులు చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. శాంతియుతంగా జరుగుతోన్న నిరసనలో చేరిన కొందరు వ్యక్తుల వల్లే ఆర్జీకార్ ఆసుపత్రిలో అర్ధరాత్రి విధ్వంసం చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. ఆ విధ్వంసకాండను ఖండిసూనత అభిషేక్ స్పందించారు. బాధ్యులను శిక్షిం చాలని కోల్‌కతా పోలీసుల్ని కోరారు. అయితే ఈ కేసులో దోషులకు ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ మమతా బెనర్జీ ర్యాలీ చేపట్టారు. దానికి మాత్రం అభిషేక్ హాజరుకాలేదు. ఈ తరుణంలో టిఎంసి నేత పెట్టిన పోస్టు మరిన్ని అను మానాలకు తావిచ్చింది. వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తున్నాయి. మేం దీదీ నాయ కత్వం లో పోరాడతాం. ఈ సమయంలో అభిషేక్ క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరుకుంటున్నాం అంటూ ఆ పార్టీ నేత కునాల్ ఘోష్ అన్నారు. అభిషేక్ సోషల మీడియాలో పోస్టులు పెడుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం కనిపిం చడంలేదు. ఇదే పార్టీలో విభేదాలు న్నాయనే వార్తలకు కారణమైంది. ప్రస్తుతం బెంగాల్‌లోని డైమండ్ హార్బర్ స్థానం నుంచి అభిషేక్ లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. ఆ రాష్ట్ర రాజకీయాల్లో, తృణమూల్‌కు దీదీ వారసుడిగా పేరుంది. అయితే వైద్యకారణాలతో రాజకీయ నుంచి స్వల్ప విరామం తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే. క్షేత్రస్థా యిలో ప్రజల అవసరాలను అర్థం చేసుకోవడానికి ఈ సమ యాన్ని కేటా యిస్తానని తెలిపారు. కానీ పార్టీకి క్లిష్ట సమయంలో ఆయన మౌనంగా ఉండటం

# ధరణి తప్పులు ఆర్‌ఓఆర్ చట్టంతో వెలుగులోకి



సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

రైతులు కోలుకోలేనివిధంగా బిఆర్‌ఎస్ పాలనలో అప్పలపాలు

ప్రజాప్రభుత్వం ఇది.. నాలుగ్గోడల మధ్య సర్కారు కాదు

జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** 'ధరణి'తో బిఆర్‌ఎస్ పాలకులు చేసిన తప్పులు ఆర్వోఆర్ చట్టం అమలుతో బయటపడుతాయని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ గురించి హరీశ్‌రావు ఎక్కడికి వస్తారో రండి చర్చపెడుదాం అని కోదండరెడ్డి సవాల్ చేశారు. పదేళ్లలో మీరు రైతులకు చేసింది ఏమిటీ మేము ఎనిమిది నెలలలో రైతులకు చేసింది ఎంటో సమాచారం తీద్దాం అని ఆయన అన్నారు. 2018-24మధ్య వ్యవసాయేతర భూములకు రైతు బంధు కింద 25676కోట్లరూపాయలు చెల్లించారని కోదండరెడ్డి ఆరోపించారు. అందు లో మీ పార్టీ నాయకులకు ఎక్కువ మొత్తం డబ్బు చెందింది. ఔటర్‌రింగ్ రోడ్‌కు భూమి కోల్పోతే నష్ట పరిహారం అప్పడు వచ్చింది మొన్నటి వరకు రైతుబంధు కూడా వచ్చిందని ఆయన అన్నారు. మీ ప్రభుత్వం మాదిరి నాలుగుగోడల మధ్య కుర్చి నిర్ణ యాలు మా ప్రభుత్వం తీసుకోదు అని ఆయన తెలిపారు. రైతులకు రెండు లక్షల పైచిలుకు రుణం ఉంటే పైనున్న మొత్తం చెల్లిస్తే -2 లక్షలు ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తుంది. రైతాంగాన్ని అనవసరంగా కన్ఫ్యూజన్ చేయ కండి అని ఆయన హితవు చెప్పారు.ధరణి మూలంగా ఎన్నో కుటుం బాలు రోడ్డునపడ్డాయి. రైతులు కోలుకోని విధంగా మీపాలనలో అప్పుల పాల య్యారని ఆయన ఆవేదన చెందారు. మీ వద్ద వాస్తవంగా రుణం మాఫీ కానీ రైతుల జాబితా ఉంటే ప్రభుత్వానికి పంపండి కానీ గాలిమాటలు మాట్లడటం కాదు అని ఆయన అన్నారు.

## 80వ జయంతి సందర్భంగా రాజీవ్‌సద్భావన యాత్ర..

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

రాజీవ్ విగ్రహంపై కెటిఆర్ అక్కసు

మానుకోవాలి: మాజీ ఎంపి విహెచ్

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా రాజీవ్ సద్భావన యాత్రను చేపడుతున్నామని దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కూడా ఆహ్వానించామని పిసిసి మాజీ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపి వి.హనుమంతరావు తెలిపారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటుపై కెటిఆర్ అక్కసు వెల్లగక్కడం మానుకోవాలని వి.హనుమంతరావు హితవు చెప్పారు. సంజయ్‌గాంధీ స్థాపించిన యువజన కాంగ్రెస్ ద్వారానే కదా మీ అయ్యా, చంద్రబాబు, నేను రాజకీయాల్లోకి వచ్చింది అని ఆయన గతంను గుర్తుచేశారు. ప్రతి నెల ఒక అమ్మాయికి అబ్బాయికి రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా వెయ్యి రూపా యల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తానని ఆయన తెలిపారు. జగ్జీవన్ రామ్ విగ్రహం, అంబెద్కర్‌విగ్రహం మీదుగా రాజీవ్ సద్భావన యాత్ర సాగుతోందని అన్నారు. రాజీవ్ జయంతి వేడుకలకు రావాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కూడా లేఖ రాశానని తెలిపారు.

**విగ్రహం జోలికివస్తే కార్యకర్తలు**

**తాట తీస్తారు: ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్**

రాజీవ్‌గాంధీ విగ్రహం జోలికి వస్తే కాంగ్రెస్ కార్యకర్తలు తాటతీస్తారని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ హెచ్చ రించారు. సోమవారం జలసౌధలో మీడియాతో మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ పేరు తీసే స్థాయి కెటిఆర్‌కు లేదని హితవు చెప్పారు. కెటిఆర్ మాటలు కోటలు దాటున్నాయని అధికారం పోయి నా అహంకారం తగ్గలేదని అన్నారు. కెటిఆర్ నోటికివచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఉర్కోమని హెచ్చరించారు. రాజీవ్‌గాంధీకి తెలం గాణకు ఏం సంబంధం అంటావా? కెటిఆర్ నీ ప్రశ్నతో మా రక్తం మరుగుతోంది ఆగ్రహపడు తోంది. తెలంగాణ తల్లి విగ్రహం రూపకల్పన జరుగు తోంది త్వరలోనే సెక్రటేరియట్ లోపల తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు.

**పనికిమాలిన మాటలు బంద్‌చేయ్**

**కెటిఆర్ : అంజన్‌కుమార్ యాదవ్**

హైదరాబాద్ అభివృద్ధికి అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ కృషి ఉంది పనికిమాలిన మాటలు బంద్‌చేయ్ కెటిఆర్ ప్రజలు మిమ్మల్ని తరిమికొడుతరు జాగ్రత అని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్ విమర్శిం చారు. రాజీవ్‌గాంధీ విగ్రహంను టచ్‌చేసే దుమ్ముందా అని ప్రశ్నిం చారు. హైదరాబాద్‌లో ఐటి ఇండస్ట్రీ వచ్చింది రాజీవ్‌గాంధీ పుణ్యం వల్లే అని ఆయన అన్నారు.

# అదానీ వ్యవహారంపై జెపిసి ఏర్పాటు చేయండి

22న ఇడి కార్యాలయాల ముందు నిరసన

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** అదానీ వ్యవహారంపై జాయింట్ పార్లమెంట్ కమిటీ బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 22 నుంచి అమరవీరుల స్థూపం నుంచి ఇడి కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపడు తామని ఆయన ప్రకటించారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా ఎమ్మెల్యేలు,ఎంపిలు,ఎమ్మెల్సీలు కూడా పాల్గొంటారని ఆయన తెలిపారు. ఆదానీ తన షేర్ల విలువ కృత్రిమంగా పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. సెబిచైర్మన్ మాధవి భర్తకి ఆదానినీ కంపెనీ షేర్ల బదలాయింపు కూడా జరిగిందని మహేష్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. ఆదాని వ్యవహారంలో జెపిసి వేయడానికి కేంద్రం ఎందుకు ముందుకు రావడంలేదని ఆయన ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఇడి కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున వేల సంఖ్యల్లో హాజరై నిరసన ర్యాలీలు చేపట్టాలని ఆయన కోరారు. తెలం గాణలో ఆదాని పెట్టుబడులకు నిరసన ర్యాలీకి సంబంధం లేదని ఆయన చెప్పారు. ఆధాని పెట్టుబడులు పెడుతామని చెప్పారు కానీ ఇప్పటి వరకు తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకోలేదని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు దీనికి సంబందంలేదు ఎవరైనా పెట్టుబడులుపెట్టుకోవచ్చు అని అన్నారు.



ప్రపంచ శాంతి పురస్కారాలు అందుకున్న సీతారాం ఏచూరి, డి.రాజా, యాదవ్‌రెడ్డి. చిత్రంలో దిడ్డి సుధాకర్ తదితరులు

## హైదరాబాద్ అదానీ ఏయిరో స్పేస్ సెంటర్ నుంచి ఆయుధ సామాగ్రి పంపిణీ

ప్రపంచ శాంతి పురస్కారగ్రహీతలు ఆరోపణ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 19, ప్రభాతవార్త:** ప్రపంచ శాంతి సంఘం 75వ వార్షికోత్సవాలు సోమవారం ఢిల్లీలోని సుర్జీత్‌భవన్‌లో అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం అధ్యక్షవర్గం సభ్యుడు డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షతన జరిగాయి. ఈ సభలో రొమేష్‌చంద్ర ప్రపంచ శాంతి పురస్కారాన్ని ప్రపంచ శాంతి సంఘం అధ్యక్షుడు పల్లబ్‌సేన్ గుప్తా, తెలంగాణ రాష్ట్రానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డితోపాటు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరిలకు అందజేశారు. ప్రపంచ శాంతి సంఘం ప్రపంచంలోని 120 దేశాల సభ్యత్వంతో ఏథెన్స్‌ను కేంద్రంగా 'యుద్ధం వద్దు-శాంతి ముద్దు', డిఫెన్స్‌కు బడ్జెట్ తగ్గించి విద్యా, వైద్యంకు ఖర్చు చేయాలని పర్యావరణాన్ని కాపాడుకుందాం, సంఘానికి గతంలో అధ్యక్షుడిగా పనిచేసిన రమేష్‌చంద్ర గౌరవార్థం శాంతి ఉద్యమంలో పనిచేసిన వారికి ప్రపంచ శాంతిపురస్కారాలు అంద జేయడం జరిగిందని పల్లబ్‌సేన్‌గుప్తా చెప్పారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతి పురస్కారాల గ్రహీతలు మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతిదేశం రోజు రోజుకు డిఫెన్స్‌కు బడ్జెట్‌ను పెంచుకుంటూ పోతున్నదని ఇది మంచి పరిణామం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని దేశాలు యుద్ధ సామాగ్రి అమ్ముకోవడానికి యుద్ధాలను ప్రేరేపిస్తున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ అదానీ ఏయిరో స్పేస్ సెంటర్ నుంచి ఆయుధ సామాగ్రి పంపిణీ చేస్తున్నదని దీన్ని తక్షణమే అపాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో 16 రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొని జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలపై సంఘం ప్రధానకార్యదర్శి అరుణ్‌కుమార్, కార్యక్రమాల సమీక్ష ప్రధాన కార్యదర్శి హరచాంద్‌సింగ్ భట్ తదితరులు భవిష్యత్ కార్యక్రమమాల రిపోర్ట్‌ను పల్లబ్‌సేన్‌గుప్తా సభలో ప్రవేశపెట్టారు.

## ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీక రక్షాబంధన్

వేడుకల్లో ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ప్రేమ, ఆప్యాయత, అనురాగాలకు ప్రతీక రక్షాబంధన్ అని టీజేఎస్ అధినేత, ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం అన్నారు. సోమవారం టీజేఎస్ కార్యాలయంలో పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో కోదండరాం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ఈ వేడుకలు వేదికగా నిలిచి మానవీయ విలువలను పెంపొందిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ పండుగ ద్వారా కుటుంబ వ్యవస్థ బలపడే విధంగా కుటుంబాల ఐక్యతను పెంచే విధంగా తద్వారా ప్రజల మధ్య ఐక్యతకు చిహ్నాలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

కోదండరాంకు రాఖీలు కట్టిన వారిలో టీజేఎస్ మహిళా నేతలు గీతాంజలి, పుష్పలత, శాంతాబాయి, శివలక్ష్మి, సూరపురెడ్డి రాణి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీఎల్వీ, ప్రధాన కార్యదర్శులు బైరి రమేశ్, వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ, దీపాదాస్ మున్షీ, ఎంపి కావ్య.. చిన్నారులు కూడా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 19:** రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఎంపీ కావ్య,ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, రాగమయి,కార్పొరేషన్ చైర్మనులన బండ్రు శోభారాణి, నేరెళ్ల శారద,కాల్వ సుజాత తదితరులు రాఖీలు కట్టారు. వినికిడి సమస్యతో బాధపడుతూ ప్రభుత్వ సహాయంతో శస్త్రచికిత్స చేయించుకున్న పలువురు చిన్నారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోమవారం రాఖీలు కట్టి తమ అభిమానం చాటుకున్నారు. వినికిడి సమస్య ఉన్న ఐదేళ్లలోపు పిల్లలకు సర్జరీలు చేస్తే సమస్య పరిష్కారమవుతుంది. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత వినికిడి సమస్యతో బాధపడుతున్న చిన్నారుల వైద్యానికి అవసరమైన సహాయాన్ని వేగంగా అందిస్తున్నారు.దీంతో హైదరాబాద్ కోటీలోని ఈఎన్‌టీ ఆసుపత్రిలో సర్జరీలు ఇటీవల పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయి. ఖరీదైన వినికిడి యంత్రాలు, సర్జరీలు చేయించుకున్న వారికి ఎల్‌వోసీ, సిఎంఆర్‌ఎఫ్ ద్వారా ప్రభుత్వం అండగా నిలిస్తోంది.

చికిత్సల అనంతరం ఉచితంగా వినికిడి యంత్రాలతో పాటు ఏడాది పాటు ఆయిడిషన్స్ వెర్బల్ థెరఫీ(ఏవిటీ) అందిస్తారు. ఇటీవల ఈ సర్జరీలు చేయించుకున్న పలువురు చిన్నారులు ఈఎన్‌టి ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్ ఆచార్య,వైద్యురాలు డికె వీణ ఆధ్వర్యంలో సోమవారం సచివాలయానికి వచ్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తమ పిల్లలకు శస్త్రచికిత్సలు చేయించినందుకు వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలపారు.



# ప్రభుత్వంపై ఆర్థికభారం పడకుండా పూడికతీత

ఇపిసి విధానంలో అన్ని జలాశయాల్లో

ఒకేసారి పూడికతీత

కేబినెట్ సబ్‌కమిటీ సమావేశంలో

మంత్రుల నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 19,ప్రభాతవార్త:** ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా పూడికతీత పనులు చేపట్టాలని కేబినెట్ సబ్‌కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకొన్నారు. సోమవారం జలసౌధలో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కెబినెట్ సబ్‌కమిటి మీటింగ్‌లో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్‌మంత్రి జూపల్లి కృష్ణారావు, నీటపారుదల,రెవెన్యూ, ఖనిజాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అనంతరం విలేఖరులకు మీటింగ్ వివరాలు వివరిస్తూ తెలంగాణలోని నీటిపారుదల జలాశయాల్లో పూడిక తీత పనులు పకడ్బందిగా చేపడుతామని దీనితో ప్రాజెక్టుల్లో గరిష్టనీటి నిల్వ సామర్థ్యం కూడా పెరుగుతోందని తెలిపారు. జలాశయాల్లో పూడిక తీత పనులను ఇపిసి విధానంలో చేపడితే నిర్ణయించిన సమయానికి పనులు పూర్తి అవుతాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కాంట్రాక్టర్లు రావడానికి గ్లోబల్ టెండర్లు పిలిచి అత్యంత పారదర్శకంగా చేపడుతామని ఆయన వివరించారు. ఖనిజాభివృద్ధి సంస్థ జలాశయాల్లో ఉన్న ఇసుక మట్టి నిల్వలు అంచన వేసి మంచి రెవెన్యూ (ఆదాయం) ప్రభుత్వానికి వచ్చేలా మదింపు చేయాలని ఆదేశించామని తెలిపారు. జలాశయాల్లో ఉన్న ఇసుక, మట్టి ఖనిజాలు ద్వారా వచ్చే ఆదాయంతో రిజర్వాయర్ల నిర్వహణ పనులను చేపట్టాలని నిర్ణయించామని ఉత్తమ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి అన్ని జలాశయాల్లో పూడికతీత పనులు చేపట్టాలి అన్నిశాఖల అధికా రులు సమన్వయంతో పనిచేయానలి నిర్ణయించామని ఆయన తెలిపారు.

# వార్తా చిత్రాలకు భావోద్వేగాలను రేకెత్తించే శక్తి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 19, ప్రభాతవార్త:** వార్తా చిత్రాలకు బలమైన భావోద్వేగాలను రేకెత్తించే శక్తి ఉంటుందని అవి పదాలకంటే వేగంగా ప్రజలను ప్రభావితం చేస్తాయని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, రెవిన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. 185 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టుల సంఘం సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్రా స్థాయి ఛాయా చిత్రాల ప్రదర్శనను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. నేటి వార్తల చక్రంలో ఫోటో జర్నలిజం ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నదని, వార్తా పత్రికల పేజీలలో ఫోటోలు లేకపోవడం వల్ల ప్రచురణ నిస్తేజంగా, అకర్షణీయంగా ఉండదని మంత్రి అన్నారు. పత్రికల్లో వార్తా కథనాలు మరిచిపోయిన చాలా కాలం తరువాత, గత సంఘటనల గురించి భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించే సామర్థ్యాన్ని చిత్రాలు కలిగి ఉంటాయని చెప్పారు. వార్తలను, సమాచారాన్ని సేకరించడం, విశ్లేషించడం, ప్రజలకు అందించడంలో జర్నలిస్టులు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి కొనియాడారు. జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు సత్యాన్ని తెలియజేసే ప్రయత్నంలో వార్తలను, చిత్రాలను అత్యున్నత పాత్రికేయ ప్రమాణాలకు అనుగుణంగా ఉంచాలన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా న్యూస్ ఫోటో కాంటెస్ట్ ఫలితాలను ప్రదర్శిస్తూ, ఎగ్జిబిషన్ గత సంవత్సరంలో అత్యుత్తమ, అత్యంత ముఖ్యమైన ఫోటో జర్నలిజం, డాక్యుమెంటరీ ఫోటోగ్రఫీని ప్రదర్శించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ కార్యదర్శి వై.నరేందర్‌రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.విరాహత్‌అలీ, కె.రామనారాయణ, ఫోటో జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరి, ఉపాధ్యక్షుడు పి.రాంమూర్తి, కోశాధికారి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఛాయాచిత్రాల ప్రదర్శనను తిలకిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో అకాడెమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు.

# నీతినిజాయితీల దార్శనికుడు ప్రొ. కోదండరాం

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి

ఎమ్మెల్సీకి ఘనసత్కారం, అభినందన




కోదండరాం అభినందన సభలో పాల్గొన్న చిన్నారెడ్డి, లచ్చిరెడ్డి, రామకృష్ణ, రామచంద్రనాయక్, కోదండరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పాపిరెడ్డి, నజఫ్‌అలీ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 19, ప్రభాతవార్త :** నీతి నిజాయితీతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రజల మద్దతు కూడగట్టడంలో కీలకపాత్ర పోషించిన మార్గదర్శి, దార్శనికుడు ప్రొఫెసర్ కోదండరాం సర్ అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి అన్నారు. టీజెసి ఛైర్మన్‌గా కోదండరాం ఎన్నికైన తర్వాతే తెలంగాణ ఉద్యమం ఉవ్వె త్తున లేసిందని, ఆయన నాయకత్వంలోనే సకల జనులసమ్మె, మిలియన్ మార్చ్, సాగరహారం వంటి కార్యక్రమాలు విజయవంతమ య్యాయని స్పష్టం చేశారు. తెలంగాణ రెవిన్యూ ఉద్యోగుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యునికి నామినేట్ అయిన తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్రాధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంకు సోమవారం సాయంత్రం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో అభినందన సభ ఘనంగా జరిగింది. డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జి.చిన్నారెడ్డి, విశిష్ట అతిథులుగా రామచంద్రనాయక్, కోదండరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పాపిరెడ్డి, నజఫ్‌అలీ తదితరులు పాల్గొని కోదండరాం సర్‌కు ఘనంగా సత్కారం కావించి ప్రసంగించారు.

రాష్ట్రం రావడానికి ముఖ్యకారకుడైన కోదండరాంను తెలంగాణ వచ్చాక కెసిఆర్ అధికారపగ్గాలు తీసుకొని దూరం పెట్టాడని ఆవేదన వ్యక్తపరిచారు. కెసిఆర్ తెలంగాణ అభివృద్ధి కంటే తన కుటుంబ అభివృద్ధికే ప్రాధాన్యతనిచ్చారని చిన్నారెడ్డి మండిపడ్డారు. ఆచార్య జయశంకర్, విద్యాసాగర్, కోదండరాం వంటి వారి త్యాగాలు, పోరాటాల వల్ల ఏర్పడిన రాష్ట్రంలో గత 10ఏళ్లుగా వారిని, వారి సేవలను గౌరవించలేదని, ఆత్మాభిమానమున్న కోదండరాం కెసిఆర్ నుండి దూరమయ్యారని వివరించారు. కోదండరాం సర్ సేవలు రాష్ట్రానికి, నేటి భవిష్యత్ సమాజానికి ఎంతైనా అవసరముందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ ఇవ్వడం ముదావహమని, భవిష్యత్తులో పెద్దస్థాయిలో ఉండబోతున్నారని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. ఇతర అతిథులు కోదండరాం గొప్పదనం, ప్రాముఖ్యత, ప్రతిభపై ప్రసంగించి శుభాకాంక్షలు తెలిపారు.

## రాజీవ్ విగ్రహం ఏర్పాటుపై కెటిఆర్ వ్యాఖ్యలు అభ్యంతరకరం : ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు విషయంలో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మాట్లాడిన తీరు అభ్యంతరకరం కాంగ్రెస్‌పార్టీ దీనిని ఖండిస్తుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి అన్నారు. రాజీవ్‌గాంధీ కుటుంబం దేశానికి చేసిన సేవలు ప్రజలు మరిచిపోరని ఆయన అన్నారు. అధికారం పోయినా కెటిఆర్‌లో అహంకారం తగ్గలేదు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వ్యక్తి రాజీవ్‌గాంధీపై మాట్లాడే హక్కు ఆయనకు లేదు. రాజీవ్‌గాంధీ ఎవరో మీకు తెలియదా కెటిఆర్ తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ భర్త రాజీవ్‌గాంధీ మల్లురవి రాజీవ్‌గాంధీ చరిత్రను ఆవిష్కరించారు. రాజీవ్‌గాంధీ దేశంలో సాంకేతిక విప్లవం తెచ్చారు. మాజీ ముఖ్యమంత్రి అంజయ్యపై ముసలికన్నీరు కారుస్తున్నారు.

## బిఆర్‌ఎస్‌కు మళ్లీ అధికారం రావడం భ్రమ

పిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 19,ప్రభాతవార్త:** రుణామాఫి జరగలేదని ఇచ్చిన మాట కాంగ్రెస్ తప్పిందని బిఆర్‌ఎస్ ఎంతగా ఆరోఫనలు చేసినా మళ్లీ వారు అధికారంలోకి రావడం భ్రమ అని పిసిసి మీడియా కమిటీ చైర్మన్ సమా రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ సోషల్‌మీడియాలో ప్రచారం కోసం బిఆర్‌ఎస్ కార్యకర్తలను రోడ్లపైకి తెస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎనిమిది నెలల కాలంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ రైతులకు రుణమాఫి చేసింది కాంగ్రెస్ సర్కార్ ఏక కాలంలో రెండులక్షల రుణమాఫి చేసిన ఘనత కాంగ్రెస్‌ది మాత్రమే అని ఆయన అన్నారు. పదేళ్లకాలంలో రుణమాఫి ఎంతమందికి బిఆర్‌ఎస్ సర్కార్ చేసిందని ఆయన ప్రశ్నించారు. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంపేరు మార్పు చేయాలనుకోవడం పిచ్చిపని అని ఆయన అన్నారు.

## తెలంగాణలోనే కొనసాగనున్న కేన్స్ టెక్నాలజీ

సిఎం రేవంత్‌రెడ్డికి కేన్స్ సిఇఒ స్పష్టీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 19:** తెలంగాణతోనే కొనసాగుతామని సెమీ కండక్టర్ల తయారీ సంస్థ కేన్స్ టెక్నాలజీ తేల్చి చెప్పింది. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని సంస్థ సీఈవో రఘు పణికర్ స్పష్టం చేశారు. ఈనెల 23న కొంగరకలాన్‌లో కేన్స్ సంస్థ అడ్వాన్స్ ఎలక్ట్రానిక్స్ యూనిట్‌ను ప్రారంభించోతున్నది. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రఘు ఫణికర్ సోమవారం సచివాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనునన్న ఓఎస్‌ఏటీ యూనిట్ ఇండియన్ సెమికండక్టర్ మిషన్ పరిశీనలో ఉంది. ఐఎస్ఎం అనుమతి రాగానే ఓశాట్ యూనిట్ ఆపరేషన్స్ ప్రారంభిస్తామని ఫణికర్ స్పష్టం చేశారు.

## సోదరులు అందరూ బాగుండాలని ప్రతిబిడ్డ కోరుకుంటుంది: మంత్రి సీతక్క

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** సోదరులు అందరూ బాగుండాలని ప్రతి ఆడబిడ్డ కోరుకుంటుందని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం అసెంబ్లీ ఆవరణలో మీడియాతో సీతక్క మాట్లాడారు. అంతకు ముందు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎంపి బలరాంనాయక్, విప్ రామచంద్రనాయక్ అనిల్‌కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిలకు మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సోరదీసోరుల మధ్య అనురాగాలకి, అప్యాయతలకు ప్రతీక రాఖీ పండగ అన్నారు. రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మాయిలను గౌరవించుకోవాల్సిన అవస రాన్ని రాఖీ పండగ చాటీ చెబుతుందన్నారు. మహిళా భద్రతకు పాటు పడదామని, రాఖీ పండగ సందర్భంగా ప్రతినభూనాలి అన్నారు. మహిళలను గౌరవించుకోవడం మన సంస్కృతి అన్నారు. ప్రతి ఆడపడుచు, అన్న దమ్ములతో ఎంతో ఉత్సాహాన్ని, ఆనందాన్ని పంచుకునే పండగ రాఖీ అన్నారు. సమాజంలో వస్తున్న రకరకాల మార్పుల వల్ల మహిళల పట్ట అనేక రకాల హింస జరుగుతుందన్నారు. ప్రతిసోదరుడు తన సోదరికి సమాజంలో ఎలా సెక్యూరిటీ, గౌరవం పొందాలి అనుకుంటారో....అదేవిధంగా ప్రతి ఒక్కరు తమ అక్క చెల్లెమ్మ మాదిరి సమాజంలో ప్రతి ఆడబిడ్డను గౌరవిం చాలి. ఆడబిడ్డలను స్వేచ్ఛగా తిరిగే అవకాశం ఇద్దాం, ఎగరనిద్దాం అన్నారు.

**అప్పుడు గాలికొదిలేశారు.. ఇప్పుడు గాలి మాటలా?**

అధికారంలో ఉన్నప్పుడు మహిళా భద్రతను గాలికొదిలేసి ఇప్పుడు గాలి మాటలు చెప్పడం మానుకోవాలని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్‌కు మంత్రి సీతక్క హితవు పలికారు. మీ హయాంలో మహిళా భద్రత అంత లక్ష్యణంగా ఉంటే మహిళలపై లక్షన్నరకుపైగా నేరాలెందుకు జరిగాయన్నారు. మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుంటే మంత్రి సీతక్క పట్టించుకోవడంలేదని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఘాటుగా స్పందించారు. పండగపూట రాజకీయ లబ్ది కోసం కెటిఆర్ అవాస్తవాలు చెబుతున్నారన్నారు. చరిత్రలో మొట్టమెదటి సారిగ ఒకేసారి 138 మంది మహిళా ఎస్ఐలను 2400 మంది మహిళా పోలీసు కానిస్టేబుళ్లను రిక్రూట్‌మెంట్ చేసి శిక్షణ ఇస్తున్నామన్నారు. ఆస్తులు అంతస్తులతో నిమిత్తం లేకుండా ఇప్పటికైనా మహిళలను గౌరవించడం కెటిఆర్ నేర్చుకోవాలని మంత్రి సీతక్క సూచించారు.

## ఈ యేడాది నుంచి జెఎన్‌టియు-హెచ్‌లో బి-ఫార్మసీ కోర్సులు

60 సీట్లకు అడ్మిషన్లు.. ఎం ఫార్మసీలోనూ ప్రవేశాలు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజీకల్ యూనివర్సిటీ హైదరాబాద్ క్యాంపస్‌లో ఈ ఏడాది నుంచి బీ ఫార్మసీలోనూ అడ్మిషన్లు తీసుకోనున్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో బీ ఫార్మసీలో 60 సీట్లలో అడ్మిషన్లను తీసుకోనున్నట్టు యూనివర్సిటీ ఫార్మసీ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ డాక్టర్ ఎస్ శోభారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీ ఫార్మసీతోపాటు ఎం ఫార్మసీలోనూ అడ్మిషన్లను తీసుకోవడానికి అనుమతి లభించినట్టు తెలిపారు. ఎం-ఫార్మసీలో 2024-25 విద్యా సంవత్సరంలో ఫార్మ సూటిక్స్, ఫార్మ సూటికల్ ఎనాలిసిస్, ఫార్మస్యూటికల్ కెమిస్ట్రీ, ఫార్మకాగ్నసీ విభాగాల్లో ప్రతి విభాగంలో 15సీట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.వర్సిటీ ఫార్మసీ విభాగంలో అనుభవం ఉన్న అధ్యాపకులచే విద్యార్థులకి విద్యాబోధన జరుగుతుందని తెలిపారు.

# సుంకిశాల నివేదికలన్నీ రహస్యమే!?

**రెండు నివేదికలను తెప్పించుకున్న ప్రభుత్వం**
**అప్పుడు జలమండలి ఎండి, ఇప్పుడు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ ఆధ్వర్యంలో నివేదిక**
**నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణాలు?**
**థర్డ్ పార్టీ ఏజెన్సీలపై చర్యలుండవా?**

**హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరానికి మంచినీటిని అందించే క్రమంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణంపై అన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సుంకిశాల పంప్‌హౌజ్ రక్షణ గోడ కూలిన ఘటనలో ప్రభుత్వం అప్రమత్తమైంది. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. అయితే సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణం విషయంలో కాంట్రాక్టరు నాణ్యత ప్రమాణాలు పాటించకుండానే నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రభుత్వానికి అందించిన నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఈ ప్రాజెక్టుపై జలమండలి ఎండి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అధికారులను పర్యటించి నివేదికను ప్రభుత్వానికి అందించారు. ఎండి ఆధ్వర్యంలో బృందంలో అన్ని అంశాలను పరిశీలించి పూర్తిస్థాయిలో నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించారు. రెండు రోజుల వ్యవధిలోనే విజిలెన్స్ అధికారులను సైతం సుంకిశాల ప్రాజెక్టు వద్దకు ప్రభుత్వం పంపించింది. అధికారులు పర్యటించి నివేదిక అందించాలని ఆదేశించారు. జలమండలి నివేదికతో పాటు విజిలెన్స్ నివేదికను కూడా ప్రభుత్వం తెప్పించుకుంది. ఒకే ప్రాజెక్టుపై రెండు నివేదికలు తెప్పించుకోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జలమండలి ఎండి ఇచ్చిన నివేదిక ఏమైనా తేడా ఉందా? లేదంటే సరైన నివేదిక ఇవ్వలేదా? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జలమండలి ఎండి నివేదిక ఇచ్చినప్పటికీ విజిలెన్స్ ఎస్పీ ఆధ్వర్యంలో ఎందుకు నివేదిక తెప్పించుకుంటున్నారన్నది ప్రస్తుతం జలమండలి అధికారుల్లో గుబులురేపుతుంది.

**థర్డ్ పార్టీ ఎక్కడ?:** కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు విషయంలో థర్డ్ పార్టీ ఏజెన్సీలు ఎక్కడ? నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణాలు చేపడుతున్నప్పుడు ప్రభుత్వానికి సదరు ఏజెన్సీ నివేదిక ఎందుకు ఇవ్వలేదన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. థర్డ్ పార్టీ ఏజెన్సీలు కూడా కాంట్రాక్టర్లతో కుమ్మక్కు అయ్యారా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏజెన్సీలకు లక్షలాది రూపాయలు చెల్లిస్తున్నప్పుడు వారు ఎందుకు ఇవ్వలేదు? నాణ్యతా ప్రమాణాల విషయంలో సదరు ఏజెన్సీలు ఏం చేస్తున్నాయని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నిర్లక్ష్యంగా వహించిన థర్డ్‌పార్టీ ఏజెన్సీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాల విషయంలో ప్రభుత్వమే అనుమానాలు వ్యక్తం చేస్తూ రెండు నివేదికలు తెప్పించుకోవడం చర్చనీయాశంగా మారింది.

## 21న బిజెపి సభ్యత్వ నమోదు మహోత్సవ్
### వర్క్‌షాప్: ప్రేమేందర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** బిజెపి సభ్యత్వ నమోదు మహోత్సవ్-2024 ఈనెల 21వ తేదీన సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్‌లో వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఈ వర్క్‌షాప్‌కు సంబంధించి ప్రిపరేషన్ సమావేశం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్ తివారి, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, దుగ్యాల ప్రదీప్‌కుమార్, డా.కాసం వెంకటేశ్వర్లు, ఎంపి రఘునందన్‌రావు, శాసన మండలి పక్ష మాజీ నాయకులు రామచందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే ధర్మరావులు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అధ్యక్షతన ఉదయం 11గంటలకు ఈ వర్క్‌షాప్ ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర పార్టీ నుంచి విజయ రహత్కర్ ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నారని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో ఓబిజి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సీనియర్ నేతలు ఎంపి డికె అరుణ, ఏవిఎన్‌రెడ్డి, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎంపి ఈటల రాజేందర్, గరికపాటి మోహన్‌రావుతో పాటు శాసనసభ్యులు, రాష్ట్ర పధాధికారులు పాల్గొంటారని తెలిపారు.

# రుణ మాఫీలో 31 సాంకేతిక సమస్యలు

**పరిష్కరించాల్సి ఉందన్న వ్యవసాయ శాఖ**

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పంట రుణాల మాఫీ విషయంలో ఎదురవుతున్న సమస్యలపై వ్యవసాయ శాఖ దృష్టిసారించింది. రుణ మాఫీ కాని ఖాతాలకు సంబంధించి 31 సాంకేతిక సమస్యలు ఉన్నట్లు గుర్తించింది. వాటికి గల కారణాలను తెలియచేస్తూ వాటి పరిష్కారాల్లో కొన్ని బ్యాంకుల పరిధిలోనూ, మరి కొన్ని ప్రభుత్వానికి సంబంధించినవి ఉన్నట్లు తెలిపింది. 31 సాంకేతిక సమస్యల్లో కొన్ని ప్రధాన సమస్యలను పరిశీలిస్తే ఇన్వ్యాలిడ్ ఆధార్ నెంబర్ అని వస్తున్నప్పుడు సరైన ఆ ధార్ నెంబరును నమోదు చేసేలా బ్యాంకులకు ఆదేశాలు ఇవ్వాలని వెల్లడించింది. నో డేటా ఫౌండ్ అని వస్తే రుణ మాఫీకి ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకున్న కాలపరిధిలో రుణ ఖాతా లేదని గ్రహించాల్సి ఉందని పేర్కొంది. ఇక ఖాతాదారు ఆధార్ నంబర్‌లో యాప్‌లో తనిఖీ చేసినప్పుడు టు బి ప్రాసెస్డ్ అని వస్తే మొదటి, రెండో విడత రుణ మాఫీ కానట్లుగా భావించాల్సి ఉంటుంది. మూడో విడతలో మాఫీకి అర్హత ఉందా లేదా అనే విషయాన్ని తెలుసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది. ఆధార్, రుణ ఖాతాల్లో పేరు వేర్వేరుగా ఉంటే ఆధార్ నంబర్‌ను అప్‌లోడ్ చేసేందుకు బ్యాంకులకు ఇస్తే సరిపోతుందని తెలియచేసింది. అలాగే కుటుంబ నిర్ధారణను ఆధార్ ఆధారంగా బ్యాంకులు చేసే విధంగా చూడాల్సి ఉందని, కుటుంబ సభ్యుల్లో ఒకరు ప్రభుత్వ ఉద్యోగి లేదా, సర్వీస్ పెన్షనర్ అయినా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వారు రుణ మాఫీకి అర్హత లేదనే విషయం తెలుసుకోవాల్సి ఉంటుంది. పట్టాదార్ పాస్‌బుక్ లేదని వస్తే భర్త లేదా భార్య పేరిట మరోఖాతాఉందని తెలుసుకోవాలని, రేషన్ కార్డులేకపోతే ఇతర అర్హతల ప్రాతిపదికన మంజూరుకు అవకాశాలను ప్రభుత్వం పరిశీలించాలని సూచించింది. ఇలా 31సాంకేతి కారణాలను పరిశీలించి రుణమాఫీ సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ సూచించింది.

# రాఖీ పండుగతో ఆర్టీసీ బస్సులు ఫుల్

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** అసలే శ్రావణమాసం...ఆపై జోరుగా వివాహాలు. మరోవైపు సోమవారం రాఖీ పౌర్ణమి పర్వదినం కావడంతో తెలంగాణలో ఆర్టీసీ బస్టాండ్లన్నీ ప్రయాణికులతో కిటకిటలాడాయి. తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన నేపథ్యంలో ఆడపడుచులంతా తమ సోదరులకు రాఖీలు కట్టడానికి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులనే ఆశ్రయించారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి ముఖ్య పట్టణాలైన వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, నల్లగొండ, సిద్దిపేట, గోదావరిఖని, మంచిర్యాలతో పాటు నగర శివారు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో బస్సుల్లో రద్దీ ఫుల్‌గా కనిపించింది. బస్సుల్లో కాలు నిలిపే స్థలం ఉంటే చాలు అనే విధంగా ప్రయాణికులు కనిపించారు. ప్రధాన బస్టాం డ్లలో ఉన్న బస్సులన్నీ నిండిపోవడంతో ప్రయాణికులు వచ్చే బస్సుల కోసం ఎదురు చూశారు. మరికొన్ని ప్రాంతాల్లో ఆర్టీసీ బస్టాండ్లలో బస్సుల కోసం ఎదురుచూసిన ప్రయాణికులు తాము వెళ్లే ప్రాంతాలకు అదనపు బస్సులు వేయాలని ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, గత ఏడాది టీజీఎస్‌ఆర్టీసీ రాఖీ పండుగను దృష్టిలో ఉంచుకుని మహిళలకు ప్రత్యేక ఆఫర్ ప్రకటించింది. అయితే, ఈ ఏడాది మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యంతో కుటుంబ సభ్యులుకూడా ప్రయాణించారు.దీంతో ఈ ఏడాది కూడా టీజీఎస్‌ఆర్టీసీకి అధిక ఆదాయం వస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## న్యాయవాదిని పోలీసులు వేధించలేదు: పశ్చిమ మండల డిసిపి విజయ్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** నగరంలోని బోరబండలో ఈ నెల 16వ తేదీన అక్రమంగా మద్యం విక్రయిస్తున్న సరళ అనే మహిళను అరెస్టు చేసే క్రమంలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన న్యాయవాది సంతోష్‌ను పోలీసు సిబ్బంది ఎలాంటి వేధింపులకు పాల్పడలేదని పశ్చిమ మండల డిసిపి విజయ్ కుమార్ తెలిపారు. ఈ విషయమై అడ్వకేట్ జెఎసి చేసిన ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని డిసిపి వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 16వ తేదీన బోరబండలో వేముల సరళ అనే మహిళ అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు వెళ్లగా, ఆమె గేట్‌ను మూ సివేసి తాళం వేసిందని డిసిపి తెలిపారు. ఇదే సమ యంలో లుంగీతో పాటు బనియన్‌పై వున్న ఓ వ్యక్తి బయటకు వచ్చి పోలీసులపై పరుష పదజాలం వాడడాన్ని, ఆయన కూడా గేట్‌ను తీయకుండా పోలీసు సిబ్బంది విధులకు అడ్డు తగిలాడని డిసిపి తెలిపారు. దీని తరువాత పోలీసులు గేట్‌కు వున్న తాళం బద్దలుకొట్టి ఇంట్లోకి వెళ్లగా 136 మద్యం సీసాలు దొరికాయని ఆయన తెలిపారు. ఈ క్రమంలో సరళ పారిపోగా ఇందుకు ఇంట్లో అద్దెకు వున్న సంతోష్ సహకరించాడని డిసిపి తెలిపారు. సరళ చెల్లి పుష్పను పోలీసులు అరెస్టు చేశారని ఆయన తెలిపారు. ఈ ఘటనపై సంతోష్‌ను విచారిస్తే తాను న్యాయవాదిగా చెప్పాడని, అప్పటి వరకు అతను న్యాయవాది అన్న విషయం తమకు తెలియదని డిసిపి పేర్కొన్నారు. ఇంట్లో అక్రమ మద్యం వున్నందుకు సరళపై కేసు నమోదు చేయగా ఆమె పారిపోయేందుకు సహకరించిన సంతోష్ పైనా కేసు నమోదు చేశామని, దీనిపై విచారిస్తున్నామని డిసిపి తెలిపారు. సరళపై ఇప్పటికే తొమ్మిది కేసులు న్నాయని, ఆమెను ఇటీవలే బైండోవర్ కూడా చేశారని ఆయన తెలిపారు. ఈ ఘటనలో పోలీసులు న్యాయవాది సంతోష్‌ను వేధించిన ట్లు అడ్వకేట్ జెఎసి ఆరోపించడం సరైంది కాదని ఆయన వెల్లడించారు. ఈ కేసులో పోలీసులు సంతోష్‌ను వేధించలేదని, ఆయనే ఒక దొంగ పారిపో యేందుకు సహకరించాడని డిసిపి తెలిపారు.

## ఆర్‌ఎస్‌ఎస్ వ్యక్తులను నింపేందుకే ప్రైవేటు ఐఏఎస్‌లు
### మండిపడుతున్న డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లేటరల్ విధానంలో కేంద్ర ప్రభుత్వ కీలక శాఖల్లో ప్రైవేటు ఐఏఎస్‌లనునియమించేందుకు సిద్ధపడటం రాజ్యాంగ విరుద్ధమని భారత ప్రజాతంత్ర యువ జన సమాఖ్య(డివైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ విమర్శించింది. ఈ నియామకాల ద్వారా రిజర్వేషన్లను సమాధి చేయడమేనని తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకో వాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్‌లు డిమాండ్ చేశారు.



## కెటిఆర్‌తో శ్రీలంక కేంద్ర మంత్రి సదాశివన్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు19:** శ్రీలంక వాణిజ్య,పర్యావరణ శాఖల మంత్రి సదాశివన్ వియలందేరన్ బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. 2014లో భారత దేశంలో కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కేవలం పదేళ్ల కాలంలోనే సాధించిన అద్భుత ప్రగతి గురించి గతంలో తాను శ్రీలంక పార్లమెంట్‌లో ప్రస్తావించినట్లు ఈ సందర్భంగా సతాశివన్ కెటిఆర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ 14ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్ల పాలనను ఓ యజ్ఞంలా సాగిం చామని, అందుకే అనతికాలంలోనే అసాధారణ ఫలితాలు సాధించగలిగామని వెల్లడించారు. కెటిఆర్ సతాశివన్‌ను శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

# ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి

**భవనాల స్థితిగతులు, సిబ్బంది హాజరు పరిశీలనకు టాస్క్‌ఫోర్స్, వేతనాలు ప్రతీ నెలా చెల్లించేలా చర్యలు: మంత్రి రాజనర్సింహ్మా**

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** తెలంగాణ వైద్య విధాన పరిషత్, ప్రజారోగ్య శాఖ పరిధిలోని ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అదనపు సేవలైన సెక్యూరిటీ, శానిటేషన్, డైట్, లాండ్రీ సేవలు అందించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా అన్నారు. వీటితో పాటు ప్రస్తుతం ఆసుపత్రుల భవనాల స్థితిగతులు, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించడానికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీ నిరంతరం ఆసుపత్రులను సందర్శించి ప్రతీ 15 రోజులకు ఒకసారి నివేదికను సమర్పించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. సోమవారం తెలంగాణ సచివాలయంలోని తన కార్యాలయంలో ప్రజా వైద్య,ఆరోగ్య శాఖ, తెలంగాణ వైద్య విధాన పరిషత్ శాఖలపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ రెండు శాఖలలోని ఆసుపత్రులలో పనిచేస్తున్న సిబ్బంది వేతనాలు ప్రతీ నెలా చెల్లించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



సోమవారం సచివాలయంలో అధికారుల సమీక్షనిర్వహిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ్మా

**మహిళా వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్ల భద్రతకు చర్యలు చేపట్టండి : మంత్రి దామోదరకు టి జూడాల విజ్ఞప్తి**

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కళాశాలల్లో వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని టి.జూడా అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి దామోదర రాజనర్సింహ్మాకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం తెలంగాణ సచివాలయంలో మంత్రి దామోదరకు అసోసియేషన్ అధ్యక్షుడు డా.రాహుల్, ప్రధాన కార్యదర్శి ఇసాక్, చైర్ పర్సన్ శ్రీనాథ్ తదితరులు వినతిపత్రం అందజేశారు. జీఓ నం.103 ప్రకారం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు మెడికల్ కళాశాలల్లో ఎస్‌పిఎఫ్‌తో భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రివెన్షన్ ఆఫ్ వయొలెన్స్ ఎగైనెస్ట్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ అండ్ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ బిల్ 2022 ప్రకారం ఆసుపత్రులలో భద్రతను కల్పించాలని కోరారు. ఆసుపత్రులలో సిసిటివి శిక్షణ కలిగిన సెక్యూరిటి సిబ్బందిని నియమించాలనీ, ఆసుపత్రుల్లో నియమించే కమిటీలలో జూనియర్ డాక్టర్లను సభ్యులుగా చేర్చాలని కోరారు. కాగా, టి.జూడాల వినతిపత్రంలోని అంశాలపై మంత్రి దామోదర సానుకూలంగా స్పందించారు. జూ.డాక్టర్లకు, ఆసుపత్రిలోని వైద్యులకు, నర్సింగ్ సిబ్బందికి అవసమరైన భద్రతాపరమైన ఏర్పాట్లను చేపడతామని ఈ సందర్భంగా మంత్రి దామోదర జూ.డాక్టర్లకు హామీ ఇచ్చారు. కాగా, కోల్‌కతా వైద్య విద్యార్థిని హత్యకు నిరసనగా జూడాలు ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో సోమవారం కూడా ఆందోళన కొనసాగించారు.

## రుణమాఫీ కాలేదని నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేస్తారా? హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు19:** ప్రజాపాలన అని ప్రచారం చేసుకుంటూ అప్రజాస్వామిక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించడం సిగ్గుచేటు అని తప్పుపడుతూ రుణమాఫీ కాలేదని నిరసనకు దిగన రైతులను అరెస్ట్ చేస్తారా? అని మాజీ మంత్రి,బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. రుణమాఫీ కాలేదని ఆదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియజేస్తున్న రైతులను అరెస్టు చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. పోలీసు యాక్ట్(30 యాక్ట్) పేరు చెప్పి,జిల్లాలో నిరసనలు,ఆందోళనలు చేయొద్దని పోలీసులు హుకుం జారీ చేయడం హక్కులను కాలరాయడమేనన్నారు. ప్రజా పాలన అంటూ అప్రజాస్వామిక విధానాలు పాటిస్తారా అని నిలదీశారు.

## తెలంగాణలో ఇంటింటా రాఖీ సంబురాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు19:** నువ్వు నాకు రక్ష-జీవితాంతం ఒకరినొకరు అండ అంటూ సోదరీ సోదరుల మధ్య అనరాగాన్ని చాటేదే పండుగ రాఖీ. ఈ వేడుకను యావత్ దేశమంతా నిష్టగా జరుపుకుంది. తెలంగాణలో కూడా జోరుగా జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు, ఆయా పార్టీల నేతలు వాళ్ల ఇళ్లలో రాఖీ పండుగు జరుపుకున్నారు. వాళ్ల వద్దకు సోదరీమణులు, మహిళా నేతలు, కార్యకర్తలు వచ్చి రాఖీలు కట్టారు. సిఎం రేవంత్‌రెడ్డికి మహిళా మంత్రులు, ఎంపీ కావ్యతో పాటు మహిళా,ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, బ్రహ్మకుమారీలు ఆయన నివాసానికి వచ్చి రాఖీలు కట్టారు. సోదరి సీతక్కతో నా అనుబంధం రాఖీ పౌర్ణమి నాటి వెన్నలంత చల్లనిది ఈ పండుగ వేళ రాఖీ కట్టిన సీతక్కతో పాటు రాష్ట్రంలోని ప్రతి అడబిడ్డ జీవితంలో పండు వెన్నెల లాంటి ఆనందాలు వెల్లివిరియాలని మనసారా కోరుకుంటున్నట్లు సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. మంత్రి సీతక్క అసెంబ్లీకి వెళ్లి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు రాఖీ కట్టారు. నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కోదండరాంకు మహిళా సోదరీమణులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

**గతంలో సోదరి కవిత రాఖీ కట్టిన ఫొటోలను ట్వీట్ చేసిన కెటిఆర్:** తెలంగాణ భవన్‌లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు మహిళా ప్రజాప్రతినిధులు కెటిఆర్‌కు రాఖీ కట్టారు. సోదరి కవిత తనకు రాఖీ కట్టలేకపోయినా ఎప్పటికీ అండగా ఉంటానని కెటిఆర్ తెలిపారు. గతంలో సోదరి కవిత రాఖీ కట్టిన ఫోటోలను ఎక్స్(ట్విట్టర్) వేదికగా పంచుకుని గుర్తు చేసుకున్నారు. ఇవాళ రాఖీ కట్టలేకపోయినా ఎప్పటికీ అండగా ఉంటాను అని క్యాప్షన్ జోడించారు. ఢిల్లీ మద్యం కేసులో కవిత తిహార్ జైలులో ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తనకు రాఖీ కట్ట వీలులేకపోవడంతో కెటిఆర్ ట్వీట్ చేశారు.

## హాస్టల్‌లో కలుషిత ఆహారం తిని ఎపిలో ముగ్గురు విద్యార్థులు మృతి

**నర్సీపట్నం ఆగస్టు 19, ప్రభాతవార్త:** కలుషిత ఆహారం తిని ముగ్గురు విద్యార్థులు మృతి చెందడంతో పాటు 33 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురికాగా, 12 మంది పరిస్థితి విషమంగా మారింది. నర్సీపట్నం డివిజన్ కోటవురట్ల మండలం కైలాసపట్నం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా అనధికారికంగా నిర్వహిస్తున్న ఒక హాస్టల్లో కలుషిత ఆహారం (ఫుడ్ పాయిజన్) తినడంతో ముగ్గురు పిల్లలు మృతి చెందగా ఇం దులో ఇద్దరుబాలికలు, ఒక బాలుడు ఉన్నారు. పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆరోగ్య విషమంగా ఉన్న ఐదుగురిని విశాఖ కేజీహెచ్‌కు సోమవారం ఉదయం తరలించారు. మిగిలిన వారంతా చింతపల్లి నర్సీపట్నం, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.




సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా గవర్నర్ బిష్ణుదేవ్ శర్మను కలిసిన బ్రహ్మకుమారీలు

# ప్రజల జీవితాల్లో మార్పు తేవాలి

**పదోన్నతుల పొందిన ఉద్యోగులతో విద్యుత్ శాఖ మంత్రి విక్రమార్క**

**హైదరాబాద్,ఆగస్టు 19, ప్రభాతవార్త:** అందరం కలిసి రాష్ట్ర ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని విద్యుత్‌శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) లో పదోన్నతులు పొందిన అధికారులు, ఉద్యగులు సచివాలయంలో సోమవారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. దీన్ని పురస్కరించుకుని మంత్రి విక్రమార్క మాట్లాడుతూ బాగా పనిచే వాతావరణం కల్పించేందుకే పదోన్నతులు ఇచ్చినట్లు చెప్పారు. ప్రజల జీవన స్థితిగతులు మారడం, కొనుగోలు శక్తి పెరగడం, రాష్ట్ర సంపదలో అంతా భాగస్వాములు కావడం వంటి మార్పులు వచ్చినప్పుడే పోరాడి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి ఫలితం ఉంటుందని పేర్కొన్నారు. లేకపోతే కొత్త రాష్ట్రంలో న్యాయం చేయలేని వారిగా నిలబడిపోతామన్నారు. భవి ష్యత్‌లోనూ ఇదే తరహా ప్రోత్సాహాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. టీమ్ స్పిరిట్‌తో ముందుకు వెళ్లలని పిలుపునిచ్చారు.

## అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను కలిసిన సిఎం రేవంత్‌రెడ్డి, రాజ్యసభ అభ్యర్థి అభిషేక్ సింఘ్వీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు19:** కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అసెంబ్లీ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ,రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు,నాయకులు కూడా స్పీకర్‌ను కలిశారు.

## ఆయిల్ పామ్ గెలల తరలింపునకు అనుమతి లేదు
### ఒప్పందాలు ఉల్లంఘించే కంపెనీలపై చర్యలు: మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** తెలంగాణలో పండించిన ఆయిల్ పామ్ గెలలను ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు అనుమతిలేదని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పష్టం చేశారు. ఇందుకు తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించదని తేల్చిచెప్పారు. సచివాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాల మేరకు పురోగతి చూపని కంపెనీలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా లక్ష్యాల్లో వెనకబడిన ఉన్న కంపెనీల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సంబంధిత కంపెనీలు వెంటనే ఫ్యాక్టరీల నిర్మాణం చేపట్టి ఆయిల్ పామ్ గెలల ప్రాసెసింగ్ ప్రారంభించాలన్నారు. ఇదే సమయంలో తెలంగాణ రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా కంపెనీలు ప్రవర్తిస్తే మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. ఆయిల్ పంటల సాగు, బిందు సేద్యానికి గాను తొలి నాలుగేళ్లలో ఎకరానికి 50,918 రూపాయలు రాయితీ ఇవ్వడంతో పాటు, వివిధ ప్రోత్సాహక చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

**మరో 4 వ్యవసాయ మార్కెట్ యార్డులకు నూతన కమిటీలు:** కాగా రాష్ట్రంలోని మరో నాలుగు వ్యవసాయ మార్కెట్ యార్డులకు నూతన కమిటీలను నియమించినట్లు మంత్రి నాగేశ్వరావు తెలిపారు. వీటితో కలిపి మొత్తం 31 మార్కెట్ యార్డులకు నూతన పాలకవర్గాలను నియమించడం జరిగిందన్నారు. సోమవారం సిరిసిల్లా జిల్లాలోని ఎల్లంతకుంట మార్కెట్ యార్డుకు ఛైర్మన్‌గా ఐరెడ్డి చైతన్య, కరీంనగర్ జిల్లాలోని గంగాధరయార్డుకు జాగీరపు రంజిత, మానకొండూరు యార్డుకు మర్రె ఒదెలు, సిద్దిపేట్ జిల్లా బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ యార్డుకు ఛైర్మన్‌గా పులికృష్ణను నియమించినట్లు ప్రకటించారు.

## పారాలింపిక్ గేమ్స్ కోసం గోల్డ్ స్పాన్సర్‌గా ఎస్‌బిఐ లైఫ్

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** మరి కొద్ది రోజుల్లో జరుగనున్న పారిస్ 2024 పారాలింపిక్ గేమ్స్ కోసం గోల్డ్ స్పాన్సర్‌గా వ్యవహరించడానికి పారాలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా (పీసీఐ)తో ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ చేతులు కలిపింది. ఈ సందర్భంగ ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ఆఫ్ బ్రాండ్, కార్పొరేట్ కమ్యూనికేషన్ అండ్ సిఎస్ ఆర్ రవీంద్ర శర్మ సోమవారం ఒక ప్రకటనలో వీటి వివరాలను వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రీడా ప్రేమికులందరితో అర్థవంతమైన అనుసంధానాన్ని ఏర్పరచడం, ఆర్థికంగా సురక్షితమైన భవిష్యత్ కోసం బీమా ప్రాముఖ్యతను గూర్చి అవగాహన కల్పించడానికి పారాలింపిక్ వేదికను ఉపయోగించుకోవడం ఈ భాగస్వామ్య లక్ష్యమని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అసాధారణ క్రీడాకారుల పరిమితులు అడ్డంకులు కాదని, అవి అసాధారణతను సాధించడానికి సోపా నాలు అని నిరూపించారన్నారు. ఒలింపిక్ కమిటీతో భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా ఎస్‌బిఐ లైఫ్ ఆలోచనల్లో స్వాతంత్ర్యాన్ని పెంపొందించడం, క్రీడలలో చేరికకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. మన పారా అథ్లెట్లు అంతర్జాతీయ వేదికపై దేశానికి ప్రాతినిధ్యం వహించేందుకు తీవ్ర ఇబ్బందులను అధిగమించి పోరు సల్పుతున్నారన్నారు. ఒలింపిక్ కమిటీతో చేతులు కలపడం మన పారా అథ్లెట్ల నిజమైన పోరాటం, స్థిరత్వం, ధృఢ సంకల్పం యొక్క అధ్భుతమైన ఫలితాలను తెలుపుతుందని పేర్కొన్నారు. పారాలింపిక్ కమిటీ ప్రెసిడెంట్ దేవేందర ఝఝూరియా ఎస్‌బిఐ లైఫ్‌కు కృతజ్ఞతలు తెలియ చేస్తూ టోక్యో ఫలితాల కంటే ఈ సారి మరిన్ని పతకాలను భారత్ అథ్లెట్లు సాధిస్తారన్నారు. భారతదేశపు అగ్రశ్రేణి ఇన్సూరెన్స్ బ్రాండ్లలో ఒకటైన ఎస్‌బిఐ లైఫ్‌తో భాగస్వామ్యం చేసుకోవడం మంచి పరిణామంగా భావిస్తున్నట్లు వెల్లడించారు.

## సంక్షేమ గురుకులాల్లో కొత్త అభ్యర్థులకు పోస్టింగ్స్
### 60 రోజుల్లో విధుల్లో చేరకుంటే నియామకం రద్దు ఉత్తర్వులు

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనార్టీ, జనరల్ కేటగిరీలకు చెందిన గురుకులాల్లో 8,304 పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేసింది. ఒకటి రెండు కేటగిరీల్లో 500 పోస్టులు మినహా మిగిలిన కేటగిరీల్లో ఉద్యోగాలకు ఎంపికైన వారికి సంబంధిత సంక్షేమ శాఖల గురుకుల విద్యాలయాల సంస్థలు పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేశాయి. ఇవి అందుకున్న నాటి నుండి 60 రోజుల్లో వారికి నిర్దేశించిన చోట విధుల్లో చేరాలని స్పష్టం చేసింది. ఈ క్రమంలో కొత్తగా ఉద్యోగం సాధించిన వారంతా సెప్టెంబరు నెలాఖరుకల్లా తప్పనిసరిగా విధుల్లో చేరాల్సి ఉంది. లేకుంటే వారి నియామకం రద్దవుతుందని సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలు విడుదల చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశాయి. ఈ నేపథ్యంలో మళ్లీ దాదాపు 1,550 పోస్టులు మిగిలిపోయే అవకాశం ఉందని అంచనా.

## రాష్ట్రంలో 800 బోగస్ వ్యాపార సంస్థలు
### స్పెషల్ డ్రైవ్‌కు నోడల్ అధికారి నియామకం

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దాదాపు 800 బోగస్ వ్యాపార సంస్థలు ఉన్నట్లు వాణిజ్య పన్నుల శాఖ గుర్తించింది. ఈ బోగస్ వ్యాపార సంస్థల ఏరివేతకు అక్టోబరు 15 వరకూ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుంది. వ్యాపార లావాదేవీలు నిర్వహించకుండా ఇన్వాయిస్‌లు ఇచ్చే సంస్థలపై చట్టపరమైన చర్యలతో పాటు, అటువంటి వాటిపై క్రిమినల్ కేసులు పెట్టాలని నిర్ణయించారు. కేవలం ఇన్వాయిస్‌లు ఇస్తూ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ ప్రయోజనం పొందుతూ ప్రభుత్వాదా యానికి గండి కొడుతున్న సంస్థలపై నిఘాను విస్తృతం చేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ స్పెషల్ డ్రైవ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ అరవింద్‌రెడ్డిని నోడల్ అధికారిగా నియమిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు.

# బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకలు



మెగాస్టార్ చిరంజీవిని కలిసినందమూరి బాలకృష్ణ స్వర్ణోత్సవవేడుకలకు ఆహ్వానించిన తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగుఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, డైరెక్టర్ అసోసియేషన్, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్, తెలుగు ఫిలింఎంప్లాయిస్ ఫెడరేషన్. నందమూరి బాలకృష్ణ సినీ రంగ ప్రవేశం చేసి 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సెప్టెంబర్ 1న హైదరాబాద్ హైటెక్స్ నోవోటెల్ హోటల్లో తెలుగు సినీ పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రాండ్‌గా సెలబ్రేషన్స్‌ని ప్లాన్ చేశారు. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవిని ఆహ్వానించిన తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్, ఫెడరేషన్ నుంచి భరత్ భూషన్, దామోదర్ ప్రసాద్, ప్రసన్న కుమార్, రాజా రవీంద్ర, జెమినీ కిరణ్, కె.ఎల్.నారాయణ, మాదాల రవి, అనుపం రెడ్డి, నిర్మాత సి కల్యాణ్, డైరెక్టర్ వీర శంకర్, నిర్మాత అశోక్ కుమార్, అనిల్ వల్లభనేని, వీర శంకర్, చిరంజీవి ఈ ఆహ్వానానికి సాను కూలంగా స్పందించారు. అదేవిధంగా నాలుగు సంస్థల పెద్దలతో ముచ్చటించి చేస్తున్న కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు.

# 'జానీ మాస్టర్'కు ఘన సన్మానం

ఇటీవల ప్రకటించిన జాతీయ పురస్కారాల్లో తిరు చిత్రాంబలం సినిమాలోని మేఘం కరుగత పాటకు అవార్డ్ గెలుచుకున్నారు ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్. ఆయనకు చిత్రపరిశ్రమ ప్రముఖుల సమక్షంలో హైదరాబాద్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో డ్యాన్సర్స్ అసోసియేషన్ నాయకులు, తెలుగు ఫిలం ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని, ఫిలింఛాంబర్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, నిర్మాతలు ప్రసన్న కుమార్, దామోదర్ ప్రసాద్, శేఖర్ మాస్టర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఫిలింఫెడరేషన్ నాయకులు సురేష్ మాట్లాడుతూ, డ్యాన్స్, ఫైట్స్ క్రాఫ్ట్‌ల్లో మనం ఇతర చిత్ర పరిశ్రమల నుంచి అవమానాలు ఎదుర్కొన్నాం. ఈ అవమానాలను ఎదుర్కొని నిలబడి ఈ రోజు జాతీయ అవార్డ్ అందుకునే స్థాయికి ఎదిగాం. మనకు జాతీయ అవార్డ్ తీసుకొచ్చిన జానీ మాస్టర్‌కి శుభాకాంక్షలు చెబుతున్నాం. జానీ మాస్టర్ సాధించిన జాతీయ అవార్డ్ తెలుగు చిత్ర పరిశ్రమకు గర్వకారణం. ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని మాట్లాడుతూ, బెస్ట్ కొరియోగ్రాఫర్‌గాజాతీయ అవార్డ్ గెలుచుకున్న జానీ మాస్టర్‌కి కంగ్రాట్స్. ఆయన ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నా. జానీ మాస్టర్ గెలుచుకున్న నేషనల్ అవార్డ్ ఇతర డ్యాన్సర్స్‌కు ఇన్స్పిరేషన్ కావాలి. ఈ కార్యక్రమంలో ఇటీవల ఫిలింఛాబర్ అధ్యక్షుడిగా ఎన్నికైన భరత్ భూషణ్ ఉన్నారు. ఆయన మన సినీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంతో గతంలో ఎలాగైతే చొరవచూపించారో ఇకపై కూడా అలాగే సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాం అన్నారు. నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, మన గురించి ఎవరేం అనుకున్నా మనం సాధించే విజయాలే జవాబు చెబుతాయి. మీ అసోసియేషన్‌లోని సమస్యలు మీరే పరిష్కారం చేసుకోవాలి. బయటకు రాకుండా చూసుకోవాలి. జానీ మాస్టర్‌కు తమిళ సినిమాకు నేషనల్ అవార్డ్ వచ్చింది. కాబట్టి కళాకారులకు భాషతో సంబంధం లేదు అన్నారు. శేఖర్ మాస్టర్ మాట్లాడుతూ, నేను, గణేష్, జానీ దాదాపు ఒకే సారి కెరీర్ స్టార్ట్ చేశాం. జానీ మాస్టర్‌కు నేషనల్ అవార్డ్ రావడం చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. మా అందరికీ ఆ అవార్డ్ వచ్చినట్లు ఆనందిస్తున్నాంఅన్నారు. నిర్మాత ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, ఎల్వీ ప్రసాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జానీ మాస్టర్ సన్మానం జరగడం సంతోషంగా ఉంది అన్నారు. జానీ మాస్టర్ మాట్లాడుతూ, ఈసన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన వారికి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలందరికీ కృతజ్ఞతలు. మీడియా మిత్రులు మమ్మల్నిఎప్పుడూ బాగా సపోర్ట్ చేస్తుంటారు. సినిమాకు ఆది అంతం నిర్మాతే. ఆయన లేకుంటే హీరోలు కూడాలేరు. ప్రభుదేవా చేసిన వెన్నులవే వెన్నెలవే పాట నాకు చాలా ఇష్టం. ఆ పాటకు నేషనల్ అవార్డ్ వచ్చింది. ఇలాంటి పాట ఒకటి నేనూ చేయాలనే కలగనేవాడిని. ఆ అవకాశం ధనుషన తిరుచిత్రాం బలంతో నాకు దక్కింది. అక్కడ ఎంతో మంది కొరియోగ్రాఫర్స్ కూడా ఈ పాటకు కొరియోగ్రాఫ్ చేసేందుకు నన్నే పిలిపించారు ధనుష్. తెలుగు డ్యాన్స్ మాస్టర్స్ కు బాగా అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించింది పవర్ స్టార్ పవన్ కల్యాణ అన్నారు.




# 'క' ఫస్ట్ లుక్ రిలీజ్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ 'క' సినిమాలో హీరోయిన్ నయన్ సారిక సత్యభామగా ఆకట్టుకోనుంది. ఆమె క్యారెక్టర్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. లంగా వోణిలో ట్రెడిషనల్ మేకోవర్‌లో నయన్‌సారిక సత్యభామగా అందంగా కనిపిస్తోంది. 'క' సినిమా కథలో నయన్ సారిక సత్య భామ పాత్రకు మంచి ప్రాధాన్యత ఉండనుంది. క సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో క సినిమాను రూపొందిస్తున్నారు. ఈసినిమా త్వరలో తెలుగులో పాటు తమిళ, మల యాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నారు. నటీనటులు: కిరణ్ అబ్బవరం, నయన్ సారిక, తన్వీ రామ్, తదితరులు. టెక్నికల్ టీమ్: ఎడిటర్: శ్రీ వరప్రసాద్, డివోపిస్: విశ్వాస్ డానియేల్, సతీష్ రెడ్డి మాసం, మ్యూజిక్: సామ్ సిఎస్, ప్రొడక్షన్ డిజైనర్: సుధీర్ మాచర్ల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: చవాన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: రితికేష్ గోరక్, లైన్ ప్రొడ్యూసర్: కెవిఎల్ మదన్.



# 'మెకానిక్ రాకీ' డబ్బింగ్ షురూ

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తన అప్ కమింగ్ మూవీ 'మెకానిక్ రాకీ'తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందించారు. ఈ చిత్రానికి రవితేజ ముళ్లపూడి రచన, దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి తన ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మించారు. సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గేర్, ఫస్ట్ సింగల్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సినిమా డబ్బింగ్ స్టార్ట్ అయ్యింది. మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి జెక్స్ బిజోయ్ మ్యూజిక్ అందిస్తున్నారు. మనోజ్ కటసాని సినిమాటోగ్రఫీ, అన్వర్ అలీ ఎడిటర్, క్రాంతి ప్రియం ప్రొడక్షన్ డిజైనర్, సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. మెకానిక్ రాకీ అక్టోబర్ 31న దీపావళికి విడుదల కానుంది. తారాగణం: విశ్వక్ సేన్, మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్, నరేష్, వైవా హర్ష, హర్షవర్ధన్, రోడీస్ రఘు రామ్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రవితేజ ముళ్లపూడి, నిర్మాత: రామ్ తాళ్లూరి, ప్రొడక్షన్ బ్యానర్: ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్, సంగీతం: జేక్స్ బిజోయ్, డివోపి: మనోజ్‌కటసాని, ప్రొడక్షన్ డిజైనర్: క్రాంతి ప్రియం, ఎడిటర్: అన్వర్ అలీ, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: సత్యం రాజేష్, విద్యా సాగర్ జె.



# 'ఆయ్' టీమ్‌కి అభినందనలు

మ్యాడ్ ఫేమ్‌నార్నే నితిన్, నయన్ సారిక హీరోహీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'ఆయ్'. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ చిత్రం రిలీజైంది. తొలి ఆట నుంచే సినిమా పాజిటివ్ బజ్‌తో ఇటు ప్రేక్షకులను, అటు విమర్శకులును మెప్పించి సూపర్ హిట్ టాక్ మంచి వసూళ్లను సాధిస్తోంది. ఆయ్ సక్సెస్ చిత్ర యూనియట్‌కు పాజిటివ్ రివ్యూస్ రావటంతో పాటు టీమ్ ఎఫర్ట్‌ఉ అందరూ ప్రశంసిస్తున్నారు. సక్సెస్ ఎంజాయ్ చేస్తోన్న ఆయ్ టీమ్‌కు మరో అద్భుతమైన ప్రశంసలు దక్కింది. అదెవరి నుంచో కదు. మ్యాన్ ఆఫ్‌దిమాసెస్ ఎన్టీఆర్ నుంచి . ఈ స్టార్ హీరో చిత్ర యూనిట్ ప్రత్యేకంగా కలుసుకున్నారు. బాక్సాఫీస్ దగ్గర గట్టి పోటీ వున్న పుటికీ'ఆయ్' చిత్రం బ్లాక్ బస్టర్ కావటంపై ఎన్టీఆర్ చిత్ర యూనిట్‌ను అభినందించారు. తారక్‌ను చిత్ర నిర్మాత బన్నీవాస్, హీరో నార్నే నితిన్, నిర్మాత ఎస్.కె.ఎన్ హీరోయిన్ నయన్ సారిక, అంకిత్‌కొయ్యా, రాజ్‌కుమార్ కసిరెడ్డి కలుసుకున్నారు. ఎన్టీఆర్ వంటి స్టార్‌హీరో నుంచి ప్రశంసలు దక్కడం అనేది ఆయ్ చిత్ర యూనిట్‌కు సరికొత్త ఉత్సాహాన్నిస్తుందనటంలో సందేహం లేదు. మంచి కంటెంట్‌తో తెరకెక్కిన ఈచిత్రం బాక్సాఫీసు దగ్గర కలెక్షన్స్‌ను రాబడుతోంది. ప్రముఖ నిర్మాత అల్లుఅరవింద్ సమర్పణలో బన్నీవాస్, విద్యాకొప్పినీడి నిర్మాతలుగా గోదావరి బ్యాక్‌డ్రాప్ ఫన్ ఎంటర్‌టైన్‌గా ఆయ్ చిత్రం రూపొందింది. అంజికె.మణి పుత్ర ఈ చిత్ర దర్శకుడిగా పరిచయమయ్యారు.






# 'క్యుజి' వరల్డ్ వైడ్ విడుదల

జాకీషరాఫ్, సన్నీలియోన్, ప్రియమణి, సారా అర్జున్ ముఖ్యపాత్రల్లో ఫిల్మ్ నటి ప్రొడక్షన్స్, వై స్టూడియోస్ పై వివేక్‌కుమార్ కన్నన్ నిర్మించి, దర్శకత్వం వహించిన సినిమా క్యుజి. మరో నిర్మాతగా గాయిత్రి సురుష్ వ్యవహరించారు. ఎంతో హై కాంపిటేషన్లో ఈ సినిమా తెలుగు వరల్డ్ వైడ్ రిలీజ్ రైట్స్‌ని సొంతం చేసుకొని నిర్మాత ఎం. వేణుగోపాల్ రుషికేశ్వర్ ఫిలిమ్స్ బ్యానర్‌పై రిలీజ్ చేస్తున్నారు. భారీ క్యాస్టింగ్‌తో వస్తున్న ఈ సినిమాకు సంబంధించిన టీజర్ ఇటీవల విడుదలై మంచి రెస్పాన్స్‌ని అందుకుంటోంది. ఈ సందర్భంగా నిర్మాత ఎం వేణుగోపాల్ మాట్లాడుతూ, ఎంతో హేవీ కాంపిటీషన్లో కూడా ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ రైట్స్ నాకు ఇచ్చినందుకు తమిళ నిర్మాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ సినిమా టీజర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. అదే విధంగా ఇప్పుడు రిలీజ్ అయిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. జాకీషరాఫ్, ప్రియమణి, సన్నీలియోన్, సారా నటన సినిమాకి హైలెట్‌గా నిలుస్తాయి. అతి త్వరలో సినిమాని మూడు సంస్థల ద్వారా తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాము. తెలుగు ప్రేక్షకులు కంటెంట్ ఉంటే చిన్న సినిమా పెద్దపెద్ద సినిమా అన్న తేడా లేకుండా మంచి విజయాన్ని అందిస్తారు. ఈ సినిమాను కూడా ఆదరించి పెద్ద సక్సెస్ చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు.

నటీనటులు: జాకీషరాఫ్, ప్రియమణి, సన్నిలియోన్, సారా అర్జున్.

టెక్నీషియన్స్: బ్యానర్: రుషికేశ్వర్ పిలిమ్స్, పిల్మ్ నటి ప్రొడక్షన్స్, వై స్టూడియోస్, నిర్మాతలు: ఎం.వేణుగోపాల్, వివేక్ కుమార్ కన్నన్, గాయిత్రిసురేష్, డిఓపి: ఆరుణ్ బాత్మ నబన్, మ్యూజిక్: డ్రమ్స్ శివమణి, ఎడిటర్: కె.జె. వెంకటరమణన్, దర్శకత్వం: వివేక్‌కుమార్ కన్నన్, డిజిటల్ మీడియా: డిజిటల్ దుకాణం, పిఆర్‌ఓ: మధు విఆర్ తదితరులు.



# శివాజీ -లయ హిట్ కాంబినేషన్ ఈజ్ బ్యాక్

శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నం.2గా శివాజీ లయలు హీరో హీరోయిన్లుగా ఓ సరికొత్త క్రైమ్ కామెడీ థ్రిల్లర్ రూపుదిద్దుకుంటుంది. ఈ సినిమాతో సుధీర్ శ్రీరామ్ అనే దర్శకుడు తెలుగు చిత్ర పరిశ్రమకి పరిచయం కాబోతున్నారు. ఈ సినిమాకి నిర్మాత కూడా శివాజీ కావడం మరో విశేషం. ఈ చిత్రానికి సంబంధించిన పూజ కార్యక్రమాలు ఇటీవలే నిర్వహించారు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు క్లాప్ కొట్టగా, శివాజీ కుమారుడు రిక్కీ కెమెరా స్విచ్ ఆన్‌చేశారు. నిర్మాతలు బెక్కెం వేణుగోపాల్, దిల్‌రాజు, దర్శకుల బోయపాటి శ్రీను చేతుల మీదుగా స్క్రిప్ట్‌ని అందుకోగా, ఫస్ట్ డైరెక్షన్ బోయపాటి శ్రీను చేస్తారు. ఇంతకు ముందు శివాజీ లయ జంటగా కలిసి నటించిన సినిమాలు 'మిస్టమ్మ' 'టాటా బిర్లా మధ్యలో లైలా', 'అదిరిందయ్యా చంద్రం' బాక్సాఫీసు వద్ద భారీ విజయాన్ని సాధించడమే కాకుండా ఇద్దరికీ హిట్ పెయిర్ అనే ట్యాగ్‌ని కూడా అందించాయి. మళ్లీ వీరిరువు జంటగా నటించనుండటంతో, అటు పరిశ్రమలో ఇటు ప్రేక్షకులోలన యెనలేని ఆసక్తి నెలకొంది. ఈ నెల 20 నుండి ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ సినిమాకి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెలువడనున్నాయి.



# నచ్చిన చాక్లెట్ చేసుకోవచ్చు

**చాక్లెట్ అంటే మెచ్చని అమ్మాయి ఉంటుందా? దానికి ఆరోగ్యాన్నీ, కాస్త సాయాన్నీ జోడిద్దాం అనుకుంది శీతల్ సక్సేనా. దాని ఫలితమే 'కోల్‌కల్'. తక్కువ వ్యవధిలోనే వినియోగదారులను ఆకర్షిస్తోన్న ఆ వ్యాపారమేంటో తెలుసుకుందామా?**



ఓ రోజు సోషల్‌మీడియాలో చాక్లెట్ తయారీ వీడియో చూసిందట శీతల్. ఈమెది ఢిల్లీ. మామూలుగానే చాక్లెట్లంటే పిచ్చి. దాన్ని చూశాక తయారీపైనా ప్రేమలో పడిందట. చాక్లెట్‌కీ వయసుకీ సంబంధమే లేదు. దాన్ని చూడగానే ఎవరికైనా నోట్లో నీళూకలరతాయి. అమ్మాయిలైతే మరీనూ! అలాంటప్పుడు స్వయంగా చేయడంలో ఉన్న ఆ ఆనందాన్ని ఇతరులకీ అందిస్తే ఎలా ఉంటుంది అనిపించింది శీతల్‌కి. కొంత రిసెర్చ్ చేసి 'కోలోకల్ ప్రారంభించింది. దేశంలో తొలి లైవ్ చాక్లెట్ ఫ్యాక్టరీ అది. అంటే తాము కొనుక్కునే చాక్లెట్లు ఎలా తయారవుతాయో కొనుకునేవారు స్వయంగా చూడొచ్చు. వారాంతాల్లో వాళ్లే స్వయంగా చేసుకునే వీలునూ కల్పిస్తుంది. అయితే దీనికి సాయాన్నీ జోడించాలనుకుంది శీతల్. అందుకే దేశీ రైతుల దగ్గర్నుంచే కోకోవా, నట్స్‌ని




సేకరిస్తుంది. చక్కెరకు బదులుగా చెరకు రసాన్ని ఉపయోగిస్తుంది. చాక్లెట్ల తయారీకి నిపుణులనూ ఎంచుంది. హేజల్ నట్స్, నట్స్, కారమిల్.. అంటూ బోలెడు రకాల స్పెషల్ బార్లను తీసుకొచ్చినచంది. దేశీ చాక్లెట్లంటూ వాటికి ప్రచారం బాగా వచ్చింది. దీంతో దేశీయంగానే కాదు, విదేశాలకూ ఎగుమతి అవుతున్నాయి. కార్పొరేట్ సంస్థలు ఆర్డర్లు ఇచ్చి మరీ చేయించు కుంటున్నాయి. జనాల తాకిడి పెరిగాక చుట్టూ పచ్చదనం కనిపించేలా కెఫేనీ ప్రారంభించింది. చాక్లెట్‌తో కూడిన స్వీట్లు, కేక్‌లు, ఐస్‌క్రీమ్స్.. ఇలా ఎన్నింటినో జోడించింది. దీంతో వారాంతాల్లో స్నేహితుల బృందాలు, కుటుంబాలతో కెఫ్‌శ్రీ మొత్తం కిటకిటలాడుతోందట. భలే ఆలోచన కదూ ! □

# 'నో ఆయిల్, నో బాయిల్' హోటల్..

**వండి వార్చడానికి ఆ రెస్టరంటులో పొయ్యి ఉండదు. నూనె కనిపించదు. అయినా ఉడికించకుండానే గారెలు, పాయసం వంటివాటితో క్షణాల్లో రుచికరమైన భోజనాన్ని వడ్డిస్తారీమె. ఈ రుచులకు విదేశాల నుంచి వచ్చేవారూ ఫిదా అవుతున్నారు. పోషకాహారంపై అవగాహన కలిగిస్తూ 'నో ఆయిల్- నో బాయిల్' హోటల్ నిర్వహిస్తున్న కన్నమ్మ నీలకంఠన్‌ను గూర్చి తెలుసుకుందాం...**



మాది తమిళనాడులోని అరియలూరు జిల్లా. హాస్టల్‌లో ఉండి చదువుకున్నా. బిసిఎ పూర్తి చేసిన తర్వాత టెకీ మణికంఠన్‌తో పెళ్లైంది. అప్పటికే నెలసరి రెగ్యులర్‌గా లేదు. పెళ్లైన ఆరునెలలకు పిల్లలకోసం పరీక్షలు చేయించుకున్నప్పుడు పిసిఓడి, థైరాయిడ్, మధుమేహం ఉన్నాయని తెలిసింది. గర్భాశయంలో ఫలోపియన్ ట్యూబ్స్ మూసుకోవడంతో పిల్లల కోసం ఐవిఎఫ్ సూచించారు. మావారి సలహాతో మైదా, ఉప్పు, చక్కెర, అన్నానికి దూరంగా ఉండి, పోషకాహారం,నూనె లేని వంటలు, పండ్లు తిన్నాను. ఆరు నెలలకు పీరియడ్స్ రెగ్యులర్ అయ్యాయి. సహజస్థింగా తల్లి అయ్యే అవకాశమే లేదన్న నాకు, ఏడాది తర్వాత సుఖప్రసవంతో పాప పుట్టింది.

**శిక్షణతో...** మహిళల్లో పెరుగుతున్న సంతానలేమి, అధికబరువు, థైరాయిడ్ సమస్యలకు ఆహారపుటలవాట్లే కారణమని చెప్పాలనిపించింది. నూనె లేచి, ఉడికించని ఆహార తయారీని కోయంబత్తూరు శివకుమార్ చేస్తున్నారని తెలిసింది. ఆసక్తితో ఏడాదిపాటు ఆయన దగ్గర శిక్షణ తీసుకున్నా.. అదయ్యాక చెన్నై, పల్లికరణైలో 'నో ఆయిల్-నో బాయిల్' రెస్టరంటు ప్రారంభించా. ఇక్కడ పొయ్యి, నూనె ఉండవు. దేన్నీ ఉడికించం. అల్పాహారంగా ఇడ్లీ, పొంగలి, పుట్టు, మిల్లెట్స్ ఉప్మా చేస్తాం. ఇక మధ్యాహ్న భోజనంలో అన్నం తయారీ కోసం తూయమల్లి, సంబా వంటి 40రకాల సంప్రదాయ ధాన్యాలను అటుకులు చేసి భద్రపరుస్తాం. వీటిని శుభ్రపరిచి అరగంట సేపు నానబెట్టి పిండితే పొడిపొడి అన్నం సిద్ధం. దీనికి నిమ్మకాయ, మామిడికాయ, పుదీనా, ఉసిరి కలిపి స్పెషల్ రైస్‌లూ చేస్తాం. అరటికాయ, బెండకాయ వంటి కాయగూరలను చాలా సన్నగా కట్ చేసి నిమ్మరసం, మిరియాలపొడి పట్టించి గంటకుపై నానబెట్టి, అందులో మిగిలిన పదార్థాలను వేసి కొబ్బరి చల్లి రుచికరమైన వేపుళ్లుగా అందిస్తాం. ఇలాగే మామిడికాయ, దోసకాయ, సొరకాయ ముక్కలతో చేసే పచ్చళ్లను ఇష్టపడతారు. కందిపప్పు, ధనియాలు, జీలకర్రను బాగా ఎండబెట్టా పొడి చేసి ఉంచుతాం. సాంబారు కోసం ముందుగా నిమ్మరసంలో టొమాటో, మామిడికాయ ముక్కలను కాస్త మెత్తబడే వరకూ నానబెడతాం. కందిపప్పు పొడిని నీటిలో వేసికాసేపు నానిన తర్వాత కూరగాయల ముక్కలను వేసి కొబ్బరి, సాంబారుపొడి కలుపుతాం. అలాగే నిమ్మ, మామిడికాయల రసం చేస్తాం. కూరగాయలతో పులుసులు, మొలకెత్తిన విత్తనాల సలాడ్స్ ఇస్తాం. ఇక కొబ్బరిపాలు, బాదం పాయసం ఉంటుంది. బైండింగ్, సోకింగ్, మిక్సింగ్ పద్ధతులను



వినియోగించి 16 రకాల వంటకాలు చేస్తున్నాం.

**వడ నుంచి మిల్క్‌షేక్స్ వరకు .....** ఎండుకొబ్బరి, చిన్నగా తరిగిన బాదం, పిస్తా ముక్కలు, జీలకర్ర, సొంపు, గరంమసాలా వంటివన్నీ 20 నిమిషాలు నానబెడతాం. కొబ్బరిలో సహజంగానే నూనె శాతం ఉంటుంది. నానిన ఈ మిశ్రమంలో అరటి, మునగ, గులాబీ, మందారపూలలో వడకు కావాల్సి దాన్ని కలిపి మళ్లీ నాననిస్తాం. ఈ మిశ్రమాన్ని అరిటి ఆకు మీద చేత్తో ఒత్తితే వడ తయారువుతుంది. హెర్బల్ చట్నీలు, బీరకాయ శాండ్‌విచ్, పొట్లకాయ కట్‌లెట్, సొరకాయ నూడుల్స్, బాదం, పిస్తా, వేరుశనగతో ఎనర్జీ లడ్డు మావద్ద ప్రత్యేకం. పూలతో చేసే ఎనర్జీ డ్రింక్స్, మిల్క్ షేక్స్ కూడా. మూలికలతో సూప్స్, తాజా పూలు, పండ్లతో ఐస్‌క్రీమ్‌లూ ఉంటాయి.

**వీటికి దూరం ...** మావద్ద పాల ఉత్పత్తులుండవు. కొబ్బరిపాలతోనే పెరుగు, పాయసం చేస్తాం. పలుపు, కారం, తీపికి నిమ్మ, అల్లం, మిరియాలు, తాటి, చెరకు బెల్లం వాడతాం. ఈ ఆహారంలో ప్రొటీన్లు, ఖనిజ లవణాలు, విటమిన్లు మెండుగా ఉంటాయి. నిమ్మరసంలో నానబెట్టి, ఉడికించని కూరగాయల్లో పోషకాలు పోకుండా ఉంటాయి. పీచు పుష్కలం. దీంతో జీర్ణశక్తి మెరుగ్గా ఉంటుంది. కొలెస్ట్రాల్ ఉండదు. వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. నూనెలేని వడలు, పచ్చళ్లు, కూరల వల్ల కెలోరీల సమస్యరాదు. దీంతో మా వద్దకు మోడలింగ్ చేసేవారు. అధికబరువు నియంత్రించుకునేవారు వస్తుంటారు. రాష్ట్రేతరప్రాంతాల నుంచే కాకుండా విదేశాల నుంచి వచ్చేవాళ్లు కూడా ఈ రుచులకు ఫిదా అవుతారు. వివాహాది శుభకార్యాల్లోనూ వడ్డిస్తున్నాం. □

# మీ మౌత్‌వాష్ ఎలాంటిది?

**మామూలుగా మనం నోటి శుభ్రత కోసం మౌత్‌వాష్ లిక్విడ్‌లు వాడుతుంటాం.** అందులోనూ ఆల్కహాల్ బేస్డ్‌వి వాడే అమ్మాయిల సంఖ్యా ఎక్కువే. మీరూ ఆ జాబితాలో ఉన్నారా? అయితే, వాటి విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిందే. ఎందుకంటే, ఈ లిక్విడ్‌లోని హానికర రసాయనాలు మన ఆరోగ్యానికి చేటు చేస్తాయట. దీన్ని 3 నెలలపాటు తరచూ వాడితే..చిగుళ్ల సమస్యలతోపాటు పేగు క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. సాధారణంగా మన నోట్లో మంచీ, చెడూ రెండు రకాల బ్యాక్టీరియా ఉంటుంది. అయితే, ఈ లిక్విడ్‌లోని హానికర రసాయనాలు



యాక్టినోబ్యాక్టీరియా కూడా

ఈ ఆల్కహాల్

జీర్ణక్రియకూ, నోటి శుభ్రతకూ ఉపయోగపడే కీలకమైన ఓరల్ మైనరకోబయోమ్‌లను నాశనం చేస్తాయట. అంతేకాదు, బిపిని నియంనరతించే

**రోజు వారీ వంటకాల్లో భాగంగా నిమ్మను చాలా రకాలుగా వాడేస్తుంటాం. రసం పిండి తొక్కల్ని పారేస్తాం. కానీ, ఈ సారి అలా చేయొద్దు. దీనినన విడిగానో లేదంటే కాస్త వంటసోడా చేర్చో వినియోగిస్తే ఎన్నో లాభాలు.**

నిమ్మని ఆల్‌పర్పస్ క్లీనర్‌గా వాడొచ్చు. తొక్కల్ని చిన్న చిన్న ముక్కలుగా తరిగి ఓ బాటిల్ వేసి కాసిని నీళ్లు పోయండి. రాత్రంతా ఉంచి ఉదయాన్నే కాస్త వంట సోడా చేర్చి ఈ మిశ్రమాన్ని గిన్నెలు, ఫ్లోర్ దుస్తులు.. ఇలా వేటినైనా శుభ్రం చేసేందుకు వాడొచ్చు.

# నిమ్మ తొక్కే కానీ..

◆ తెల్ల దుస్తులు ఇట్టే మురికి పట్టేస్తాయి. మరకలు ఓ పట్టాన వదలవు. అంతేకాదు ఉతుకుతూ ఉంటే కొన్నాళ్లకు రంగూ తగ్గుతాయి. ఈ ఇబ్బందులకు చెక్ పెట్టాలంటే వాడేసిన నిమ్మచెక్కపై కాస్త సర్ఫ్ వేసి.. మచ్చపై రుద్ది, కాసేపాగి దాన్ని ఉతికితే సరి. ఇవి కొత్తవాటిలా మెరవాలంటే ఉతికే నీళ్లలో కాస్త నిమ్మరసమూ చేర్చాలి.



◆. మొక్కల చుట్టూ ఉండే మట్టిలో ఒక్కోసారి చీమలు పడుతూ ఉంటాయి. ఇలాంటప్పుడు నిమ్మచెక్క నాలుగైదు లవంగాలు మెత్తగా నూరి మొదళ్ల చుట్టూ వేస్తే సమస్య దూరమవుతుంది.

◆ నిమ్మచెక్కపై కాస్త బేకింగ్ సోడా చల్లి బోర్డుపై గట్టిగా రుద్దితే సరి. జిడ్డు తొలగిపోతుంది. బ్యాక్టీరియా, ఫంగస్ దరిచేరవు. □

# జలుబా.. వంటిల్లు ఉందిగా!

ఎంత జాగ్రత్తగా ఉన్నా సరే.. ఈ కాలంలో ఒక్కోసారి వర్షంలో తడుస్తుంటాం. దాంతో జలుబూ, దగ్గుల బారిన పడుతూనే ఉంటాం. అలాంటప్పుడు వెంటనే ట్యాబ్లెట్ వేసుకోకుండా.. వంటింట్లో అందుబాటులో ఉండే పదార్థాలతోనూ తగ్గించుకోవడానికి ప్రయత్నించొచ్చు. అవేమిటంటే..





✦ వెల్లుల్లి పాయల్లో అల్లిసిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. అది జలుబూ, దగ్గూ, ఫ్లూ జ్వరాల బారిన పడకుండా కాపాడుతుంది. అలాగే వాపు, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రోగ నిరోధకశక్తినీ పెంచుతుంది. మానసిక ఒత్తిడి తగ్గించి, కణాల ఉత్పత్తి మెరుగయ్యేలా చేస్తుంది.

✦ నువ్వుల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. అవి రక్తపోటును నియంత్రి స్తాయి. వెంటనే శక్తి వచ్చేలా చేస్తాయి. రక్తహీనత నుంచీ కాపాడతాయి. చర్మాననన ముడతలు పడనీయకుండా ఆరోగ్యంగానూ ఉంచుతాయి అందుకే నువ్వులను ఏదో రూపంలో తినడం అలవాటు చేసుకుంటే అనేక అనారోగ్యాల నుంచి బయట పడొచ్చు. ✦. విటమిన్-సి ఉన్న కూరగాలూ, పండ్లూ తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇలా ఎన్నో ఇబ్బందులను వంటింటి చిట్కాలతో తగ్గించుకోవడానికి ప్రయత్నించొచ్చు. □

# పిల్లలు నిద్రపోవడం లేదా ?

**రాత్రి 11 గంటలైనా ఎనిమిదేళ్ల కొంది మంది పిల్లలు పట్టడం లేదు అంటారు. అలాగే 15 ఏళ్ల పిల్లలు కూడా కొంత నిద్రపోవడానికి ఆసక్తి చూపారు.** పగలంతా స్కూల్, హోంవర్క్ అంటూ అలసిపోతారు. అయినా నిద్రలేమికి గురవుతున్నారంటే దానికి కారణం స్క్రీన్, డిజిటల్ టెక్నాలజీ ప్రభావమే అంటూన్నారు నిపుణులు. ఈ సమస్యను పరిష్కరించక పోతే, పిల్లలు శారీరక, మానసిక అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



పిల్లల్లో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మెదడు పని తీరు మెరుగ్గా ఉండాలంటే చిన్నప్పటి నుంచి వాళ్లకు నాణ్యమైన నిద్ర అవసరమెంతో ఉంది. కంటినిండా నిద్ర వాళ్ల మెదడుపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. శారీరక ఎదుగుదలకు దోహదపడుతుంది. కానీ నిద్రకు ముందు ఫోన్ వినియోగిస్తే అది పిల్లల మెదడు, మనసును ఉత్తేజ పరుస్తుంది. అలాగే ఫోన్, టాబ్లెట్, టివి నుంచి వెలువడే నీలి కాంతి మెదడులో సహజంగా విడుదలయ్యే మెలటోనిన్ స్థాయులను నిరోధి స్తుంది. ఇది నిద్రను ప్రభావితం చేస్తుంది. స్నేహితు లతో చాట్ చేయడం, గేమ్స్, రీల్స్ చూడటం వంటివన్నీ నిద్రపోవాలనే ఆసక్తిని తగ్గిస్తాయి. అంతేకాదు, రోజులో ఎప్పుడైనా ఫోన్ లేదా టివిలో చూసిన హింసాత్మక కంటెంట్ ప్రభావమూ పిల్లల మెదడుపై పడి నిద్రను దూరం చేస్తుంది.

**నివారించడమెలా...** సాయంత్రంవేళల్లో స్నేహితులతో కలిసి ఆడుకోవడానికి పిల్లలను ప్రోత్సహించాలి. ఉందయం లేదా సాయంత్రం తల్లిదండ్రులు పిల్లలతో సరదాగా కాసేపు నడిస్తే, నక్రమేపీ వారికి వ్యాయామం అలవడుతుంది. శారీరక శ్రమతో కండరాలు అలిసి హాయిగా నిద్రపోతారు. ఫోన్ వాడకానికి పరిమిత సమయాన్ని కేటాయించి, నిద్రవేళకు గంట ముందే డిజిటల్ వినియోగాన్ని నిలిపేసేలా అలవాటు చేయాలి. నిద్రపోయే ముందు తల్లిదండ్రులు వారికి కథలు చెప్పడం, ఆ రోజు విశేషాలను అడిగి తెలుసుకోవడం వంటివి చేయాలి. ముఖ్యంగా నిద్రపోయే ముందు ఇంటిల్లిపాది ఒకచోట ఫోన్లన్నీ భద్రపరచాలనే నియమాన్ని పెట్టుకోట్టుకోవాలి. అంతేకాదు, పడకగదిలో పెద్దవాళ్లూ కంప్యూటర్, స్మార్ట్‌వాచ్‌లను వినియోగించే అలవాటుంటే మానేయడం మంచిది. లేదంటే వాటి నుంచి వచ్చే నీలికిరణాలు పిల్లల నిద్రపై చెడు ప్రభావం చూపుతాయి. బెడ్‌రూంలో టివి వంటివి లేకుండా ఆ ప్రాంతాన్నంతా సాంకేతికతరహితంగా మార్చితేనే పిల్లలు కంటినిండా నిద్రపోతారు.సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతారు. □

# కామాక్షి- కన్యాకాపరమేశ్వరి

ఒకసారి కన్యకాపరమేశ్వరి ఆలయంలో కంచి పరమాచార్యులవారు ఉపన్యసించారు. అందులో కొన్ని విషయాలు. ప్రతి పనిషి నిత్య జీవనంలో చెడ్డ ఆలోచనలు, చెడ్డ ఆశలు, కోపమువలన మనసుకు మలినం పడుతుంది. దీన్ని ప్రతి నిత్యము శుద్ధి చేసుకోవాలి. అలా శుద్ధి చేసుకోవటం వలన చెడు భావనలు దుఃఖము దరి చేరవు. మనస్సును శుద్ధి చేసే జలం ముఖ్యము. అమ్మ సన్నిధిలో ఎంతటి వాడికైన చెడ్డ ఆలోచనలు పోయి మనసు ప్రశాంతత పొందుతుంది. ఆలాగే ఆపరాశక్తి సన్నిధిలో తన మనస్సులోని కల్మషాన్ని కడుకోవాలి. ఆ పరాశక్తి ఇక్కడ వాసవి కన్యకాపరమేశ్వరి రూపంలో నెలకొనివున్నది. ఆ జన్మకే జనని అయిన అమ్మను కన్యకగా కొలవటం మన పూర్వీకుల మేధస్సుకు అర్థం పడుతోంది. శ్రీ వాసవీకన్యకా పరమేశ్వరిగా అవతరించిన పరాశక్తియే కంచిలో కామాక్షిగా నెలసినది. ఆదిశంకరాచారునయల వారు కంచిలో శ్రీ చక్రం ప్రతిష్టించి, అనేక పీఠాలను స్థాపించారు. అందులో ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే ముందుతరాలకు మన శాస్త్రాలను తేల్చడం. అందువలన ధర్మమార్గాన్ని వదలక జనులు పయనించేటట్లు చేయడం. ప్రస్తుతం నైతిక విలువలు అంతరించిపోతున్నాయి. మనసు మారాన్ని కులాలుగా వర్గాలుగా విభజించటం మనలో తారతమ్యాలను తీసుకురావడం కోసం కాదు. సమహాలుగా విభజించి, వారి క్షేమాన్ని పంచాయితీ పెద్దలు పరిరక్షించుడం కొరకే ధర్మరక్షణ కొరకే సంఘంలో ప్రతిసమూహమూ భక్తిగా పనిచేసుకుంటూ దేశ సంక్షేమానికి తోడ్పడటం అవసరం.



**కోటం రాజు వేంకటలక్ష్మి**

ఆధ్యాత్మికం

# బచ్చలి బజ్జిలు


**కావలసిన పదార్థాలు :** తాజా బచ్చలి ఆకులు-20, శనగపిండి-కప్పు, బియ్యప్పిండి-చెంచా, కారం-చెంచా, వాముపొడి-అర చెంచా, ఉప్పు-పావుచెంచా, అల్లంముద్ద-అరచెంచా, కొత్తిమీర తరుగు-కాస్త, పచ్చిమిర్చి-2, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** బచ్చలి ఆకులు కడిగి నీళ్లు లేకుండా పక్కన ఉంచుకోవాలి. ఒక పాత్రలో శనగపిండి, బియ్యపిండి, కారం, ఉప్పు, వాము పొడి, అల్లం ముద్ద, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు వేసి తగినన్ని నీళ్లతో చిక్కగా కలియ తిప్పాలి. బాణలిలో నూనె కాగిన తర్వాత బచ్చలాకులను పిండిలో ముంచి తీసి వేయించుకోవాలి. □




# తలస్నానంలో ఈ జాగ్రత్తలు పాటిస్తున్నారా?

**జుట్టు కాస్త డల్‌గా, రఫ్‌గా కనిపించిన వెంటనే తలస్నానం చేయడం చాలామందికి అలవాటు. కానీ, అలా చేయడం మంచిదేనా? అసలు ఎన్ని రోజులకోసారి తలస్నానం చేయాలి? తలస్నానం చేసే ముందు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే జుట్టుకి మంచిది? తెలుసుకుందాం రండి..**



**ఎన్ని రోజులకోసారి చేసునతన్నారు? .......** వాతావరణ కాలుష్యం, దుమ్ము, ధూళి, పొగ.. ఇలా రకరకాల కారణాల వల్ల జుట్టు తొందరగా రఫ్‌గా, డల్‌గా మారిపోవడం సహజమే. అందుకే జుట్టు తిరిగి మృదువుగా, ఆరోగ్యంగా కనిపించాలని వెంటనే తలస్నానం చేసేస్తూ ఉంటాం. కానీ, అలా ఎన్ని రోజులకోసారి చేస్తున్నారో ఎప్పుడైనా గమనించారా? జుట్టు జిడ్డుగా ఉంటే నిపుణుల సలహా మేరకు రెండు రోజులకోసారి తలస్నానం చేయచ్చు. ఒకవేళ మీది సాధారణ, పొడి జుట్టు అయితే.. వారానికి రెండుసార్లు మాత్రమే తలస్నానం చేయాల్సి ఉంటుంది. ఇలా ఇప్పుడు, ఎన్నిసార్లు చేసినా గాఢత తక్కువగా ఉండే షాంపూనే ఉపయోగించాలి. తలస్నానానికి పద్ధతుంది... తలస్నానం చేయాలనుకునే ముందు జుట్టు చిక్కులు తీసి బాగా దువ్వుకోవాలి.



దీనివల్ల తలస్నానం చేసేటప్పుడు జుట్టు రాలడం కొంతవరకు తగ్గించుకోవచ్చు. అలాగే బిరుసుగా ఉన్న వెంట్రుకలు కూడా తెగిపోకుండా ఉంటాయి. ముందుగా నీళ్లతో జుట్టుని బాగా తడపాలి. ఇప్పుడు నీళ్లలో షాంపూను కలుపుకొని. ఈ మిశ్రమాన్ని తలపై పోసుకొని.. కుదుళ్లను రెండు నిమిషాల పాటు గుండ్రంగా దుద్దుతూ మసాజ్ చేయాలి. తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఫలితంగా కుదుళ్లు బాగా శుభ్రపడి రక్తప్రసరణ బాగా జరుగుతుంది. జుట్టు రాలిపోయే సమస్యకూడా తగ్గుముఖం పడుతుంది.

**గోరువెచ్చని నీరే..!......** తలస్నానం చేసేటప్పుడు మరీ చల్లని లేదా బాగా వేడిగా ఉండే నీళ్లను ఉపయోగించకూడదు. ఇలా చేస్తే కుదుళ్ల లోపల ఉండే సెబేషియస్ గ్రంథులు దెబ్బతింటాయి. కాబట్టి ఆ ప్రాంతంలో జుట్టు పల్చగా అయిపోయి, తేమను కూడా కోల్పోతుంది. అందుకే తలస్నానానికి ఉపయోగించే నీళ్లు మరీ చల్లగా కాకుండా. మరీ వేడిగా కాకుండా గోరు వెచ్చగా ఉండేలా చూసుకోవడం ఉత్తమం.

**కండిషనర్‌తో ఫినిషింగ్ టచ్........** చాలామంది తలస్నానం చేశాక అక్కడితో పని పూర్తైపోయిందనుకుంటారు. కానీ, అన్నింటికంటే ముఖ్యమైంది. తలస్నానం చేశాక జుట్టుకి కండిషనర్ రాసుకోవడం.కండిషనర్ రాసుకోవడం వల్ల చివర్లు చిట్లకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే జుట్టు మృదువుగా, పట్టుకుచ్చులా మారుతుంది. కండిషనర్ జుట్టు తేమను కోల్పోకుండా చేస్తుంది.



**తడి తలను దువ్వకండి....** తలస్నానం చేసిన తర్వాత కుదుళ్లు బాగా మెత్తబడి ఉంటాయి. ఇలాంటి సమయంలో తల దువ్వితే ఎక్కువగా జుట్టు రాలిపోయే ప్రమాదం ఉంది. అందుకే ఎప్పుడూ తడి తలను దువ్వే ప్రయత్నం చేయకండి. ముందు బాగా ఆరబెట్టుకుని, ఆ తర్వాతే దువ్వుకోవాలి. అలాగే తడిగా ఉన్న తల తొందరగా ఆరిపోవాలని టవల్ పెట్టి తెగ తుడిచేస్తూ ఉంటారు. కానీ అలా చేయకూడదు. ఇలా చేస్తే జుట్టు నిర్జీవంగా మారిపోతుంది. అందుకే వీలైనంత వరకు జుట్టుని సహజంగానే ఆరనివ్వాలి. అలాగే తలను ఆరబెట్టుకోవడానికి డ్రయర్స్, బ్లోయర్స్, వంటి ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం కూడా వీలైనంత తగ్గించేయడం మంచిది. వీటివల్ల జుట్టు సహజసిద్ధమైన తేమను కోల్పోతుంది. □

# భారత్, ఆసిస్‌లకు టెన్షన్



## చుక్కలు చూపిస్తున్న దక్షిణాఫ్రికా

### వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌కు టీమిండియా రోడ్ మ్యాప్

**న్యూఢిల్లీ:** భారత్, ఆస్ట్రేలియాలకు దక్షిణాఫ్రికా టెన్షన్ పెట్టిస్తోంది. టెస్ట్ సిరీస్‌లో వెస్టిండీస్‌ను చిత్తు చేసి రెండు జట్లకు చుక్కలు చూపించింది. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో దక్షిణాఫ్రికా డ్రాగా ఆడగా, రెండో టెస్టులో అద్భుత విజయం సాధించి 1-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. దీంతో విండీస్‌ను దెబ్బతీసి పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా ప్రకంపనలు సృష్టించింది. మరోవైపు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో (డబ్ల్యుటిసి) డబుల్ డోస్ చూపించడానికి టీమిండియా రెడీ అవుతోంది. ఒక వైపు టీమ్ ఇండియా మరో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ట్రోఫీ కోసం రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసే పనిలో నిమగ్నమైంది. అయితే ఇదే సమయంలో టెస్ట్ సిరీస్‌ను కైవలం చేసుకోవడం ద్వారా ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్‌లో దక్షిణాఫ్రికా భారీ ముందడుగు వేసింది. ప్రొటీస్ జట్టు మొత్తం 16 పాయింట్లు సాధించి 28 పాయింట్లతో 5వ స్థానానికి చేరుకుంది. ఇప్పటి వరకూ మొత్తం ఆరు మ్యాచ్‌లు ఆడగా, దక్షిణాఫ్రికా రెండు గెలిచింది. మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్‌లో డ్రాగా ఆడింది. ఈ విజయం తర్వాత ఈ జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు క్లెయిమ్ చేసింది. అయితే మిగిలిన ఆరు టెస్టుల్లోనూ దక్షిణాఫ్రికా గెలవాల్సి ఉంది. ఒక్క మ్యాచ్ డ్రా అయినా దక్షిణాఫ్రికా రూట్ మొత్తం మారిపోతుంది.

ఇక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో భారత్, ఆస్ట్రేలియా రెండూ ఉన్నాయి. 68.51 శాతం పాయింట్లతో టీమిండియా మొదటి స్థానంలో ఉంది. కాగా ఆస్ట్రేలియా 62.50 శాతం పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఈ రెండు జట్లలో ఎవరు ముందుంటారనేది త్వరలో జరుగనున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తేలనుంది. భారత్ ఇంకా 10 టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో బాంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్లతో టీమిండియా తలపడుతుంది. ఈ మ్యాచ్‌ల్లో 7 మ్యాచ్‌లు గెలిస్తే టీమిండియా ఫైనల్‌స్ను చేరుకోవడం దాదాపు ఖాయం అవుతుంది. అయితే తాజాగా జరిగిన టెస్టు సిరీస్‌లో వెస్టిండీస్‌పై విజయం సాధించడంతో దక్షిణాఫ్రికా వరల్డ్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీలో టీమిండియా, ఆస్ట్రేలియా రెండు జట్లకు పోటీ ఇచ్చే స్థాయికి చేరుకుంది. దక్షిణాఫ్రికా పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి జట్లతో ఆరు టెస్టులు ఆడాల్సి ఉంది. సొంత గడ్డపై దక్షిణాఫ్రికా టెస్టు సిరీస్ రికార్డు అద్భుతంగా ఉంది. ఇక పాకిస్థాన్, శ్రీలంకలపై దక్షిణాఫ్రికా గెలవడం సులువు.

అదే సమయంలో బంగ్లాదేశ్ గణాంకాలు కూడా దక్షిణాఫ్రికాకు అంతగా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో దక్షిణాఫ్రికా మొత్తం ఆరు టెస్టుల్లోనూ గెలిస్తే భారత్ లేదా ఆస్ట్రేలియాను ఓడించి ఫైనల్స్‌కు వెళ్లే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దీంతో టీమిండియాతో పాటు, ఆస్ట్రేలియా జట్లు కూడా అప్రమత్త మయ్యాయి.



## టి20 సమరానికి వెస్టిండీస్ సిద్ధం

### జట్టు నుండి తప్పుకున్న రస్సెల్

**న్యూఢిల్లీ:** సొంత గడ్డపై టెస్ట్ సిరీస్ కోల్పోయిన వెస్టిండీస్ దక్షిణాఫ్రికాతో జరిగే మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ కోసం జట్టును ప్రకటించింది. ఈ మేరకు సోమవారం జట్టు వివరాలను వెస్టిండీస్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. రోవ్‌మన్ సారథ్యంలో 15 మంది సభ్యులు గల బలమైన జట్టును ఎంపిక చేసింది. విశ్రాంతి పేరుతో స్టార్ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ టి20 సిరీస్ నుండి తప్పుకోగా, జాసన్ హోల్డర్‌ను సెలక్టర్లు పక్కన పెట్టారు. ఎంపికైన ఆటగాళ్లపై తమకు నమ్మకం ఉందని, 2026లో జరిగే తదుపరి టి20 ప్రపంచ కప్ కోసం పటిష్ట జట్టును తయారు చేస్తున్నామని వెస్టిండీస్ క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ డారెన్ సామీ తెలిపారు. బలమైన దక్షిణాఫ్రికా జట్టును ఎదుర్కోవడం ఒక రకంగా జట్టుకు మరింత మంచి చేకూరుస్తుందని వెల్లడించాడు. వెస్టిండీస్ టి20 జట్టులో రోవ్‌మెన్ పావెల్ (కెప్టెన్), రోస్టన్ చేజ్ (వైస్ కెప్టెన్), అలిక్ అథనాజ్, జాన్సన్ చార్లెస్, మాథ్యూ ఫోర్ట్, షిమ్రాన్ హెట్మెయర్, ఫాబియన్ అలెన్, షాయ్ హోప్, అకేల్ హోసేన్, షమర్ జోసెఫ్, ఒబెడ్ మెక్‌కాయ్, గుడాకేష్ మోతి, నికోలస్ పూర్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్ ఉన్నారు. ఇక షెడ్యూల్ చూస్తే మొదటి టి20 ఈ నెల 23న, రెండో టి20 ఈ నెల 25న, మూడో టి20 ఈ నెల 27న ట్రినిడాడ్‌లోని బ్రియాన్ లారా క్రికెట్ అకాడమీలో జరుగనున్నాయి. కాగా ఈ ఇరుజట్లమధ్య జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను దక్షిణాఫ్రికా 1-0తో సొంతం చేసుకుంది.

## కర్ణాటక టి20లో గుల్బర్గా మిస్టిక్స్ విజయం

**న్యూఢిల్లీ:** కర్నాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న మహారాజాట్రోఫీ కెటిపిఎస్ టి20లో భాగంగా మైసూర్ వారియర్స్, గుల్బర్గా మిస్టిక్స్ జట్లు పోటీ పడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మైసూర్ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 196పరుగులు చేసింది. ఈ జట్టులో సెంచరీ హీరో స్మరన్ 60 బంతుల్లో 102 పరుగులు, 11ఫోర్లు, 4 సిక్సర్లతో నాటౌట్‌గా గుల్బర్గా మిస్టిక్స్ జట్టును రఫాడించాడు. చివరి బంతికి స్మరన్ బౌండరీ బాది మిస్టిక్స్‌కు అద్భుత విజయాన్ని అందించాడు. మైసూర్ వారియర్స్ తరపున కెప్టెన్ కరుణ్ నాయర్ మెరుపు అర్ధ సెంచరీతో 35 బంతుల్లో 66పరుగులు, 8 ఫోర్లు, 3 సిక్సర్లతో చెలరేగగా, రాహుల్ ద్రవిడ్ కొడుకు సమిత్ ద్రవిడ్ 24 బంతుల్లో 33 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో రాణించాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన జగదీశ్ సుచిత్ సుడిగాలి ఇన్నింగ్స్‌తో 12 బంతుల్లో 40 పరుగులు, 2 ఫోర్లు, 4 సిక్సర్లతో నాటౌట్‌గా ఆకట్టుకున్నాడు. మిస్టిక్ బౌలర్లలో మోనిశ్‌రెడ్డి, పృథ్వీరాజ్ షెకావత్, యశోవర్ధన్ తలో రెండు వికెట్లు, విజయకుమార్, శరణ్ గౌడ చెరో ఒక వికెట్ చొప్పున పడగొట్టారు.

## లంక మహిళలపై ఐర్లాండ్ గెలుపు



### మహిళల క్రికెట్‌లో శ్రీలంకకు వరుస షాక్‌లు

**న్యూఢిల్లీ:** మహిళల క్రికెట్‌లో శ్రీలంక జట్టుకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఆ జట్టు తమ కంటే చిన్నదైన పసికూన ఐర్లాండ్ చేతిలో వరుస మ్యాచ్‌ల్లో ఓటమి పాలవుతోంది. తొలుత టి20 సిరీస్‌ను సమం చేసుకుని బయటపడ్డ శ్రీలంక తాజాగా వన్డే సిరీస్‌ను ఐర్లాండ్‌కు అప్పగించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జరిగిన రెండో వన్డేలో శ్రీలంకపై 15 పరుగుల తేడాతో ఐర్లాండ్ గెలుపొందింది. దీంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే వన్డే సిరీస్‌ను ఐర్లాండ్ కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో అమీ హంటర్ 66 పరుగులు, లేయా పాల్ 81 పరుగులు, రెబెకా స్టోకెల్ 53 పరుగులతో నాటౌట్‌గా అర్థ సెంచరీలు చేసి అద్భుత ప్రదర్శన కనపరిచారు. లంక బౌలర్లలో కవిష దిల్హరి, అచిని కులసూరియ తలో రెండు వికెట్లు పడగొట్టగా, చమారి ఆటపట్టు ఒక వికెట్‌ను దక్కించుకుంది. అనంతరం 256 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంకను హర్షిత సమరవిక్రమ 105 పరుగులతో సెంచరీ చేసి జట్టును గెలిపించే ప్రయత్నం చేసింది. లంక ఇన్నింగ్స్‌లో హర్షితతో పాటు, కవిష దిల్హరి 53 పరుగులతో రాణించింది. వీరిద్దరు మినహా మిగిలిన బ్యాటర్లు విఫలం చెందడంతో శ్రీలంకకు ఓటమి తప్ప లేదు ఐర్లాండ్ బౌలర్లలో కెల్లీ 3 వికెట్లు, జేన్ 2 వికెట్లు, ఓర్లా, అమీ, ప్రియా తలో ఒక వికెట్ పడగొట్టారు ఈ మ్యాచ్‌లో గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను ఐర్లాండ్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే కైవసం చేసుకుంది. కాగా ఇరు జట్ల మధ్య నామమాత్రపు మూడు వన్డే ఈ నెల 20వ తేదీన జరగనుంది.

## విశ్వ విజేత ఓవరల్ ఇన్విన్సిబుల్స్

### 17 పరుగుల తేడాతో సదరన్ బ్రేవ్‌పై విజయం



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వేదికగా ప్రతిష్టాత్మక పురుషుల హండ్రెడ్ లీగ్-2024 విశ్వ విజేతగా ఓవర్ ఇన్విన్సిబుల్స్ అవతరించింది. ఫైనల్ మ్యాచ్‌లో ఆ జట్టు సధరన్ బ్రేవ్‌పై 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇన్విన్సిబుల్స్ నిర్ణీత 100 బంతుల్లో 9 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. విల్ జాక్స్ 37 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, సామ్ కర్రన్ 25 పరుగులు, జోర్డన్ కాక్స్ 25 పరుగులు, టామ్ కర్రన్ 24 పరుగులు చేశారు. సధరన్ బ్రవ్ బౌలర్లలో టూమాల్ మిల్స్, అకీల్ హోసెన్ తలో 3 వికెట్లు పడగొట్టగా, జోఫ్రా ఆర్చర్ 2 వికెట్లు, క్రిస్ జోర్డన్ ఒక వికెట్ తీశాడు. అనంతరం 148 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సధరన్ బ్రేవ్ నిర్ణీత బంతుల్లో 130 పరుగులకే పరిమితమై ఓటమి పాలైంది. అలెక్స్ డేవిడ్ 35 పరుగులు, జేమ్ విన్స్ 24 పరుగులు, క్రెయిగ్ ఓవర్టన్ 22 పరుగులతో సదరన్ బ్రేవ్‌ను గెలిపించేందుకు విఫలయత్నం చేశారు. ఇన్విన్సిబుల్స్ బౌలర్లలో సకీబ్ మహమూద్ 3 వికెట్లు, ఆడమ్ జంపా 2 వికెట్లు, నాథన్ సౌటర్, విల్ జాక్స్ తలో ఒక వికెట్ పడగొట్టారు. కాగా హండ్రెడ్ లీగ్‌ను ఇన్విన్సిబుల్స్ గెలుచుకోవడం వరుసగా ఇది రెండో ఏడాది. ఈ లీగ్ తొలి ఎడిషన్‌ను సధరన్ బ్రేవ్ గెలవగా, 2022 ఎడిషనల్‌ను ట్రెంట్ రాకెట్స్ గెలుచుకుంది. మరోవైపు మహిళల హండ్రెడ్ లీగ్‌లో లండన్ స్పిరిట్ విజేతగా నిలిచింది. ఫైనల్లో ఆ జట్టు వెల్స్‌ఫైర్‌పై 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.

## సీనియర్ సిటిజన్లకు గుడ్‌న్యూస్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** భారతదేశంలో స్థిరమైన పెట్టుబడి ఎంపికగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు ప్రాచుర్యం పొందాయి. పెట్టుబడికి ఎలాంటి రిస్క్ లేకుండా రాబడికి హామీ ఉండడంతో ప్రాంతాలతో సంబంధం లేకుండా ప్రజలు బ్యాంకుల ఎఫ్‌డిల్లో పెట్టుబడి పెడుతున్నారు. గత రెండేళ్లుగా బ్యాంకులు వడ్డీరేట్లను నిరంతరం పెంచడం వల్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ పెట్టుబడిదారులు పెట్టుబడులకు ముందుకు వస్తున్నారు. అయితే బ్యాంకుల మధ్య పెరిగిన పోటీ కారణంగా కొన్ని బ్యాంకులు కస్టమర్లను ఆకట్టుకోవడానికి ఎఫ్‌డీలపై ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నాయి. ప్రత్యేక ఎఫ్‌డి ఆఫర్ల కిందకొన్ని బ్యాంకులు పెట్టుబడిదారులకు 9శాతం కంటే ఎక్కువ ఎఫ్‌డి వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. రూ.3 కోట్ల కంటే ఎక్కువ మొత్తాలకు సీనియర్ సిటిజన్ ఎఫ్‌డిలపై 9.5శాతం వరకు ఆఫర్ చేస్తున్నాయి. ముఖ్యంగా స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పెట్టుబడిదారులకు అధికవడ్డీను ఆఫర్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏయే బ్యాంకులు ఎఫ్‌డిలపై అధిక వడ్డీ రేట్లను అందిస్తున్నాయో తెలుసుకుందాం. సీనియర్ సిటిజన్ ఎఫ్‌డిలపై నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు మూడు సంవత్సరాల కాలవ్యవధి కోసం తన 9.5శాతం వరకు వడ్డీరేటును అందిస్తోంది. సీనియన్ సిటిజన్ల కోసం సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు మూడేళ్లలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై 9.1శాతం వడ్డీరేటును అందిస్తోంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు సీనియర్ సిటిజన్లకు మూడేళ్లలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిపై 9.1శాతం వడ్డీ రేటును అందిస్తోంది. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు సీనియర్ సిటిజన్లకు మూడు సంవత్సరాల కాలవ్యవధి కోసం తన 8.75శాతం వరకు వడ్డీరేటును అందిస్తోంది. యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు సీనియర్ సిటిజన్లకు మూడేళ్లలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై 8.65శాతం వడ్డీ రేటును అందిస్తోంది. ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు సీనియర్ సిటిజన్లకు మూడేళ్లలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై 8శాతం వడ్డీ రేటును అందిస్తోంది.



## స్వల్పంగా పసిడి ధరలు

**ముంబై, ఆగస్టు 19:** దేశంలో బంగారం, వెండి ధరలు ఒక రోజు తగ్గితే మరో రోజు భారీగా పెరుగుతున్నాయి. గత నెల్లో భారీగా పడిపోయిన పసిడి ధరలు ఇపునపనడు మళ్లి పరుగులు పెడుతున్నాయి. ఇక సోమవారం ఆగస్టు 19 కాస్త తగ్గాయి. సోమవారం 22 క్యారెట్ల బంగారం ధర 10 రూపాయలు తగ్గి రూ.66,690గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.10 తగ్గి రూ.72,760గా ఉంది. అదేవిధంగా చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,690గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.72,760గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.66,690గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,760గా ఉంది. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,840గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,910గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,690గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.72,760గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.66,690గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.72,760గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర 10 గ్రాముల బంగారం ధర రూ.66,690గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,760 ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.66,690గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,760గా ఉంది.






## బోనస్ షేర్లు ప్రకటించిన పివిపి ఇన్‌ఫ్రా

**ముంబై, ఆగస్టు 19:** దేశీయంగా స్టాక్ మార్కెట్లలో లిస్టెడ్ కార్పొరేట్ కంపెనీలు తమ మొదటి త్రైమాసిక ఫలితాలతో పాటుగా తమ ఇన్వెస్టర్లకు బోనస్ షేర్లు, డివిడెండ్ల రూపంలో బహుమతులను అందిస్తూను ఉన్నాయి. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు అటువంటి కంపెనీల్లో పెట్టుబడి పెట్టాలని చూస్తున్నాయి. తాజాగా బోనస్‌షేర్లను పంపిణీ చేస్తున్న కంపెనీలపై బెట్టింగ్‌లు వేసే పెట్టుబడిదారులకు ఇప్పుడొక సదావకాశం అందుబాటులోకి వచ్చేసింది. పివిపి ఇన్‌ఫ్రా లిమిటెడ్ స్టాక్ మార్కెట్లో ఎక్స్ బోనస్ స్టాక్‌గా ట్రేడ్ కానున్నాయి. ఈ క్రమంలో కంపెనీ ఒక్కో షేరుకుగానే మరో షేరు బోనస్ రూపంలో ఉచితంగా అందించాలని నిర్ణయించింది. ఈక్రమంలో గడచిన వారంలో షేర్లు అప్పర్ సర్క్యూట్‌కి చేరాయి. ఇన్వెస్టర్లకు రూ.10ముఖ విలువ కలిగిన ఒక షేరును బోనస్‌గా ఇవ్వనున్నట్లు కంపెనీ జులైలోనే స్టాక్ ఎక్చేంజీలకు అందించిన వివరాల్లో పేర్కొంది. ఈ బోనస్ ఇష్యూ కోసం, కంపెనీ ఎక్స్ బోనస్ తేదీని ఆగస్టు 20, 2024గా నిర్ణయించింది. ఈ లెక్కన కంపెనీ రికార్డ్ డేట్ బుక్‌లో షేర్లు ఉన్న ఇన్వెస్టర్లు మాత్రమే బోనస్ షేర్లను పొందడానికి అర్హులు. ఇన్వెస్టర్లను ఆకర్షిస్తున్న విషయం ఏమిటంటే పివిపిఇన్‌ఫ్రా లిమిటెడ్ రెండోసాని బోనస్ షేర్లను ఇవ్వడమే. ఈయేడాది జూన్ 21న కంపెనీ ఎక్స్ బోనస్ స్టాక్‌గా ట్రేడ్ అయింది. అప్పట్లో కంపెనీ ప్రతి 5 షేర్లకు ఒక షేరును బోనస్‌గా ఇచ్చింది. కంపెనీ ఒక్కసారి కూడా డివిడెండ్ చెల్లించలేదు. గత కొద్ది రోజులుగా కంపెనీ షేర్ల ధరల్లో పెరుగుదల కొనసాగుతోంది. ఆగస్టు 9 నుంచి స్టాక్ ధర 20శాతం పెరుగుదలను చూసింది.

## యేడాదిలోనే రూ.2 లక్షల కోట్ల వ్యాపారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ప్రపంచ దిగ్గజ సంస్థగా పేరున్న ఆపిల్ భారత్‌లో తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేవలం ఇండియాలోనే రూ.2 లక్షల కోట్ల వ్యాపారం సాగించింది. దేశీయంగా ఐఫోన్లు, మ్యాక్ బుక్‌లు, ఐప్యాడ్‌లు, ఆపిల్ వాచ్‌లకు భారీ గిరాకీ ఏర్పడిందని కంపెనీ తెలిపింది. యేడాది వ్యవధిలోనే రూ.2 లక్షల కోట్లు వ్యాపార మార్కును సాధించడానికి గల కారణాలను కంపెనీ వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు ఎంతో ఉపయోగపడ్డాయి. ఫాక్స్‌కాన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుని తమిళనాడులో ఐఫోన్లను తయారు చేస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా తయారైన రూ.1.35 లక్షల కోట్ల విలువైన ఐఫోన్లను కంపెనీ ఇతర దేశాలకు ఎగుమతి చేసింది. స్థానికంగా రూ.68వేల కోట్ల విక్రయాలు నమోదయ్యాయి. అంతర్జాతీయంగా ఆపిల్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌కు తగిన విధంగా తయారీ పెంచేందుకు ఫాక్స్‌కాన్‌తో పాటు విస్ట్రోన్, పెగాట్రాన్ వంటి సంస్థలతో ఒప్పందం చేసుకుంది. కర్ణాటకలో ఆపిల్ ఐఫోన్ తయారీ ప్లాంట్ ప్రాజెక్ట్ ఎలిఫెంట్‌ను సిద్ధం చేస్తోంది. యేటా ఆ ప్లాంట్‌లో దాదాపు 2 కోట్లు యూనిట్‌లను తయారుచేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. దేశీయంగా ఆపిల్ ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రత్యేకంగా ముంబై, ఢిల్లీలో అవుట్‌లెట్‌లు ఏర్పాటు చేశారు. ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లతో జతకట్టి ఆపిల్ 42 శాతం ఉత్పత్తులను విక్రయిస్తోంది. ప్రధానంగా ఆపిల్ ప్రీమియం ఉత్పత్తులపై ఎక్కువ దృష్టిపెడుతోంది. దానివల్ల మార్జిన్ ఎక్కువగా సమకూరుతుంది. అత్యాధునిక మార్కెటింగ్‌తో పెరుగుతున్న బ్రాండ్ విలువ కంపెనీకి ఎంతో లాభం చేకూరుస్తోంది.



## డివిడెండ్ ప్రకటించిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్

**ముంబై, ఆగస్టు 19:** హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ స్టాక్ మార్కెట్లకు ఇచ్చిన సమాచారంలో రూ.5 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.13 డివిడెంట్ ఇవ్వనున్నట్లు కంపెనీ పేర్కొంది. డివిడెండ్ చెల్లింపుకు రికార్డు తేదీగా ఆగస్టు 21ని ప్రకటించడం జరిగింది. కంపెనీ పుస్తకాల ప్రకారం ఎవరైతే రికార్డు తేదీ నాటికి షేర్లను కలిగి ఉంటారో వారు మాత్రమే డివిడెండ్ ఆదాయాన్ని వారి బ్యాంకు ఖాతాల్లోకి పొందుతారు. దీనికి ముందు కంపెనీ ఫిబ్రవరిలో ఒక్కో షేరుకు రూ.20 చొప్పున డివిడెండ్ అందించింది. గత యేడాది కంపెనీ తన షేర్లను రెండు ముక్కలుగా చేయడంతో ఫేస్ వాల్యూ రూ.10 నుంచి రూ.5కి తగ్గించబడింది. గత వారం దేశీయ స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి బిఎస్ఇలో హెచ్ఎఎల్ స్టాక్ ధర స్వల్పంగా లాభపడి ఒక్కోటి రూ.4,769.20 రేటు వద్ద ప్రయాణాన్ని ముగించాయి. అలాగే గత యేడాది కాలంలో కంపెనీ షేర్ల ధరలు 146శాతానికిపైగా పెరిగాయి. ఇక ఆరు నెలల కాలంలో 58శాతం, గడచిన నెలరోజుల్లో 10శాతం మేర స్టాక్ వృద్ధిని నమోదు చేసింది. అలాగే కంపెనీ యేడాది గరిష్ఠ ధర రూ.5,675గా ఉంది.




## వాణిజ్యం

### 'అనిల్ అంబానీ' బౌన్స్ బ్యాక్

**ముంబై, ఆగస్టు 19:** గడచిన కొన్ని నెలలుగా అనిల్ అంబానీ పేరు దేశీయంగా వార్తల్లో తిరిగి వినిపిస్తోంది. దివాలా తర్వాత దశాబ్దకాలంగా కనుమరుగైన వ్యాపారవేత్త తిరిగి మీడియా ఫోకస్‌లోకి రావడం వెనక పెద్ద కథే ఉంది. అంబానీలు అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చే పేరు ముఖేషన అంబానీ. అయితే ఆయన సోదరుడు అనిల్ కూడా ఒకప్పుడు ప్రపంచ కుబేరుల జాబితాలో నిలిచిన వ్యక్తి. ప్రస్తు తరానికి అనిల్ అంబానీ గురించి చాలా తక్కువ తెలుసు. పతనం తర్వాత అనిల్ తిరిగి పాతాళం నుంచి పైకి వస్తున్నారు. దీని వెనుక యువ వ్యాపారవేత్త జై అన్మోల్ అంబానీ ఉన్నారు. అన్మోల్ అంబానీ అనిల్ పెద్ద కుమారుడు. ప్రస్తుతం అతను తండ్రి సంపదను పునరుద్ధరించడంతో కీలక పాత్ర పోషిస్తున్నారు. అనేక ఆర్థిక సవాళ్లతో పాటు భారీ అప్పుల ఊబిలో అనిల్ అంబానీకి చెందిన కంపెనీలు మునిగి



పోవడంతోబిలియనీర్ అనిల్ 2020లో దివాలా తీసిన విషయం విదితమే. అయితే ఆ తర్వాత అనిల్‌ఇద్దరు కుమారులు జై అనోమల్ అంబానీ, జై అన్షుల్ అంబానీలు రిలయన్స్ కేపిటల్ లిమిటెడ్‌లో చేరారు. అసలు కథ ఇక్కడి నుంచే ప్రారంభమైంది. వారి రాకతో గ్రూప్ కంపెనీల షేర్లు వేగంగా తిరిగి పుంజుకోవడం ప్రారంభించాయి. జై అన్మోల్ అంబానీ నిరక విలువ 3.3 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీ లెక్కల ప్రకారం సుమారు రూ.20వేల కోట్ల కంటే ఎక్కువగా ఉంది. అన్మోల్ అంబానీ ముంబైలోని కేథడ్రల్, జాన్ కానన్‌స్కూల్‌లో తన ప్రారంభ విద్యను అభ్యసించాడు. తర్వాత యుకెలోని సెవెనోక్స్ స్కూల్‌లో చదివాడు. అతను వార్విక్ బిజినెస్ స్కూల్ నుంచి బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీని పొందాడు. విద్యను పూర్తి చేసిన తర్వాత, జై అన్మోల్ అంబానీ భారతదేశానికి తిరిగి వచ్చి రిలయన్స్ కేపిటల్‌లో ట్రైనీగా తన వృత్తిని ప్రారంభించాడు. 2016లో రిలయన్స్ కేపిటల్ బోర్డులో అదనపు డైరెక్టర్ అయ్యాడు. తర్వాత యేడాదిలోనే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్థాయికి వెళ్లాడు. అలా 2018లో రిలయన్స్ నిప్పన్ లైఫ్ అసెట్ మేనేజ్‌మెంట్, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ బోర్డులలో కూడా చేరాడు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.